
జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 10, సెప్టెంబర్ 2024

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ||మంగళవారం 10, సెప్టెంబర్ 2024|| ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం



వరద ప్రభావిత ప్రాంతాల్లో 9వ రోజూ సీఎం చంద్రబాబు పర్యటన

# వైకాపాకు కొత్త సలహాదారొచ్చారు!

- ఆళ్ల సాయిదత్ నియామకం
- రాబిన్‌శర్మ టీమ్‌లో పనిచేసిన సాయిదత్
- గతంలో అమిత్‌షా టీమ్‌లోనూ పనిచేసిన అనుభవం
- వైసీసీ నిర్మాణ బాధ్యతలు, ఆఫీసు వ్యవహారాలు ఇకపై ఆయనకే
- సోషల్‌మీడియా దళపతిగా విజయమ్మ బంధువు యశ్వంత్‌రెడ్డి
- జనంలో దూసుకుపోతున్న జగన్ సోషల్‌మీడియా
- లోకేష్ టార్గెట్‌గా కొద్దిరోజుల నుంచి సోషల్‌మీడియా పోస్టింగులు
- విద్యాశాఖ, హాస్టళ్లపైనే దృష్టి సారించిన వైసీపీ సోషల్‌మీడియా కొత్త దళం
- విజయవాడ వరదలు, ఇంజనీరింగ్ కాలేజీ బురదలో పైచేయి
- కూటమిని అప్రతిష్టపాలు చేయడమే లక్ష్యం
- టీడీపీ సోషల్‌మీడియా సైన్యంలో స్తబ్దత

(మార్తి సుబ్రహ్మణ్యం)

అధికార వియోగ ఫలితంగా నిలువెత్తు నిరాశలో ఉన్న వైకాపేయులలో మళ్లీ సమరోత్సాహం నింపేందుకు వైకాపా అధినేత జగన్ అడుగులువేస్తున్నారు. పార్టీకి కొత్త రక్తం ఎక్కించే ప్రయత్నాలు ప్రారంభించారు. అందులో భాగంగా జనంలో నిత్యం నానుతున్న సోషల్‌మీడియాపై పూర్తి స్థాయి దృష్టి సారించారు. ఐప్యాక్ సలహాలు పనిచేయకపోవడంతో, ఇప్పుడు కొత్త సలహాదారుడిని జగన్ రంగంలో దింపారు.



అందులో భాగంగా కృష్ణా జిల్లా ఉయ్యూరుకు చెందిన ఆళ్ల మోహన్ సాయి దత్‌ను సలహాదారుగా నియమించారు. దత్ గతంలో టీడీపీ వ్యూహకర్త రాబిన్‌శర్మ టీమ్‌లో పనిచేసిన దత్, అంతకుముందు అమిత్‌షా టీమ్‌లో కూడా పనిచేసినట్లు చెబుతున్నారు. ఇకపై పార్టీ నిర్మాణం, ఆఫీసు వ్యవహారాలు, అధికారపార్టీపై ఎదురుదాడికి సంబంధించిన వ్యూహాల బాధ్యతలన్నీ ఆయనే చూసుకుంటారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

ఇక వైసీపీ అధినేత జగన్ తన సోషల్‌మీడియా దళాన్ని మరింత బలోపేతం చేయడంపై దృష్టి సారిస్తున్నారు. అందులో భాగంగానే విజయమ్మ సమీప బంధువు, అనంతపురం జిల్లాకు చెందిన యశ్వంత్‌రెడ్డికి సోషల్‌మీడియా బాధ్యతలు అప్పగించినట్లు తెలుస్తోంది.

అయితే ఇప్పటివరకూ ఆ బాధ్యతలు నిర్వహిస్తున్న సజ్జల భార్గవ్‌రెడ్డి అదే హెూదాలో కొనసాగుతున్నప్పటికీ, క్రియాశీల బాధ్యతలన్నీ యశ్వంత్‌రెడ్డి నిర్వహిస్తున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఏపీలో అధికార మార్పు-తెలంగాణలో రేవంత్‌రెడ్డి సర్కారు ఉన్నందున, వైసీపీ సోషల్‌మీడియా వ్యవహారాలు బెంగుళూరు నుంచే ఆపరేట్ చేస్తున్నట్లు పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది.

యశ్వంత్‌రెడ్డికి సోషల్‌మీడియా బాధ్యతలు అప్పగించిన తర్వాత జగన్ సోషల్‌మీడియా మిగతా.. 2లో

# విషం చిమ్మడమే వైసీపీ పనిగా పెట్టుకుంది


- గతంలో వారు చేసిన పాపాలే ప్రజలకు నేడు శాపాలుగా మారాయి
- సర్వశక్తులూ ఒడ్డి ప్రజల్ని ఆదుకున్నాం... 9 రోజులుగా ప్రజల కోసం కష్టపడుతున్నాం
- వరద ప్రభావిత ప్రాంతాల్లో 9వ రోజూ సీఎం చంద్రబాబు పర్యటన



విజయవాడ, మహానాడు:
విజయవాడ వరద ప్రభావిత ప్రాంతాల్లో 9వ రోజూ సీఎం చంద్రబాబు నాయుడు పర్యటించారు. బాధితులను కలసి వారితో మాట్లాడారు. వరద పరిస్థితులపై కలెక్టరేట్ లో ఉన్నతాధికారులతో మాట్లాడిన అనంతరం వరద ప్రభావిత ప్రాంతాల పర్యటనకు సీఎం చంద్రబాబు బయలుదేరారు. భవానీపురం నుండి సితార సెంటర్ మీదుగా ఊర్మిళా నగర్ వెళ్లారు. అక్కడ జరుగుతున్న డ్రైనేజీ క్లీనింగ్ పనులను పరిశీలించారు.

అనంతరం కబేళా సెంటర్ లో స్థానిక మహిళలతో మాట్లాడారు. వరద ప్రభావంతో తాము అన్నీ కోల్పోయామని, తమకు ఉపాధి చూపించాలని మహిళలు సీఎంను కోరారు. ప్రతి ఒక్కరినీ ఆదుకుంటానని, ఉపాధి కల్పనకు అన్ని చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. వైఎస్ఆర్ ఫ్లై ఓవర్ వద్దకు చేరుకొని, అక్కడి పరిస్థితులను పరిశీలించారు. అక్కడి నుండి మిల్క్ ప్రాజెక్ట్, చిట్టి నగర్, ఎర్రకట్ట మీదుగా మ్యాంగో మార్కెట్, సింగ్ నగర్‌కు వెళ్లారు. మిగతా.. 10లో

# భారీ వర్షాలు, వరదలపై మరింత అప్రమత్తత అవసరం



- కలెక్టర్లతో సీఎం చంద్రబాబు

విజయవాడ, మహానాడు:
ఏజెన్సీ ప్రాంతాల్లో భారీ వర్షాలు, వరదలపై మరింత అప్రమత్తంగా ఉండాలని ఉన్నతాధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో తొమ్మిదో రోజు చేపడుతున్నసహాయక చర్యలు, భారీ వర్షాలు ఉన్న ఉత్తరాంధ్ర, గోదావరి జిల్లాల్లో పరిస్థితులపై కలెక్టర్లు, ఉన్నతాధికారులతో సీఎం చంద్రబాబు నాయుడు సోమవారం టెలీకాన్ఫరెన్స్‌లో సమీక్షించారు. శ్రీకాకుళం, విజయ నగరం, విశాఖపట్నం, కాకినాడ, ఏలూరు, తూర్పుగోదావరి కలెక్టర్లతో సీఎం మాట్లాడి, పలు సూచనలు చేశారు. ఇంకా..

ఆయన ఏమన్నారంటే...


బుడమేరు వరద నీటి ప్రభావం కొంత మేరకు తగ్గింది.

సాయంత్రానికి దాదాపు అన్ని ప్రాంతాలు నీటి నుంచి బయట పడతాయి.

వాహనాలు, వ్యక్తులు వెళ్లలేని ప్రాంతాల్లో డ్రోన్స్ ను ఉపయోగించండి.

కాలువల్లో వరద ప్రవాహాలు, గట్ల పటిష్ఠతను డ్రోన్ల ద్వారా ఎప్పటికప్పుడు అంచనా వేయండి

విజయవాడలో కొన్ని ఇళ్ళు మినహా విద్యుత్ పునరుద్దరణ మిగతా.. 10లో



నీరు పల్ల మెరుగు - నిజం దేవుడెరుగు

4లో



మేము సైతం... వరద బాధితులకు సాయం కోసం

12లో



ఇంటింటికీ వైద్య సేవలు

2లో



సామాజిక న్యాయానికి కాంగ్రెస్ పెద్ద పీట

10లో

# పరివాహక ప్రాంతాల్లో కట్టడాలపై ప్రజల్లో చైతన్యం రావాలి

- సుద్ధగడ్డ వాగు సమస్యకు పూర్తి స్థాయి పరిష్కారం చూపుతా
- చంద్రబాబు నాయుడు రాత్రింబవళ్లు పని చేస్తున్నారు



పిఠాపురం,మహానాడు:
ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సోమవారం మధ్యాహ్నం నుంచి కాకినాడ జిల్లాలోని ఏలేరు రిజర్వాయర్ వరద ప్రాంతాల్లో పర్యటించారు. పిఠాపురం నియోజకవర్గం గొల్లప్రోలులోని జగనన్న కాలనీ లో పర్యటించారు.

ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మీడియాతో ఏమన్నారంటే.. ఏలేరు మిగతా.. 2లో

# శివార్లలో గ్రీన్ ఫార్మా సిటీ అభివృద్ధి వేగవంతం

- ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశాలు



హైదరాబాద్,మహానాడు:
శివార్లలో గ్రీన్ ఫార్మా సిటీ అభివృద్ధిని వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం సచివాలయంలో ముఖ్యమంత్రితో పాటు రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు గ్రీన్ ఫార్మా సిటీ ప్రణాళికలపై సుదీర్ఘంగా చర్చించారు.

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్, టీజీఐఐసీ ఎండీ విష్ణువర్ధన్ రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు (ఇన్ఫ్రాస్ట్రక్చర్) శ్రీనివాసరాజు, సీఎం ముఖ్య కార్యదర్శి శేషాద్రి, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శషాంక్ ఈ సమావేశంలో పాల్గొన్నారు. మిగతా.. 2లో

# పీఏసీ చైర్మన్‌గా గాంధీ

- ఎస్టిమేషన్ కమిటీ చైర్మన్‌గాపద్మావతిరెడ్డి
- పబ్లిక్ అండర్ టేకింగ్ కమిటీ చైర్మన్‌గా శంకరయ్య



హైదరాబాద్,
ప్రధాన ప్రతిపక్ష పార్టీకి ఇవ్వాల్సిన పీఏసీ చైర్మన్ పదవిని ఇటీవలే బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికపూడి గాంధీకి ఇస్తూ తెలంగాణ స్పీకర్ సంచలన నిర్ణయం తీసుకున్నారు.

శాసనసభకు సంబంధించి మూడు కమిటీలను స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సోమవారం ప్రకటించారు. పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్‌గా అరికెపూడి గాంధీ, ఎస్టిమేషన్ కమిటీ చైర్మన్‌గాపద్మావతిరెడ్డి, పబ్లిక్ అండర్ టేకింగ్ కమిటీ చైర్మన్‌గా శంకరయ్యను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు అసెంబ్లీ కార్యదర్శి వి.నరసింహాచార్యులు ఉత్తర్వులు జారీ చేశారు.

## బాబు మాజీ పీఎస్ శ్రీనివాస్‌పై సస్పెన్షన్ ఎత్తివేత

- సస్పెన్షన్ కాలాన్ని రెగ్యులరైజ్ చేస్తూ ఉత్తర్వులు
- ఏడాది తర్వాత సస్పెన్షన్ ఎత్తివేత
- క్లీన్‌చిట్ ఇచ్చిన ఐఏఎస్‌ల కమిటీ
- పెండ్యాలను వేధించిన జగన్ సర్కార్
- మనీ లాండరింగ్ తప్పుడు ఆరోపణతో సస్పెండ్
- ఆధారాలు చూపలేక చేతులెత్తేసిన జగన్ సర్కారు
- సర్కారుకు దరఖాస్తు చేసుకున్న శ్రీనివాస్
- మూడునెలలు పరిశీంచిలన ఐఏఎస్‌ల కమిటీ
- సస్పెన్షన్ ఎత్తేస్తూ సర్కారుకు సిఫార్సు

2లో..

# తెలంగాణ ప్రాజెక్టులకు జాతీయ హెూదా ఇవ్వకుండా కేంద్రం అన్యాయం

- ఆంధ్రప్రదేశ్- కర్ణాటక- మహారాష్ట్ర ప్రాజెక్టులకు జాతీయ హెూదా
- కరెంట్ కోతలు, రైతు ఆత్మహత్యలు లేకుండా చేశాం
- నాన్ టాక్ రెవెన్యూ లో వాటా ఇవ్వాలి
- 16వ ఆర్థిక సంఘం మీరైనా మా రాష్ట్రానికి అన్యాయం చేయకండి.
- ప్రజా భవన్‌లో నిర్వహించిన 16వ ఆర్థిక సంఘం సమావేశానికి హాజరై బిఆర్ఎస్ పార్టీ తరఫున పలు సూచనలు, సలహాలు అందించిన మాజీ మంత్రి హరీష్ రావు
- పాల్గొన్న ఎమ్మెల్యేలు పల్లా రాజేశ్వర్ రెడ్డి, వివేకానంద



మిగతా.. 2లో

జనం గుండె చప్పుడు
# మహానాడు
2
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ మంగళవారం 10, సెప్టెంబర్ 2024

# ఇంటింటికీ వైద్య సేవలు

- వార్డు యూనిట్‌గా వైద్యసేవలు
- అంటువ్యాధులు రాకుండా అప్రమత్తం
- వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్
- బాధితులకు బీజేపీ ఎమ్మెల్యేల నెల జీతం విరాళం
- బీజేఎల్పీ నేత విష్ణుకుమార్‌రాజు




విజయవాడ:
వరద ప్రభావిత ప్రాంతాల్లో పెద్ద ఎత్తున వైద్య సేవలు అందిస్తున్నాం. ఇప్పటికే 32 డివిజన్లలో 131కు పైగా మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నాం. వీటికి అదనంగా డోర్ టు డోర్ డిసీజ్ సర్వేను 450 మంది ఏఎన్ఎం, ఆషా కార్య కర్తలతో, నగర పాలక వైద్య సిబ్బందితోసర్వే నిర్వహించటం జరుగుతుంది.

దోమకాటు కారణంగా మలేరియా, డెంగ్యూ తదితర సీజనల్ వ్యాధులు ప్రబలే

ప్రమాదం ఉంది. ఒక్కొక్క వార్డు సెక్రటేరియట్ పరిధిలో ముగ్గురు మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్లను, మల్టీపర్పస్ హెల్త్ సూపర్వైజర్ లను,శానిటేషన్ వర్కర్లను, వీఎంసి వైద్య సిబ్బందిని సర్వే కి నియమించటం జరిగింది. వరద నీటి ప్రభావం తగ్గిన 28 సెక్రటేరియట్ల పరిధిలో స్ప్రేయింగ్, ఫాగింగ్ వంటి

యాంటీ లార్వాల్ ఆపరేషన్ నిర్వహిస్తాం.

చికున్ గున్యా, మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులను అరికట్టేందుకు ముందుచూపుతో మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్లు, సూపర్వైజర్లకి వారం రోజుల పాటు 900 మంది సిబ్బంది కి ఓరియంటేషన్ క్లాసులు కూడా నిర్వహించడం జరిగింది. సెక్రటేరియట్ పరిధిలో నీళ్లు లేనిచోట దోమల వల్ల వచ్చే వ్యాధులను నిర్మూలించి, వాటి నుంచి ప్రజలను కాపాడేందుకు ఈ సర్వే 7 రోజులపాటు నిర్వహిస్తాం.

సర్వేకోసం వచ్చే వైద్య సిబ్బందికి ప్రజలు సహకారం అందించాలి. ప్రజలు కూడా తగిన జాగ్రత్తలు తీసుకొని వ్యాధుల బారిన పడకుండా అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి. ఇళ్లల్లో వరద నీరు ఎక్కువ కాలం పాటు నిల్వ ఉన్నందున దోమల లార్వా ఇళ్లల్లోనే గోడలు, ఫ్రిజ్ ల వెనక, పూల కుండీలు తదితరాల ఆవాసంగా చేసుకుని ఉండే అవకాశం ఉంది. అక్కడ స్ప్రే చేయాల్సిన అవసరం ఉందని అందుకే వైద్య సిబ్బంది ఇంట్లోకి వస్తారన్నారు. ప్రజలు ఇబ్బంది పడకుండా సిబ్బందికి సహకరించాలని మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రజలను కోరారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు మాట్లాడుతూ... విజయవాడ నగరంలో ప్రకృతి ఇబ్బంది పెట్టిన కారణంగా ప్రజలు వరదల్లో చిక్కుకొని చాలా ఇబ్బంది పడ్డారు. అయినా కూడా అపార అనుభవం గల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉండటం వల్ల దాన్ని సమర్ధవంతంగా ఎదుర్కొన్నామన్నారు. మంత్రులు ఎమ్మెల్యేలు ఎంతో శ్రమించి వీరిని ఆదుకుంటున్నారన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా వరద బాధితులను ఆదుకోవటంలో రాష్ట్ర ప్రభుత్వం చాలా ముందుందన్నారు బీజేపీ తరఫున 8 మంది ఎమ్మెల్యేలు, మంత్రి ఉన్నారని, నెల రోజుల వేతనాన్ని ముఖ్యమంత్రి సహాయనిధికి విరాళంగా అందిస్తామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు నుంచి మాకొచ్చే విరాళాలను కూడా సీఎం సహాయనిధికి ఒకేసారి అందిస్తామన్నారు.

# కన్నయనాయుడు యువ ఇంజనీర్లకు మార్గదర్శి

- బీజేపీ రాష్ట్ర మీడియా ఇంఛార్జి
పాతూరి నాగభూషణం



అమరావతి,మహానాడు:
కన్నయనాయుడు నేటి యువతరం ఇరిగేషన్ ఇంజనీర్లకు ఆదర్శ ప్రాంతీయులని బీజేపీ రాష్ట్ర మీడియా ఇంఛార్జి పాతూరి నాగభూషణం అన్నారు.వరదల కారణంగా ప్రకాశం బ్యారేజిలో బోట్లు ఢీకొనగా దెబ్బతిన్న పిల్లర్స్‌ను అనుకున్న సమయానికి కంటే ముందు గానే మరమ్మతులు కన్నయనాయుడు నేతృత్వంలో పూర్తి చేశారు.ఈ విధంగా కర్నాటక,గోవా, గుజరాత్ వంటి రాష్ట్రాల్లో ఇటువంటి సమస్యలు పునరావృతం అయితే కన్నయనాయుడు పరిష్కారం చూపారని బిజెపి మీడియా రాష్ట్ర ఇంఛార్జి పాతూరి నాగభూషణం అన్నారు.బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి సూచన మేరకు కన్నయనాయుడు బృందాన్ని సత్కరించారు.

# తెలంగాణ ప్రాజెక్టులకు
# జాతీయ హెూదా ఇవ్వకుండా కేంద్రం అన్యాయం

హైదరాబాద్,మహానాడు:
కేసీఆర్ ఆదేశాల మేరకు 16 వ ఆర్థిక సంఘానికి రిపోర్ట్ ఇచ్చాం. రాష్ట్ర ప్రయోజనాలు కాపాడే విధంగా సూచనలు చేశాం. రాష్ట్ర ఏర్పాటు తర్వాత ఎంతో ముందుకు తీసుకువెళ్లాం. కరెంట్ కోతలు, రైతు ఆత్మహత్యలు లేకుండా చేశాం. అత్యధిక జిడిపి వృద్ధితో దేశానికే ఆదర్శంగా తెలంగాణను నిలిపాం.

పన్నుల వాటా 41శాతం పెంచారు అన్నారు కానీ 31 శాతం నిధులే వస్తున్నాయి. చెప్పిందొకటి చేస్తున్నది ఒకటి. ఈ విషయాన్ని వివరించడం జరిగింది. కేంద్రానికి వచ్చే ఆదాయంలో 20 శాతాన్ని సర్ ఛార్జీలు, సెస్సుల రూపంలో సమకూర్చుకుంటున్నారు. ఈ డబ్బును రాష్ట్రాలకు ఇవ్వడం లేదు. అందువల్ల 41% రాష్ట్రాలకు రావాల్సి ఉండగా 31 శాతమే వస్తున్న తీరును వివరించడం జరిగింది. దీన్ని సవరించి రాష్ట్రాలకు ఇచ్చే వాటాను 41 నుండి 50 శాతం పెంచాలని కోరాం.

నాన్ టాక్స్ రెవెన్యూ కేంద్రానికి చాలా తక్కువ గా ఉండేది. 1961 లో 171 కోట్ల ఉంటే, 2024-25లో 5 లక్షల 46 వేల కోట్లకు పెరిగింది. నాన్ టాక్ రెవెన్యూ లో వాటా ఇవ్వాలని కోరడం జరిగింది. బాగా పనిచేస్తున్న రాష్ట్రాలకు శిక్ష వేస్తున్నారు. తెలంగాణ దేశంలో అత్యధిక తలసరి ఆదాయం ఉన్న రాష్ట్రం. బాగున్నారు కాబట్టి వాటా తక్కువ ఇస్తామనడం అన్యాయం.

13వ ఆర్థిక సంఘంలో రాష్ట్రం వాటా 2.437% ఇచ్చారు. 14 లో 2.133% కు తగ్గింది. 15 నాటికి 2.102% కు తగ్గింది. ఇప్పుడు 16వ ఆర్థిక సంఘం మీరైనా మా రాష్ట్రానికి అన్యాయం చేయకండి.

వెనుకబడ్డ రాష్ట్రాలను ఆదుకోవడంతోపాటు బాగా పనిచేస్తున్న రాష్ట్రాలను నిరుత్సాహపరచకుండా కాపాడాలని కోరడం జరిగింది.బాగా పని చేసే రాష్ట్రాలకు ప్రోత్సాహం ఇవ్వాలని గట్టిగా చెప్పడం జరిగింది.

రాష్ట్రాలకు ఇవ్వడానికి కొన్ని మార్క్స్ పెట్టుకున్నారు. తలసరి ఆదాయం అధికంగా ఉండే రాష్ట్రాలకు సున్నా, తక్కువ ఉన్న రాష్ట్రాలకు 45. ఇలా ఇచ్చే 45 ను 30 కి తగ్గించాలని చెప్పాం.పన్నుల వసూలు చేయడంలో అగ్రస్థానంలో ఉంటే రెండున్నర శాతం వెయిటేజి మాత్రమే ఇస్తున్నారు. దీన్ని 10 శాతానికి పెంచాలని కోరాము. తద్వారా రాష్ట్రాల మధ్య పోటీ పెరుగుతుందని, అభివృద్ధి చెందుతాయని చెప్పడం జరిగింది.

స్థానిక సంస్థల గ్రాంట్ 50 శాతానికి పెంచాలని కోరడం జరిగింది. అర్బన్ పాపులేషన్ ఎక్కడైతే పెరుగుతుందో ఆయా రాష్ట్రాలు నష్టం జరగవద్దు. కరోనా సమయంలో కేంద్రం ప్రభుత్వం క్యాపిటల్ ఎక్స్ పెండేచర్ చేయాలని, ఉద్యోగాలు పెరగాలని అధిక అప్పులను రాష్ట్రాలకు ఇచ్చి ఖర్చు పెట్టించారు. అప్పులు రాష్ట్రాలకు భారంగా మారాయి. ఆ అప్పులు కేంద్రమే తీర్చే విధంగా సూచనలు చేయాలని కోరాం.

తెలంగాణ ప్రాంతం ఎత్తులో ఉంటుంది, ఈ ప్రాంతానికి నీళ్లు రావాలంటే లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్మాణమే చేయాలి. అందుకే కేసీఆర్ రాష్ట్రంలో పెద్ద ఎత్తున లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులు కట్టారు. తద్వారా పెద్ద మొత్తంలో పంటలకు సాగునీరు ఇవ్వడం సాధ్యమైంది. వ్యవసాయ విస్తరణ జరిగి దేశంలోనే అత్యధిక వరి పంట పండే రాష్ట్రంగా తెలంగాణ రికార్డు నెలకొల్పింది.

లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్వహణకు కనీసం 40 వేల కోట్ల రూపాయలు కేటాయించాలని 16వ ఆర్థిక సంఘాన్ని కోరాం. పాలమూరు ఎత్తిపోతల పథకానికి జాతీయ ప్రాజెక్టు హెూదా ఇవ్వాలని కోరాం. ఆంధ్రప్రదేశ్- కర్ణాటక- మహారాష్ట్ర ప్రాజెక్టులకు జాతీయ హెూదా ఇచ్చి తెలంగాణకు ఇవ్వకుండా కేంద్రం అన్యాయం చేసిందని వివరించాం.

కేంద్ర ప్రభుత్వం మీరు ముందే మిషన్ భగీరథతో ఇంటింటికి నల్లబెట్టి నీళ్ళు ఇచ్చారని చెప్పి నిధులు ఇవ్వడం లేదు. 19,205 కోట్లు గ్రాంట్ మిషన్ భగీరథ కోసం ఇవ్వాలని నీతి అయోగ్ చెప్తే కేంద్రం ఒక్క రూపాయి ఇవ్వలేదు. నిర్వహణ కోసమైనా 2350 కోట్లు ఇవ్వాలని 15వ ఆర్థిక సంఘం సూచిస్తే ఒక్క రూపాయి ఇవ్వలేదు.

కేంద్రం ప్రారంభించిన హర్ ఘర్ జల్ కంటే మేము ముందే మిషన్ భగీరథ ద్వారా నీళ్లు ఇవ్వడం పాపమైందా? ఈ అన్యాయాలను 16వ సంఘం చైర్మన్ సభ్యుల దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. మిషన్ భగీరథ మెయింటెనెన్స్ కోసం 20 వేల కోట్లు కేటాయించాలని బిఆర్ఎస్ పార్టీ పక్షాన కోరడం జరిగింది.

ప్రైవేటు ఆసుపత్రులతో దీటుగా ప్రభుత్వ ఆసుపత్రులు నిర్మించాలని అప్పటి మా ప్రభుత్వం నిర్ణయించింది. పేదలకు కూడా కార్పొరేట్ వైద్యం అందించే కార్యక్రమం చేపట్టం దానికోసం పదివేల కోట్లు కేటాయించాలని కోరడం జరిగింది. అధికారంలో ఉన్న కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సంఘం రిపోర్టులను తొక్కి పెడుతున్నది. 14వ ఆర్థిక సంఘం వరకు రిపోర్టును యధావిధిగా అమలు చేశారు. కానీ 15వ ఆర్థిక సంఘం రిపోర్టును కేంద్ర ప్రభుత్వం పిక్ అండ్ చూస్ లాగా ఇష్టమున్నవి చేసి ఇష్టం లేని వదిలిపెట్టారు.

తెలంగాణ రాష్ట్రానికి స్పెషల్ గ్రాండ్ కింద 723 కోట్లు, సెక్టర్ స్పెసిఫిక్ కింద 2350 కోట్లు, స్టేట్ స్పెసిఫిక్ కింద 3024 కోట్లు మొత్తం 6097 కోట్లు ఇవ్వాలని ఆర్థిక సంఘం చెప్పిన తెలంగాణకు పైసా ఇవ్వలేదు.

ఆర్థిక సంఘం నివేదికను అమలు చేయకపోవడం అంటే రాజ్యాంగ ఉల్లంఘన చేయడమే. తెలంగాణ పట్ల కేంద్ర ప్రభుత్వం ప్రదర్శిస్తున్న కక్షపూరిత వైఖరిని ఆర్థిక సంఘానికి వివరించాం. వరద విపత్తు సహాయ నిధి 75: 25 గా ఉంది. దాన్ని గతంలో ఉన్న విధంగా 90: 10 కు మార్చాలని కోరడం జరిగింది. చాలా విషయాల మీద రాష్ట్ర ప్రయోజనాలను కాపాడే విధంగా తెలంగాణ ప్రజల హక్కులు కాపాడే విధంగా తెలంగాణ మరింత అభివృద్ధి చెందే విధంగా విధంగా ఆర్థిక సంఘం రిపోర్టుండాలని, బాగా పనిచేసే రాష్ట్రాలకు అన్యాయం చేయొద్దని గొంతు నొక్కద్దని బిఆర్ఎస్ పార్టీ పక్షాన వారికి చెప్పడం జరిగింది.

అరికెపూడి గాంధీకి పిఎసి ఇవ్వడం అంటే రాజ్యాంగాన్ని నిట్ట నిలువునా ఖూనీ చేయడమే ప్రతిపక్షానికి పిఎసి ఇవ్వకుండా కాంగ్రెస్ పీఏసీ తీసుకోవడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమే. చేతిలో రాజ్యాంగం పట్టుకుని నీతి వాక్యాలు చెప్పే రాహుల్ గాంధీ మాటలు డొల్ల.రాహుల్ గాంధీ గారి మాటలన్నీ నీటి మూటలు.

చేతిలో పట్టుకున్న రాజ్యాంగం మీద మీకు గౌరవం ఉంటే తక్షణమే మీ ముఖ్యమంత్రి కి ఆదేశించు. కేంద్రంలో ఇదే పిఏసి కాంగ్రెస్ పార్టీకి చెందిన కేసి వేణుగోపాల్ తీసుకున్నారు. ఇక్కడేమో బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్లో చేరినటువంటి అరికెపూడి గాంధీకి పిఎసి ఇవ్వడం అంటే రాజ్యాంగాన్ని నిట్ట నిలువునా పట్టపగలు ఖూనీ చేయడం.రాజ్యాంగాన్ని పరిహాసం చేయడం. రాహుల్ గాంధీ కి రాజ్యాంగం గురించి మాట్లాడే నైతిక హక్కు లేదు ఇక.

# శివార్లలో గ్రీన్ ఫార్మా సిటీ అభివృద్ధి వేగవంతం

(మొదటిపేజీ తరువాయి..)
రంగారెడ్డి, మహబూబ్నగర్ జిల్లాల పరిధిలో ముచ్చర్ల ప్రాంతంలో ఇప్పటికే ఎంపిక చేసిన పరిసరాల్లో గ్రీన్ ఫార్మా సిటీని అద్భుతంగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా అందుబాటులోకి వచ్చిన నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవాలని చెప్పారు.

పర్యావరణ హితంగా కాలుష్య రహితంగా ఉండేలా గ్రీన్ ఫార్మా సిటీ అభివృద్ధికి అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పరిసర ప్రాంతాల ప్రజలకు ఇబ్బంది లేకుండా పరిశ్రమల అభివృద్ధి జరగాలనే ఆకాంక్షను వ్యక్తం చేశారు.

అక్కడ అభివృద్ధికి అవసరమైన రోడ్లు, తాగునీరు, విద్యుత్తు, డ్రైనేజీలు, తదితర మౌలిక సదుపాయాల నిర్మాణాలను వీలైనంత తొందరగా చేపట్టాలని సీఎం ఆదేశించారు. భవిష్యత్తు అవసరాలను అంచనా వేసుకొని, వాటికి అనుగుణంగా మౌలిక సదుపాయాలు ఉండాలని సీఎం అధికారులను అప్రమత్తం చేశారు. పక్కాగా ప్రణాళికలు సిద్ధం చేసుకొని పనులు చేయాలని సూచించారు.

గ్రీన్ ఫార్మా సిటీలో పెట్టుబడులకు ఇప్పటికే పేరొందిన ఫార్మా కంపెనీలు ముందుకు వస్తున్నాయని, త్వరలోనే ఆ కంపెనీలతో సంప్రదింపులు జరుపుతామని సీఎం తెలిపారు.

ఔషధాల తయారీ కంపెనీలు, బయోటెక్ & లైఫ్ సైన్సెస్ కంపెనీలకు కొత్తగా నెలకొల్పే అత్యాధునిక గ్రీన్ ఫార్మా సిటీ సింగిల్ స్టాప్‌గా ఉండాలని ముఖ్యమంత్రి అభిప్రాయ పడ్డారు.

యాంటీ బయాటిక్స్, ఫెర్మంటేషన్ ఉత్పత్తులు, సింథటిక్ డ్రగ్స్, రసాయనాలు, విటమిన్లు, వ్యాక్సిన్లు, డ్రగ్ ఫార్ములేషన్స్, న్యూట్రాస్యూటికల్స్, హెర్బల్ ఔషధ ఉత్పత్తులు, ప్రత్యేక రసాయనాలు, కాస్మోటిక్స్ తదితర సంబంధిత ఉత్పత్తులన్నింటికీ ఫార్మా సిటీలో ప్రాధాన్యముంటుందని చెప్పారు.

వీటితో పాటు పరిశోధన, అభివృద్ధికి ప్రాధాన్యమిస్తామని అన్నారు. పరిశోధన, శిక్షణ, నైపుణ్యాలకు అవసరమైన ప్రత్యేక విశ్వ విద్యాలయం ఉంటుందని అన్నారు. హెల్త్ కేర్, ఫార్మా రంగంలో ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేలా అందులో కోర్సులు నిర్వహించాలని సూచించారు.

## పరివాహక ప్రాంతాల్లో
# కట్టడాలపై ప్రజల్లో చైతన్యం రావాలి

(మొదటిపేజీ తరువాయి..)
రిజర్వాయర్ పరిస్థితిపై ఎప్పటికప్పుడు కాకినాడ కలెక్టర్ షణ్మోహన్ సగిలితో మాట్లాడుతూనే ఉన్నాను. ముంపు ప్రభావిత ప్రాంతాలలో ఉన్నవారిని సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశాను.

సుద్ధగడ్డ వాగు సమస్యకు ఇక్కడి ఎమ్మెల్యేగా పూర్తి స్థాయి పరిష్కారం చూపుతాను. గత ప్రభుత్వం జగనన్న కాలనీలు పేరుతో చేసిన తప్పులకు ప్రజలు నష్టపోయారు. ఆ తప్పులను



కూటమి ప్రభుత్వంలో మేము సరి చేయాల్సిన అవసరం ఏర్పడింది. గొల్లప్రోలులోని జగనన్న కాలనీ స్థలాన్ని లోతట్టు ప్రాంతంలో కొనేశారు. రూ. 30 లక్షల ఎకరా భూమి మార్కెట్ ధరను రూ. 60 లక్షలు చెల్లించి కొన్నారు.

ఏలేరు రిజర్వాయర్ వరద పరిస్థితిపై ఎప్పటికప్పుడు సమీక్షించి తగు సూచనలు ఇస్తున్నాం. ప్రజల బాధలు వెతలు స్వయంగా పరిశీలించేందుకే ఈ రోజు ఆరోగ్యం సరిగా లేకపోయినా క్షేత్రస్థాయి పరిశీలనకు వచ్చాను. గత ప్రభుత్వంలో పంచాయతీలు పూర్తిగా నిర్వీర్యం అయ్యే పరిస్థితి వచ్చింది. కష్టాల్లో ఉన్న పంచాయతీలను ఆదుకోవడం బాధ్యతగా తీసుకున్నాను.

బుడమేరుకు సంబంధించిన అక్రమ నిర్మాణాలపై హైడ్రా వంటి వ్యవస్థ కంటే ముందుగా ఆక్రమణలు చేసిన వారితో



మాట్లాడాలి. బుడమేరు ఆక్రమణలు చాలా మంది తెలిసో తెలియకో చేసిన వారు ఉన్నారు. ఆక్రమణ స్థలం అని తెలియక కొన్నవారు కూడా ఉన్నారు. ముందుగా ఆక్రమణలు గుర్తించి అందరితో కలిసి కూర్చుని మాట్లాడి చర్యలు తీసుకుంటే మంచిది అన్నది నా వ్యక్తిగత అభిప్రాయం.

నదీ పరివాహక ప్రాంతాలు వాగు పరివాహక ప్రాంతాల్లో కట్టడాలపై ప్రజల్లో చైతన్యం రావాలి. అనుకోకుండా వచ్చిన భారీ వర్షాలతోనే ఈ పరిస్థితి ఏర్పడింది. రాష్ట్రమంతటా ఈ వర్షాలున్నాయి. వరద విపత్తు నుంచి కోలుకోవడానికి విజయవాడకు కాస్త సమయం పట్టొచ్చు. అమెరికా వంటి అభివృద్ధి చెందిన దేశాలలో కూడా వరదలు విపత్తులు వచ్చిన వేళ కోలుకోవడానికి సమయం పడుతుంది.

వరద బాధితులను ఆదుకోవడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాత్రింబవళ్లు పని చేస్తున్నారు. అధికారులను దగ్గరుండి అప్రమత్తం చేసి అలాగే వరద బాధితులకు సహాయం చేయడంలో ప్రభుత్వం చొరవ చూపింది.

# వైకాపాకు కొత్త సలహాదారొచ్చారు!

(మొదటిపేజీ తరువాయి..)
జనంలోకి వేగంగా దూసుకుపోతున్నట్లు పార్టీ వర్గాలు సంతోషంగా ఉన్నారు. ప్రధానంగా కొత్త దళం విద్యాశాఖ మంత్రి లోకేష్ లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలుస్తోంది. విద్యాశాఖ పరిధిలోకి వచ్చే ప్రైవేటు-ప్రభుత్వ పాఠశాలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాలు, ఇంజనీరింగ్ కాలేజీలతోపాటు.. ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టళ్లపై ప్రత్యేక దృష్టి సారించడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు సమాచారం. తద్వారా లోకేష్ విఫలమంత్రిగా చూపించడ మే దీని లక్ష్యంగా కనిపిస్తోంది. దీనికోసం కొంతమంది యువకులను, క్షేత్రస్థాయిలో పనిచేసేందుకు ఎంపిక చేసుకున్నట్లు తెలుస్తోంది.

ఇటీవల గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీలో విద్యార్ధినుల బాత్‌రూమ్‌లలో.. హిడెన్ కెమెరాలు పెట్టారన్న ప్రచారం, మొన్నటివరకూ హాట్‌టాపిక్‌గా నడిచిన విషయం తెలిసిందే. చివరకు అక్కడ ఎలాంటి రహస్య కెమెరాలు లేవని పోలీసు దర్యాప్తులో తేలింది. అది విద్యార్థుల మధ్య నడిచిన ముక్కోణ

ప్రేమ వ్యవహారమని, దానిని వైసీపీ ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేసేందుకు మలిచిన వివాదంగా గుర్తించారు.

కానీ అప్పటికే జరగవలసిన డామేజీ జరిగిపోయింది. ఈ వ్యవహారం ఆసాంతం మంత్రి లోకేష్ లక్ష్యంగానే నడిచింది. చివరికి దానిపై లోకేష్ కూడా స్పందించి, కెమెరాలు ఎక్కడున్నాయో చెప్పాలని సవాల్ విసిరారు. వైసీపీ నేతలంతా విద్యామంత్రిగా లోకేష్ విఫలమయ్యారని విరుచుకుపడిన తెలిసిందే. ఇక గత తొమ్మిదిరోజుల నుంచి విజయవాడను వర్షాలు ముంచెత్తిన నేపథ్యంలో.. సీఎం చంద్రబాబు నుంచి మంత్రులు, అధికారల వరకూ కాళ్లకు బలపాలు కట్టుకుని నీళ్లలోనే తిరుగుతున్నారు. మంత్రి రామానాయుడయితే గండ్లు పూడ్చివేతపనిలో అక్కడే తిష్టవేశారు. డ్రోన్ల ద్వారా ఆహారం సరఫరా చేస్తున్న బాబు సర్కారు, అదే డ్రోన్లతో రోడ్లపై బ్లీచింగ్ చల్లుతోంది. ఫైరింజన్ల ద్వారా ప్రతి ఇంట్లోని బురదను క్లీన్ చేస్తున్నారు .

అయితే.. అసలు బాధితులకు ఏమీ చేయడం లేదంటూ టీడీపీ కార్యకర్తల ముసుగులో, వైసీపీ కార్యకర్తలను రంగంలోకి దించి, వారి విమర్శలను సోషల్‌మీడియాలో ప్రచారం కల్పించడంలో వైసీపీ సోషల్‌మీడియా వివిధ ఎత్తుగడలు అనుసరిస్తోంది. మేం కరుడుగట్టిన టీడీపీ కార్యకర్తలమయినప్పటికీ, బాధితులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలమయిందని వారితో చెప్పించి, మళ్లీ వాటిని వైసీపీ తన మీడియా-సోషల్‌మీడియాలో చేస్తున్న ప్రచారంతో, కూటమిని ఆత్మరక్షణలో పడేస్తోంది. ఈ రెండు ఘటనలు పరిశీలిస్తే.. వైసీపీ సోషల్‌మీడియా వ్యూహాలు వేగంగా జనంలోకి వెళుతున్నట్లు స్పష్టమవుతోంది.

అయితే వైసీపీ వ్యూహాలను తిప్పికొట్టడంతోపాటు, వారిపై వేగంగా చర్యలు తీసుకోవడంలో పార్టీ- ప్రభుత్వం విఫలమవుతోందన్న అసంతృప్తి, టీడీపీ వర్గాల్లో వ్యక్తమవుతోంది. నిజానికి గత ఎన్నికల ముందు, టీడీపీ సోషల్‌మీడియా సైనికులు చాలా చురుగ్గా పనిచేశారు. వైసీపీపై స్వచ్ఛందంగా పోస్టులు పెట్టేవారు. పరాయి రాష్ట్రాలు, దేశాల నుంచి సైతం టీడీపీ సోషల్‌మీడియా సైనికులు స్వచ్ఛందంగా పనిచేశారు.

అధికారంలోకి వచ్చిన తర్వాత వారిలో ఉత్సాహం కనుమరగయింది. గతంలో టీడీపీ కార్యకర్తలపై కేసులు పెట్టి, జైళ్లకు పంపించిన పోలీసులు, ఎమ్మార్వోలు, ఆర్డీఓలకు మళ్లీ పోస్టింగులిస్తున్న వైనం వారికి రుచించడం లేదు. అధికారంలోకి వచ్చి మూడు నెలలవుతున్నా.. చంద్రబాబు-లోకేష్-భువనేశ్వరి-పవన్‌పై నోరుపారేసుకున్న నాటి వైసీపీ ప్రముఖులను, ఇప్పటిదాకా జైల్లో పెట్టలేదన్న ఆగ్రహం-అసంతృప్తి, సోషల్‌మీడియా సైనికుల్లో బలంగా నాటుకుపోయింది.

దానికితోడు టీడీపీ అనుకూల మీడియాలోనే.. జగన్ ప్రోత్సహించిన కంపెనీలనే, తిరిగి కూటమి సర్కారు ప్రోత్సహిస్తోందన్న కథనాలు కూడా టీడీపీ సోషల్‌మీడియా సైనికుల నిర్లిప్తతకు- వైసీపీ సోషల్‌మీడియా సైనికుల సమరోత్సాహానికి కారణంగా కనిపిస్తోందని పార్టీ సీనియర్లు విశ్లేషిస్తున్నారు.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ మంగళవారం 10, సెప్టెంబర్ 2024

# పడవలు ఢీకొట్టిన ఘటనపై దర్యాప్తు

- విచారణలో ఒక్కో అంశం బయటకు వస్తోంది.
- అందరికీ అన్నం పెట్టే అన్నదాతలకు నష్టం కలిగించాలనుకునే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తప్పవు..
- మా ప్రభుత్వం నిర్మాణం పరంగా దృష్టిసారిస్తుంటే ప్రతిపక్షం విధ్వంసం దిశగా ముందుకెళ్తోంది.
- ఘటనపై గౌరవ ముఖ్యమంత్రి చాలా సీరియస్ గా ఉన్నారు.
- కౌంటర్ వెయిట్ల పునరుద్ధరణ పనులను రెండు రోజుల్లో పూర్తిచేస్తాం.
- మీడియాతో రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రివర్యులు నిమ్మల రామానాయుడు




**విజయవాడ,మహానాడు:**

ప్రకాశం బ్యారేజీని అయిదు పడవలు ఢీకొన్న ఘటనపై ముమ్మర దర్యాప్తు జరుగుతోందని.. అందరికీ అన్నంపెట్టే అన్నదాతలకు నష్టం చేకూర్చడానికి ప్రయత్నించిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు హెచ్చరించారు. సోమవారం మంత్రి ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్లో మీడియాతో మాట్లాడారు.

1854 నుంచి 1952 వరకు దాదాపు 100 సంవత్సరాల పాటు ఉమ్మడి కృష్ణా, గుంటూరు, ప్రకాశం, పశ్చిమ గోదావరి జిల్లాలకు బ్యారేజీ సేవలందించిందని.. 1952 లో వచ్చిన వరదలకు బ్యారేజీ దెబ్బతినడంతో ప్రభుత్వం పునర్నిర్మాణం చేసి మాజీ ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు గారి పేరును పెట్టడం జరిగిందన్నారు. ఆపై 1957 నుంచి దాదాపు 13.8 లక్షల ఎకరాలకు సాగునీరు, లక్షలాది ప్రజలకు తాగునీరు ప్రకాశం బ్యారేజీ ద్వారా అందుతున్నాయి.

ఈ బ్యారేజీ ఉమ్మడి కృష్ణా, గుంటూరు, ప్రకాశం, పశ్చిమగోదావరి జిల్లాలకు వరప్రదాయనిగా నిర్విరామంగా సేవలందిస్తోంది. ఆ విధంగా పాత ఆనకట్ట వంద సంవత్సరాలు, కొత్త ఆనకట్టకు దాదాపు 70 సంవత్సరాల చరిత్ర ఉంది. అంటే దాదాపు 170 సంవత్సరాల ఘన చరిత్ర ప్రకాశం బ్యారేజీ కి ఉంది. 11,42,000 క్యూసెక్కుల వరద నీరు వచ్చిన కీలక పరిస్థితిలో ఐదు పడవలు ప్రకాశం బ్యారేజీని ఢీకొనడం వెనుక కుట్ర కోణం ఉందనే అభిప్రాయం అందరిలోనూ ఉంది.

ఘటనపై వాస్తవాలను వెలికి తీసేందుకు దర్యాప్తు సంస్థలు ముమ్మర విచారణ సాగిస్తున్నాయి. ఒక్కొక్కటి 40-50 టన్నుల బరువున్న ఐదు పడవలు అధిక వరద వస్తున్న సమయంలో ప్రకాశం బ్యారేజీకి చెందిన 67, 69, 70 గేట్లను దాటుకొని కౌంటర్ వెయిట్ ని బలంగా ఢీకొట్టడం జరిగింది. అదృష్టవశాత్తు బ్యారేజీకి సంబంధించిన ప్రధాన కట్టడానికి గానీ గేట్లకుగానీ ఎలాంటి నష్టం వాటిల్లకుండా బోట్లు కౌంటర్ వెయిట్ ను ఢీకొన్నాయి.

నిజంగా గేట్లను గాని ప్రధాన కట్టడాన్ని గాని ఢీకొని ఉంటే ఐదారు జిల్లాలకు ఎంత నష్టం జరిగేదో ఊహించడానికి కష్టంగా ఉంది. ఈ మొత్తం ఘటనపై దర్యాప్తు చేయాలని ఇరిగేషన్ శాఖ నుంచి పోలీస్ శాఖకు ఫిర్యాదు చేయడం జరిగింది. దర్యాప్తు చాలా వేగంగా జరుగుతోంది. ఈ మొత్తం ఘటన పలు అనుమానాలకు తావిస్తోందని.. రైతులు, రైతు సంఘాలు అంటున్నాయి.

ఇలాంటి అధిక బరువు కలిగిన బోట్లను సాధారణంగా నది ఒడ్డున లంగర్ వేసి ఉంచుతారు. ఒక్కో బోటు విలువ రూ. 40-50 లక్షలు ఉంటే.. అంతటి విలువైన 3 బోట్లను ఒకే ప్లాస్టిక్ తాడుతో కట్టడం చాలా అనుమానాలకు తావిస్తోంది. ఇంతటి విలువైన పడవలను జాగ్రత్త చేసుకోకుండా ఉద్దేశపూర్వకంగానే ఇలా బ్యారేజీని ఢీకొట్టేలా చేశారా అనే అనుమానాలు పెద్దఎత్తున వస్తున్నాయి. మొత్తం ఐదు పడవల్లో ఒక పడవ గేట్ల మధ్య నుంచి కిందకు వెళ్లిపోగా మూడు పడవలను గుర్తించడం జరిగింది.

మరో పడవ ఆచూకీ తెలుసుకుంటున్నాం. గుర్తించిన మూడు పడవలకు యజమాని ఒకరే కావడం అనుమానానికి దారితీస్తోంది. ఈ పడవల యజమాని అయిన ఉషాద్రి.. కోమటి రామ్మోహన్‌కు అనుచరుడిగా ఉన్నారు. ఈ రామ్మోహన్ తలశిల రఘురాంతో బంధుత్వం ఉండటం అనుమానాలకు తావిస్తోంది. గత ప్రభుత్వ అండదండలతో నందిగం సురేష్ వీరంతా సిండికేట్‌గా ఏర్పడి డ్రెడ్జింగ్ ద్వారా ఇసుకను అక్రమంగా లూటీ చేశారు. పడవలకు వైఎస్ఆర్ సీపీ రంగులు కూడా ఉండడం.. ఈ బోట్లు అధికారిక పార్టీకి సంబంధించినవి అని చెప్పేలా రంగులు వేసుకున్న పరిస్థితి కనిపించింది. ఇలా దర్యాప్తులో ఒక్కో విషయం బయటకు వస్తోంది.

బోట్లను లంగరు వేసుకొని జాగ్రత్తగా పెట్టుకోవాలని స్థానికులు చెప్పినా సరే నిర్లక్ష్యం చేశారంటే, వారి మనసులో వేరే తప్పుడు భావన ఉందని దర్యాప్తులో కూడా అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ మూడు బోట్లు అంతకు ముందు గుంటూరు జిల్లా ఉద్ధండరాయునిపాలెం వైపు ఉండేవి. ఈ వరదకు కొన్ని రోజుల ముందే వాటిని ఎన్టీఆర్ జిల్లా గొల్లపూడి వైపు తీసుకొచ్చి ప్లాస్టిక్ వైరుతో కట్టి ఉంచినట్లు తెలుస్తోంది.

అంటే ఉద్దేశపూర్వకంగానే వరద వేగానికి కొట్టుకొచ్చేలా ఉంచారా అనే అనుమానం వస్తోంది. ప్రకాశం బ్యారేజీకి నష్టం కలిగించి ప్రభుత్వానికి చెడ్డపేరు కలిగించాలనే ఆలోచన వారిలో ఉందా అనే అనుమానం వస్తోంది. వైఎస్ఆర్ సీపీకి మొదటి నుంచి కూడా కుర్చీ కోసం, పదవుల కోసం బరితెగించే మనస్తత్వం ఉంది. రైతు ఆరుగాలం శ్రమించి కష్టపడి పంట పండిస్తే ఆ పంటకు సైతం నిప్పు

పెట్టిన చరిత్ర వారిది. తప్పులు చేసిన వారు ఎంతటి వారైనా వదిలిపెట్టకుండా కఠిన చర్యలు తప్పవు.

ప్రస్తుతం అనుభవజ్ఞులైన కన్నయ్య నాయుడు నేతృత్వంలో కౌంటర్ వెయిట్లను ఐరన్ దిమ్మలతో ఏర్పాటు చేయడం జరుగుతుంది. రెండు రోజుల్లోగా పనుల పూర్తికి కృషిచేస్తున్నాం. ఏ చిన్న రిస్కు కూడా తీసుకోకుండా ఈ పనులు చేపడుతున్నాం. దేశచరిత్రలో ఎప్పుడూ లేని విధంగా వరద ప్రవాహం వెళ్తుండగానే తుంగభద్ర డ్యామ్ గేటును బిగించిన పని కన్నయ్యనాయుడు నేతృత్వంలో జరిగింది.

వరద ప్రవాహానికి గేటు కొట్టుకుపోతే రైతుల కళ్ళల్లో నీళ్లు చూశాను.. మళ్లీ తిరిగి గేటు అమర్చిన తర్వాత అదే రైతుల కళ్ళల్లో ఆనందం చూసానని ఆరోజు కన్నయ్య నాయుడు చెప్పారు. అందుకే ఆయన సూచనలు సలహాలతో ప్రకాశం బ్యారేజీ విషయంలో కూడా ముందుకెళ్లాలని ముఖ్యమంత్రి సూచించారు.

ఎక్కడా చిన్న పొరపాటుకు తావు లేకుండా ప్రస్తుతం పనులు జరుగుతున్నాయి. చాలా జాగ్రత్తగా హ్యాండిల్ చేస్తూ రెండు రోజుల్లో పనుల పూర్తికి కృషి చేయడం జరుగుతుంది. రాజకీయపరంగా కాకుండా ప్రకాశం బ్యారేజీ భద్రత పరంగా ఘటనపై ముమ్మర దర్యాప్తు చేస్తున్నట్లు మంత్రి రామానాయుడు తెలిపారు.

# కానిస్టేబుల్ సస్పెన్షన్

**గుంటూరు, మహానాడు:**

ఓ ఉద్యోగిని పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్న కానిస్టేబుల్ ను సస్పెండ్ చేస్తూ గుంటూరు ఎస్పీ సతీశ్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. పట్టాభిపురం పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వర్తిస్తున్న కానిస్టేబుల్ హనుమంతురావు కోర్టులో పనిచేసే ఉద్యోగినికి అసభ్యకర పోస్టులు పెడుతూ వేధించేవాడు. ఆమె పోలీసు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు.

ఈ వ్యవహారంపై విచారణ జరిపిన అనంతరం, నిర్ధారణ




కావడంతో సస్పెండ్ చేశారు.

# బుడమేరు ఘటన వెనుక కుట్ర కోణం!

- సమగ్ర దర్యాప్తు
- ప్రజలకు నిజమైన దీపావళి ఇప్పుడే
- బుడమేరు, పోలవరం మట్టి దోచేశారు
- అందుకే ఈ ఉపద్రవాలు!
- చంద్రబాబు అక్రమ అరెస్ట్ కు ఏడాది
- 53 రోజులపాటు జైల్లో పెట్టి ఇబ్బందులకు గురిచేశారు
- గత ఏడాది సెప్టెంబర్ 9న ప్రజానీకం కంట కన్నీరు
- ఇదే సెప్టెంబర్ 9న ప్రజల కోసం సీఎం పరితపిస్తున్నారు
- వరద బాధితుల రక్షణ కోసం అహర్నిశలు కష్టపడుతున్నారు
- రాష్ట్ర మైన్స్ జియాలజీ అండ్ ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర



**విజయవాడ, మహానాడు:**

సరిగ్గా ఏడాది కిందట సెప్టెంబర్ 9న ప్రజా నాయకుడు చంద్రబాబు నాయుడిని నాటి ప్రభుత్వం కుట్రకు పాల్పడి అక్రమంగా జైల్లో పెట్టింది. నాడు ప్రజలు కన్నీటి పర్యంతమయ్యారు. కానీ ప్రజలు తమ నేతకు గొప్ప విజయాన్ని అందించి, తమ మనస్సు చాటుకున్నారు. ఆ ప్రజల కోసం నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన వయస్సును పక్కన పెట్టి, అహర్నిశలు కష్టపడుతున్నారని రాష్ట్ర మైన్స్ జియాలజీ అండ్ ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. ఎన్టీఆర్ జిల్లా విజయవాడ కలెక్టరేట్ లో సోమవారం మంత్రి కొల్లు రవీంద్ర మీడియాతో మాట్లాడారు. ఆయన ఏమన్నారంటే...

- పండగ రోజుల్లో కూడా రాష్ట్ర ప్రజల కోసం పరితపిస్తున్న వ్యక్తి సీఎం చంద్రబాబు..
- 9 రోజులుగా విజయవాడలోనే ప్రభుత్వ యంత్రాంగం..
- యుద్ధ ప్రాతిపదికన పారిశుద్ధ్య పనులు..
- గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే విజయవాడలో ప్రస్తుత పరిస్థితులు..
- బ్యారేజీని డ్యామేజ్ చేయాలని చూశారు.. దీనిపై సమగ్ర విచారణ జరుగుతోంది..
- విజయవాడ కలెక్టరేట్లోనే ఉండి సీఎం సహాయక చర్యలు చేపడుతుంటే విమర్శలు చేస్తున్నారు..
- ప్రజల కోసం ప్రతి నిమిషం కష్టపడుతున్నారు..
- ముంపు ప్రాంతాల్లో తాగునీరు, ఆహారం, పాలు, మెడిసిన్స్ తదితర నిత్యావసరాలు సరఫరా జరుగుతున్నాయి..
- చంద్రబాబు తన ఇల్లు కాపాడుకోవడం కోసం ఇక్కడకు వచ్చారని విమర్శిస్తున్నారు..
- విజయవాడలో ప్రస్తుత పరిస్థితులకు గత ప్రభుత్వమే కారణం..
- బ్యారేజీని కూడా డ్యామేజీ చేయాలని చూశారు..
- దీని వెనుక ఎంతటి వారు ఉన్నా వదిలే ప్రసక్తి లేదు..

# ఒకటో తేదీనే అందరికీ వేతనాలు ఏమయ్యాయి రేవంత్?

- బకాయిపడిన వేతనాలు వెంటనే విడుదల చేయాలి
- ఉద్యోగులను మానసిక క్షోభకు గురిచేస్తున్న ముఖ్యమంత్రి
- బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**హైదరాబాద్,మహానాడు:**

నాగర్ కర్నూలు జిల్లాలోని బిజినేపల్లి మండలం అల్లీపూర్ పంచాయతీ ఉద్యోగి ఏడు నెలలుగా జీతాలు లేక.. పురుగుల మందు తాగి ఆత్మహత్యకు ప్రయత్నించడం చాలా బాధాకరం. ఈ దుస్థితి కల్పించిన కాంగ్రెస్ ప్రభుత్వం

తన చేతకానితనానికి సిగ్గుతో తలదించుకోవాలి. ఉద్యోగులను మానసిక క్షోభకు గురిచేస్తున్న ముఖ్యమంత్రి వెంటనే క్షమాపణలు చెప్పాలి. ఒకటో తేదీనే అందరికీ వేతనాలు అని ఎన్నికల ప్రచారం సందర్భంగా ఊదరగొట్టి, అధికారంలోకి రాగానే మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ నిజస్వరూపం బయపడింది. గత నెలలో సూర్యాపేట ప్రభుత్వ వైద్యశాలలో డాటా ఎంట్రీ ఆపరేటర్ గా పనిచేస్తున్న వసీం 3 నెలలుగా జీతాల్లేక ఆత్మహత్య చేసుకున్నాడు.



ఇటీవల ఆరు నెలలుగా వేతనాలు లేవని ఎల్లంపల్లి ప్రాజెక్టు వద్ద గేట్ ఆపరేటర్ జీతాల ఇప్పించాలని వేడుకుంటూ మంత్రి శ్రీధర్ బాబు కాళ్లపై పడ్డాడు.

ఈ వరుస ఘటనలన్నీ.. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనాలు. ఇప్పటికైనా బకాయిపడిన వేతనాలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలి.

# వినుకొండలో ఇండియన్ ఆర్మీ ర్యాలీ

- ప్రారంభించిన ఎమ్మెల్యే జీవీ

**వినుకొండ, మహానాడు:**

టెరిటోరియల్ ఆర్మీ 75 వసంతాలు పూర్తి చేసుకున్న నేపథ్యంలో సైనిక సిబ్బంది దేశవ్యాప్త సైకిల్ ర్యాలీ చేపట్టారు. కాశ్మీర్ లోని సియాచిన్ బేస్ నుంచి మొదలైన ఆర్మీ సైకిల్ యాత్ర ఆదివారం వినుకొండకు చేరుకుంది. సోమవారం ఉదయం వెన్నెల మార్కెట్ వద్ద నుండి మొదలైన ఆర్మీ ర్యాలీని ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు వారి సతీమణి శివశక్తి లీల అంజన్ ఫౌండేషన్ చైర్మన్ గోనుగుంట్ల లీలావతి ప్రారంభించారు. సైనిక సిబ్బందితో కలిసి ఎమ్మెల్యే సైకిల్ ర్యాలీలో పాల్గొని లయోలా హైస్కూల్ వద్దకు చేరుకున్నారు. కార్యక్రమంలో మాజీ శాసనసభ్యుడు మక్కెన మల్లికార్జున రావు, జనసేన పార్టీ సమన్వయకర్త కొనిజేటి నాగశ్రీను రాయల్ పాల్గొన్నారు.



# బెంగపడొద్దు...

- నష్టపోయిన ప్రతి ఇంటికీ నష్టపరిహారం
- అంచనా వేయటానికి మొత్తం 1,700 ఎన్యుమరేషన్ బృందాలు
- నష్టం అంచనా నమోదుకు ప్రత్యేక యాప్
- త్వరితగతిన శానిటేషన్ ప్రక్రియ
- ఎవరూ అధైర్యపడవద్దు, ప్రభుత్వం అందరికీ అండగా ఉంటుంది
- ప్రజలకు భరోసా కల్పించే లక్ష్యంతో పని చేస్తున్నాం
- రాష్ట్ర గృహనిర్మాణం, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి

**విజయవాడ, మహానాడు:**

వరదల సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అవలంబిస్తున్న విధానాలు, వ్యవహరిస్తున్న తీరును ప్రశంసిస్తూ జాతీయస్థాయిలో చర్చ జరుగుతోందని రాష్ట్ర గృహనిర్మాణం, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. సోమవారం ఎన్టీఆర్ జిల్లా విజయవాడ కలెక్టరేట్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. ఆయన ఏమన్నారంటే...

- గత 9 రోజులుగా విజయవాడ చరిత్రలో ఎన్నడూ చూడని ఉపద్రవం ముంచుకొచ్చింది. ప్రకాశం బ్యారేజీ నిర్మాణం తర్వాత రికార్డు స్థాయిలో వరదలు వచ్చాయి. ఇలాంటి విపత్కర పరిస్థితులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలోని ప్రభుత్వం ధీటుగా ఎదుర్కొంటోంది.
- వయసు, ఆరోగ్యాన్ని సైతం లెక్కచేయకుండా బస్సులోనే ఉంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చూపిస్తున్న చొరవ, కృషి, పనితీరు భవిష్యత్ తరాలకు, నాలాంటి ప్రజా ప్రతినిధులకు ఆదర్శం. వరదల నేపథ్యంలో ఐఏఎస్ అధికారులు, ఉన్నతాధికారులు, మంత్రులు, ప్రజా ప్రతినిధులు, అధికార, పార్టీ యంత్రాంగం, సచివాలయ సిబ్బంది ఇలా ప్రతి ఒక్కరూ నిరంతరం పర్యవేక్షిస్తూ సమస్య పరిష్కారం దిశగా పాటుపడుతున్నారు.
- ఒకవైపు గత వారం రోజులుగా లోతట్టు ప్రాంతాల్లో నీరు ఉన్న పరిస్థితి.. మరో వైపు అల్పపడీన ప్రభావంతో మళ్లీ వర్షాలు పడుతున్నాయన్న వార్తలు ప్రజల్లో భయాందోళనలు రేకెత్తిస్తున్నాయి. ప్రజల కోసం అధికార యంత్రాంగం క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నారని, ప్రజలెవరూ ఆందోళన చెందవద్దు... ప్రభుత్వం ప్రతి ఒక్కరికీ అండగా నిలుస్తుంది.
- సహాయక కార్యక్రమాల్లో భాగంగా ప్రభుత్వం అందిస్తున్న సాయం అందడంలో ఏవైనా తప్పులు ఉంటే ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించి అందరికీ సహాయం అందేలా చర్యలు తీసుకుంటాం. ఆహారం వృథా అయినా ఫర్వాలేదు కానీ బాధిత ప్రజలందరికీ సాయం అందాలన్నదే తమ తాపత్రయం.
- రోజుకు 6 నుండి 8 లక్షల అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి భోజనం ప్యాకెట్లు బాధితులకు అందిస్తున్నాం. బోట్లు, వాహనాలు, యంత్రాంగం వెళ్లలేని ప్రాంతాలకు డ్రోన్ల ద్వారా ఆహారం సరఫరా చేస్తున్నాం. కొన్ని చోట్ల హెలికాప్టర్ల ద్వారా బాధితులకు ఆహారం అందిస్తున్నాం.. . ప్రజలకు భరోసా కల్పించే లక్ష్యంతో పని చేస్తున్నాం.
- వర్షాల నేపథ్యంలో విష జ్వరాలు ప్రబలే అవకాశముండటంతో ప్రభుత్వం ముందే అప్రమత్తమై 4,5 వేల మంది సిబ్బందితో శానిటేషన్ కార్యక్రమాలు నిరంతరంగా చేపడుతుంది. దాదాపు 100-120 ఫైర్ ఇంజిన్లు, పంపులతో ఎప్పటికప్పుడు రోడ్లు, బాధితుల గృహాల్లో బురద తొలగించి శుభ్రం చేస్తున్నాం. బురదను తొలగించే పనిలో ప్రభుత్వం ఉంటే కొందరు ప్రభుత్వంపై బురదజల్లేలా విమర్శలు చేయడం సరికాదు.



- ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో నిర్మాణాత్మక సలహాలు, సూచనలు అందివ్వాలని, విషం కక్కే వార్తలతో తమ పత్రికల్లో విష ప్రచారాలు చేయడం తగదు. ప్రజాప్రతినిధులతో మాట్లాడటానికి ఇబ్బంది ఉంటే చీఫ్ సెక్రటరీ, ఇతర ఉన్నతాధికారులకు సమస్యలు చెప్పవచ్చు.
- గత ప్రభుత్వానికి కాలువలో వెలికి తీసిన మట్టిని అమ్ముకోవడంలో ఉన్నంత శ్రద్ధ అదే కాలువల రిపేర్ కు నిధులు కేటాయించడంలో లేదు. గత ప్రభుత్వం కాలువల్లో మట్టి తవ్వకుని అమ్ముకున్నారే తప్ప డ్రైనేజీ కాలువలకు మరమ్మతులు చేద్దామని, గండ్లు పూడుద్దామని ఆలోచించ లేదు.
- వరదలు, భారీ వర్షాల వల్ల నష్టపోయిన వివరాలను వెల్లడిస్తాం. వరద నష్టం అంచనా వేయటానికి మొత్తం 1700 ఎన్యూమరేషన్ బృందాలను ఏర్పాటు చేశాం. డిప్యూటీ తహసిల్దార్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, వార్డు అసిస్టెంట్, పోలీసుతో కూడిన బృందం ఎన్యూమరేషన్ ప్రక్రియలో పాల్గొంటుంది.
- ప్రతి సచివాలయంలో ఒక ఐఏఎస్ అధికారి, జిల్లా స్థాయి అధికారి, స్థానిక ప్రజా ప్రతినిధి పర్యవేక్షిస్తారు. ప్రాథమికంగా 2,50,000 ఇళ్లు దెబ్బతిన్నాయని, నష్టం వాటిల్లిందని అంచనా వేశాం. నష్టం అంచనా నమోదుకు అధికారులు ప్రత్యేక యాప్ రూపొందించారు.
- ఎన్యుమరేషన్ సమయంలో ఇంట్లో ఎవరూ లేకుంటే తర్వాత అయినా నమోదు చేసుకునే అవకాశం ఉంది. ఈ విషయంలో ప్రజలెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ఎన్యూమరేషన్ తమ గృహం, పేరు రాకపోతే స్థానిక ప్రజాప్రతినిధిని కలవాలి. వివరాలు సేకరించి యాప్‌లో నష్టపోయిన ప్రతి ఒక్కరి వివరాలు నమోదు చేస్తాం. నష్టపోయిన ప్రతి ఒక్కరికీ నష్టపరిహారం అందించేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది.
- జిల్లాల్లో వ్యవసాయ, ఉద్యాన రైతాంగం తీవ్రంగా నష్టపోవడం బాధ కలిగించే అంశం.. రైతులు ఎవరూ అధైర్యపడవద్దని, ప్రభుత్వం అందరికీ అండగా ఉంటుంది.
- గన్నవరం, నూజివీడు, ముదినేపల్లి లాంటి ప్రాంతాల్లో పొలాలు, గ్రామాలు చెరువులను తలపిస్తున్నాయి.. సంబంధిత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాం. ప్రజలు ఇబ్బందుల్లో ఉంటే బాధ్యతతో వ్యవహరించకుండా కొందరు బురద చల్లుతున్నారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 10, సెప్టెంబర్ 2024



## దానంను హైదరాబాద్ రోడ్లపై మేమే ఉరికిస్తాం..

- రేవంత్ రెడ్డికి కారెక్టర్ లేదు
- హైకోర్టు నిర్ణయాన్ని స్పీకర్ గౌరవించాలి
- కాంగ్రెస్ పార్టీ ఫిరాయింపుల పై రాష్టానికో నీతి
- రేవంత్ తీరుతో పెట్టుబడులు తరలి వెళ్తున్నాయి
- బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కె.పి.వివేకానంద ,పాడి కౌశిక్ రెడ్డి

హైదరాబాద్, మహానాడు

నేను ,ఎమ్మెల్యే వివేకానంద వేసిన పిటిషన్ పై హై కోర్టు తీర్పు ఇచ్చింది.పార్టీ మారి కాంగ్రెస్ లో చేరిన ఎమ్మెల్యేల పై నాలుగు వారాల్లో చర్యలు చేపట్టాలని హై కోర్టు స్పీకర్ కు సూచించింది. స్పీకర్ హైకోర్టు నిర్ణయాన్ని గౌరవించాలి. కాంగ్రెస్ పార్టీ ఫిరాయింపులపై రాష్టానికో నీతి అన్నట్టుగా వ్యవహరిస్తోంది.

హిమాచల్ లో బీజేపీ కి మద్దతు పలికిన నలుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేల పై అనర్హత వేటు వేశారు. కర్ణాటకలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలను కాపాడుకునేందుకు నానా పాట్లు పడుతున్నారు. కాంగ్రెస్ జాతీయ పార్టీలా వ్యవహరించడం లేదు.ఉప ప్రాంతీయ పార్టీ లా వ్యవహరిస్తోంది. రాజ్యాంగాన్ని పట్టుకుని తిరుగుతున్న రాహుల్ గాంధీ తెలంగాణ ఫిరాయింపులపై ఎందుకు స్పందిం చడం లేదు?

రేవంత్ రెడ్డికి కారెక్టర్ లేదు. రాహుల్ గాంధీ అయినా తాను ఫిరాయింపులపై చెప్పిన మాటలను గౌరవించాలి. కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఫిరాయింపుల చట్టాన్ని పటిష్టం చేస్తామని చెప్పారు. ఇప్పుడు హై కోర్టు నిర్ణయాన్ని కాంగ్రెస్ గౌరవించాలి. బీ ఆర్ ఎస్ ఎమ్మెల్యేలు పిరాయించిన పది నియోజక వర్గాల్లో ఉప ఎన్నికలు రావడం ఖాయం. దానం నాగేందర్‌ను హైదరాబాద్ రోడ్లపై మేమే ఉరికిస్తాం. రేవంత్ రెడ్డి అవినీతి సొమ్ము తో పది మంది బీ ఆర్ ఎస్ ఎమ్మెల్యేలకు తలా పది కోట్లు ఇచ్చి కొన్నారు. అన్ని వ్యవస్థలు పరస్పరం సహరించుకుని పని చేయాలి. హై కోర్టు చెప్పింది శాసన సభాపతి పాటించాలి.

హై కోర్టు తీర్పు బీఆర్ ఎస్ సాధించిన తొలి విజయం.



మళ్ళీ కోర్టు జోక్యం చేసుకోకముందే అసెంబ్లీ స్పీకర్ పార్టీ మారిన పది మంది ఎమ్మెల్యేల పై అనర్హత వేటు వేయాలి. స్పీకర్ స్వతంత్రంగా నిర్ణయం తీసుకోవాలి. సీఎం ఆయన పై ఏ ఒత్తిడి తేవొద్దు. కాంగ్రెస్ ఫిరాయింపుల పై ద్వంద్వ ప్రమాణాలు వీడాలి. స్పీకర్ అసెంబ్లీ గౌరవాన్ని కాపాడాలి. కాంగ్రెస్ పార్టీ రాజ్యాం గాన్ని పరిరక్షించాలి.

హై కోర్టు తీర్పు చారిత్రాత్మకమైంది. అన్ని అసెంబ్లీ లకు ఈ తీర్పు ప్రామాణికం కానుంది. సీఎం రేవంత్ తీరు తో రాష్ట్రం నుంచి పెట్టుబడులు తరలి వెళ్తున్నాయి.

## ఫిరాయింపు ఎమ్మెల్యేకు పీఏసీ ఛైర్మన్ పదవా ? సిగ్గు.. సిగ్గు

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫైర్

హైదరాబాద్,మహానాడు:

పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హతపై..హైకోర్టు తీర్పు ఇచ్చిన రోజే ఇదేం దుర్మార్గం? ప్రధాన ప్రతిపక్షానికి ఇవ్వాల్సిన పీఏసీ ఛైర్మన్ హోదాను, పార్టీ మారిన ఎమ్మెల్యేకు కట్టబెట్టడం ఎక్కడి సంస్కృతి ?

గీత దాటిన కాంగ్రెస్ ప్రభుత్వం రాజ్యాంగాన్ని పూర్తిగా కాలరాస్తోంది. సంప్రదాయాలను మంటగలుపుతోంది. ప్రజా స్వామ్యాన్ని అపహాస్యం చేస్తోంది.

పార్లమెంట్‌లో పీఏసీ ఛైర్మన్ పదవిని ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ పార్టీ ఎంపీ కేసీ వేణుగోపాల్ కు కట్టబెట్టిన విషయం మరిచారా? దేశ అత్యున్నత చట్టసభలో ఒక న్యాయం ? రాష్ట్ర అత్యున్నత చట్టసభలో మాత్రం అన్యాయమా?



## అయిదేళ్ళ వైసీపీ పాలన..టెర్రరిస్టు పాలన!

- టీడీపీ అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు బత్తుల తాతయ్య బాబు

అనకాపల్లి, మహానాడు:

ప్రజా నాయకుడు తెలుగుదేశం పార్టీ(టీడీపీ) జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడి అక్రమ అరెస్టుకు ఏడాది పూర్తయింది. చంద్రబాబు అభివృద్ధి, సంక్షేమం, సామాజిక న్యాయం ధ్యేయంగా పాలన చేశారు. నీతి, నిజాయితీ, చట్టబద్ధత, పారదర్శకత చంద్రబాబు ప్రత్యేకత. అందుచేతనే చంద్రబాబును అక్రమ అరెస్టు చేస్తే వర్గాలకు అతీతంగా రాష్ట్ర ప్రజలందరు ఖండించారని పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు బత్తుల తాతయ్య బాబు అన్నారు. ఈ మేరకు ఆయన విలేఖర్లతో మాట్లాడారు. ఇంకా ఆయన ఏమన్నారంటే.. బాబు అరెస్టును అన్ని రాజకీయ పార్టీలు సంఘీభావం ప్రకటించాయి. దేశవ్యాప్తంగా మద్దతు పలికారు. 70 దేశాల్లో చంద్రబాబుకు సంఘీభావ ప్రదర్శనలు చేశారు. విడుదలైన రోజు రాజమండ్రి నుండి విజయవాడ చేరడానికి రాత్రంతా జనం రోడ్లపై జాగారం చేసి చంద్రబాబుకు స్వాగతం పలికారు. అరెస్టు అయిన ఏ రాజకీయ నేతకు ఇలాంటి సంఘీభావం రాలేదంటే అతిశయోక్తి కాదు. చంద్రబాబుకు నేర ఘటనలో భాగస్వామ్యం ఉన్నట్టు ప్రాథమికంగా కనిపించడం లేదు. రికార్డులను పరిశీలిస్తే కేసు నమోదు చేసిన 22 నెలల తరువాత ఆయనను నిందితుడిగా



చేర్చినట్టు స్పష్టమవుతుందన్నారు. జగన్ తన లూటీ నుండి ప్రజల దృష్టిని మళ్ళించడానికి అధికారంలోకి రాగానే చంద్రబాబునాయుడే లక్ష్యంగా రాజధాని భూముల్లో ఇన్ సైడర్ ట్రేడింగ్, ఇన్నర్ రింగ్ రోడ్, స్కిల్ డెవలప్ మెంట్ లో అక్రమాలంటూ తప్పుడు కేసులు నమోదు చేశారని ఆరోపించారు. అదో టెర్రరిస్టు పాలన అని అభివర్ణించారు.







వరద సహాయ కార్యక్రమాలను డ్రోన్ల ద్వారా పర్యవేక్షించి, నివారణ చర్యలు తీసుకునే విధానాన్ని పరిశీలిస్తున్న ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణంరాజు, జిల్లా కలెక్టర్ నాగరాణి.



మండపేట నియోజవకర్గం నుండి రైస్ మిల్లర్స్ తరపున రూ.5 లక్షలు, ఛాంబరాఫ్ కామర్స్ తరపున రూ.1.5 లక్షలు, రోటరీ క్లబ్ తరపున రూ.75 వేలకు సంబంధించిన చెక్కులను ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు అందజేత



ప్రజాకవి కాళోజి జయంతి సందర్భంగా తెలంగాణ భవన్లో వారి చిత్రపటానికి పూలమాలు వేసి నివాళు లర్పించిన మాజీ మంత్రి హరీష్ రావు, ఎమ్మెల్యేలు పల్లా రాజేశ్వర్ రెడ్డి, వివేక్ గౌడ్.

## నీరు పల్ల మెరుగు - నిజం దేవుడెరుగు

( రవితేజ పదిరి)

ఊరికే రావు సామెతలు.

విజయవాడ వరదలు, వాటి చుట్టూ అలుముకున్న రాజకీయాలు చూస్తే అర్థమవుతుంది.

గత పది రోజులుగా కొందరు వివిధ కారణాల వలన కొందరు బెజవాడ మునిగిపోయిందని, అమరావతి కొట్టుకు పోయిందని పత్రికల్లో, సోషల్ మీడియా లో ఒకటే రొద.

కావాలని తమ రాజకీయ ప్రయోజనాల కోసం ఒక ప్రాంతం మీద, అక్కడి ప్రజల మీద అక్కసు వెళ్ళ కక్కే వాళ్ళని ఏమి చెయ్యలేం. కానీ ఆ అభాండాలు సత్య దూరమేనని ప్రజలకి తెలియాల్సిన అవసరం ఉంది.

అందుకే బుడమేరు గురించి, ఆ ఏరు ప్రవహించే ప్రాంతాల ఎత్తు పల్లాల గురించి ఈ క్రింద ప్రస్తుతం క్లుప్తంగా వివరణ. హేతు బద్ధంగా వివరించటానికి వివిధ పేరొందిన వెబ్సైట్ల నుంచి, జాతీయ సంస్థల నివేదికల నుంచి సేకరించిన వివరాలు ఇస్తున్నాం. ఇక్కడ వాటి ప్రస్తావన చెయ్యకపోయినా, మేము ఇవ్వబోయే పూర్తి నివేదిక లో వాటిని తప్పక తెలియ చేస్తాం.

### బుడమేరు:

ఏ కొండూరు, గంపలగూడెం, ఎర్రుపాలెం మండలాలు కలిసే దగ్గర కొండలలో, చీమలపాడు నుంచి గంపలగూడెం వెళ్ళే దారిలో ఇరువైపులా ఉన్న కొండల వద్ద, చిన్న చిన్న కాలువలుగా పారి మొరుసుమిల్లి దగర చెరువుగా ఏర్పడి . అక్కడి మంచి బుడమేరు పారుతుంది.

సముద్రం కుంటే సుమారు 103 మీటర్లు ఎత్తు ఉండే ఈ ప్రాంతంలో పుటి, మొరుసుమల్లి పుల్లూరు రోడ్డుకు ఉత్తరంగా ప్రవహించి, పుల్లూరు దగ్గర చిలుకులవారి గూడెం వద్ద దక్షిణం వైపు మలుపు తిరుగుతుంది.

ఇలా సాగిపోయే బుడమేరుకు మరొక వాగు కలుస్తుంది. కుదపక్రింద, రెడ్డిగూడెం కొండల మధ్య చెరువులు, మెట ప్రాంతం కలిగి సముద్ర మట్టానికి 110 మీటర్ల ఎత్తులో మొదలై వాగులు వచ్చి ఓబులాపురం చెరువులో కలుస్తాయి.

ఇకడికి దగ్గర్లో నరుకుళ్ళపాడు దగ్గర మరో వాగు మొదలై, ఓబులాపూరంలో చెరువు నుంచి జాలు నీరు కలుపుంటూ వెళ్లడం, తూర్పు గా సముద్రానికి 50 మీటర్ల ఎత్తులో ప్రహిస్తూ వచ్చి కుంట ముక్కల గ్రామం దగ్గర (కొత్త మాల పల్లెకి పశ్చిమ దిక్కున) సముద్ర మట్టానికి 40 మీటర్ల ఎత్తులో ప్రవహించే బుడమేరులో కలుస్తుంది.

ఇక్కడి నుంచి బుడమేరు వెళ్ళటూరు మీదుగా.. వెలగలేరు దగ్గర ఉన్న రెగ్యూలేటర్ వద్దకు చేరుతుంది. ఈ రెగ్యులేటర్ సముద్ర మట్టానికి సుమారు 28 మీటర్లు ఎత్తు లో నిర్మించారు.

అక్కడి నుంచి క్రిందకు పోయె బుడమేరు ను కుడి వైపుకి డైవర్షన్ కెనాల్ ద్వారా,. విజయవాడ థర్మల్ విద్యుత్ కేంద్రం నుంచి కృష్ణా లో కలపటం కోసం. కృష్ణా లో కలిసే ప్రాంతం సముద్ర మట్టానికి సుమారు 25 మీటర్ల ఎత్తులో ఉంటుంది.

బుడమేరులో అక్కడ మళ్లించిన నీరు కాక, మిగిలినది కిందకి పారుతుంది. క్రిందకు పారే బుడమేరు, పైడూరు పాడుకు ఉత్తరాన రెండుగా చీలి.. ఒకటి పైడూరుపాడు చెరువుమీదుగా (22 మీ ఎత్తు) అంబాపురం, జక్కంపూడి, పాబాద్ కొండ దగ్గరగా వై.ఎస్.ఆర్ కాలనీ నుంచి ఒక పాయ వెళ్తుంది.

మరొకటి రాయనపాడు (22 మీ) చెరువు మీదగా విజయవాడ, కొండపల్లి రైల్వే లైనుకు ఉత్తరంగా ఒక పాయ వెళ్తుంది.

ఇవి రెండూ వచ్చి మరలా విజయవాడ నగరంలోని.. చెనుమొలు వెంకటరావు వంతెన దగర కలిసి, సముద్ర మట్టానికి సుమారు 20 మీటర్ల ఎత్తులో మరల పెద్ద ఏరుగా మారి బెజవాడ లో అడుగిడుతుంది.

విజయవాడలో రాజరాజేశ్వరరావు పేట మీదుగా, వాంబే కాలనీ క్రిందగా వచ్చి.. రామవరప్పాడు ఫ్లైఓవర్ పక్కనుంచి సుమారు సముద్రమటానికి 18 మీటర్ల ఎత్తులో పారుతుంది.

తర్వాత నిడమానూరు, గన్నవరం బాపులపాడు మండలాల మీదగా కొల్లేరు అభయారణ్యం(5వ కంటూరు) అభయారణ్యంలో ప్రవేశించి పేదుమాకలంక దగ్గర సుముద్రానికి 4మీటర్ల ఎత్తులో పారుతుంది. కొల్లేరు లో కొన్ని ప్రాంతాలు సముద్ర మట్టాని కంటే లోతులో ఉంటాయి. దాని వలన అవి చిత్తడి నేలలుగా లేక చెరువులు గా ఉంటాయి.

అందు వలన ఇక్కడ విస్తరించి, చివరగా వెళ్ళి తమ్మిలేరులో కలసి, అక్కడ నుంచి ఉప్పుటేరు తో కలిసి ఆకివీడు మీదగా ప్రవహించి చిన్న గొల్ల పాలెం వద్ద ఒకపాయ. ఏటి పోరు దగ్గర రెండో పాయ సముద్రంలో కలుస్తాయి.

ఆగస్టు 29 రాత్రి నుంచి ఖమ్మం జిల్లాలో కుండపోత వానలు కురిశాయి. బుడమేరు మొదలయ్యే ఎర్రుపాలెం మండలంలో సుమారుగా 19 సెం.మీటర్ల వాన కురిసింది.

మైలవరంలో కూడా 18 సెం, మీటర్ల వర్షం 31 ఆగస్టున పడింది జి కొండురు లో 20 సెం.మీ., గంపలగూడెం, ఏ కొండురు లొ 12 సెం.మీ. రెడిగూడెంలో 10 సెం.మీ వాన నమోదు అయ్యింది. విజయవాడ మండలాల్లో 18 సెం. మీ వాన పడింది.

బుడమేరుకు వచ్చే వరద డైవర్షన్ కెనాల్ ద్వారా కృష్ణాలో కలవాలి. కానీ కృష్ణా నది అప్పటికే సుమారుగా 11 లక్షల క్యూసెక్కుల ల తో పరిగెడుతుంది. పులిచింతల నుంచి 4 మంచి 5 లక్షల క్యూసెక్కుల వరద వస్తుండగా, మున్నేరు నుంచి అధికారిక లెక్కల ప్రకారం 5 నుంచి 6 లక్షల క్యూసెక్కుల వరద వచ్చి కలిసింది.

అంటే అక్కడ బుడమేరు కలవాల్సిన చోట (పవిత్ర సంగమం) కృష్ణా నది పొంగి పొర్లటం వలన, బుడమేరు నీరు అక్కడే ఆగిపోయింది. దానితో అక్కడ (25 మీ ఎత్తు కంటే) పైన వరద పారుతుండడంతో బుడమేరు నీరు కలిసే ఆస్కారం లేదు.

అప్పటికే ఖమ్మం, కృష్ణా జిల్లాలో విపరీతంగా వానలు పడటంతో, ఉధృతమైన బుడమేరు కట్టలు తెంచుకుని శనివారం రాత్రి కొండపల్లి రైల్వే స్టేషన్ లో సహా ఇతర



ప్రాంతాలను చుట్టుముట్టింది.

పైడూరుపాడు, రాయనపాడు చెరువులు వరదలతో నింపి విద్యాధరపురం, జక్కంపూడి, రాజరాజేశ్వరపేట, రామవరప్పాడు, ముంచెత్తింది. సముద్ర మట్టానికి పవిత్ర సంగమం 25 మీటర్ల ఎత్తులో ఉండగా, విజయవాడలోని పరివాహక ప్రాంతాలు కేవలం 18 - 20 మీటర్ల ఎత్తులో ఉండటంలో నీరు నగరం మీదకి దండెత్తింది.

అప్పటికి జడివానలో చిక్కుకున్న విజయవాడ నగరంలోని ఉత్తర భాగం నుంచి, నీరంతా బుడమేరుకు అవుట్ ఫాల్ డ్రైన్ల ద్వారా ప్రవహించటంతో, సుమారుగా రెండులక్షల మంది ప్రజలు ముంపునకు గురయ్యారు.

జక్కంపూడి లో ప్రభుత్వం ఇచ్చిన ఇళ్ళ, రాజరాజేశ్వరి పేట, ఆజిత్ సింగ్ నగర్, గుణదల, రామవరప్పాడులొ బుడమేరు జాలు జలాల (వరదపారే - బఫర్) జోన్.

వీటిలో చాలా నిర్మాణాలు వె లిశాయి. దానితో బుడమేరు కుంచించుకు పోయింది. మురుగు గుర్రపు డెక్క తొలగించకపోవటంతో నీరు మరింతగా ముంచేసింది.

దీనికి తోడుగా, రామవరప్పాడు దగ్గర కొత్తగా నిర్మించిన భవనాలన్నీ కూడా, బుడమేరు పరివాహక ఎత్తు కంటే దిగువలో ఉండటంతో, అవి కుడా ముంపునకు గురయ్యాయి.

గన్నవరం, బాపులపాడు మండలాలోని చేపల చెరువులు బుడమేరులోనే కట్టలు కట్టి నిర్మించారు. కొల్లేరు సరస్సు ఆక్రమణలు గురించి ఎవరికీ తెలియనిది కాదు. సుమారు మూడు వందల చదరపు కిలో మీటర్లు ఉండాల్సిన కొల్లేరు (5వ కాంటూరు వరకు) మూడు వంతులు ఆక్రమణలకు గురయ్యింది. కొల్లేరు నుంచి బయటకు పారె ఉప్పుటేరు పరిస్థితి కూడా ఇదే.

ఈ పరిస్థితి ఇలా ఉండగా, కృష్ణా నదిలోకి మళ్లించడం బుడమేరుకి అసాధ్యం. కృష్ణా లో ఒడ్డు కంటే.. క్రింద నీరు ఉన్నప్పుడు మాత్రమే బుడమేరు నీరు కలిసే అవకాశం ఉంటుంది.


బుడమేరు పైన ఎటువంటి రిజర్వాయర్ గానీ, డ్యాం కానీ లేదు. కేవలం రెగ్యులేటర్ మాత్రమే ఉంది. అది కేవలం ఏరు పారే దశని మార్చటం కోసం మాత్రమే. ఆది కూడా కృష్ణా నది కంటే, కేవలం 3 మీటర్ల ఎత్తులో ఉండటం వలన నీటి ప్రవాహం అటు వెళ్ళటం కష్టం. పై పెచ్చు ఈ డైవర్షన్ కెనాల్ సామర్థ్యం కేవలం 10500 క్యూసెక్కులు మాత్రమే.

వంద చదరపు కిలోమీటర్లకు సుమారు 28 సెంటీమీటర్ల వాన కురిస్తే, సుమారు ఒక టిఎంసి నీరు వస్తుంది. ఇందులో భూమి లోకి ఎంత ఇంకుతుంది? ఎంత ఆవిరై పోతుంది అన్నది, ఎక్కడికక్కడ స్థానిక పరిస్థితుల బట్టి ఉంటుంది.

11000 కూసెక్కులు ఒక రోజంతా పారితే, ఒక టిఎంసి నీరు ఒక చోటికి చేరుతుంది. ఇలా బుడమేరు కి ఎంత క్యాచ్మెంట్ ఏరియా ( పరివాహక ప్రాంతం) అన్నది, సరైన లెక్కలు ఇంకా మాకు దొరకలేదు.

ఇది ఇలా ఉంటే అమరావతి వైపు కృష్ణా నది సుమారుగా 23 మీటర్లు ఉండగా.. కట్ట ( ఒడ్డు) 26-28 మీటర్లు సముద్రమట్టానికి ఎత్తులో ఉంటుంది. ఆ తదుపరి హైకోర్టు, సచివాలయం లాంటివన్నీ 24-25 మీటర్ల ఎత్తులో ఉంటాయి.

ఈ పరిస్థితులలో కృష్ణానది వలన అమరావతి ఏవిధంగా మునిగింది అని ప్రచారం చేస్తున్నారో? ఎందుకు చేస్తున్నారో?.. బుడమేరు లోతటు ప్రాంతానికి కాకుండా, ఎత్తులో ఉన్న కృష్ణా నది వైపు పూర్తిగా ఎలా వెళ్తుందో, ఆ కళ్ళున్న కబోదులకే తెలియాలి. నీరు పల్లమెరుగు - నిజం దేవుడికి ఎరుగు.



**(రచయిత ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు న్యాయవాది, టీం స్వేఛ్ఛ సలహాదారు )**

5

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 10, సెప్టెంబర్ 2024





# ప్రణాళికలు అమలు...ఆందోళన వద్దు

- వరద బాధితులకు మంత్రి సవిత భరోసా

**అమరావతి,మహానాడు:** వరద బాధితులను అన్ని విధాలా ఆదుకోడానికి సీఎం చంద్రబాబునాయుడు ప్రణాళికలు అమలు చేస్తున్నారని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖామాత్యులు ఎస్.సవిత భరోస ఇచ్చారు. సోమవారం విజయవాడ నగరం 54, 55, 56 డివిజన్లలో పర్యటించారు.

ముందుగా 54 డివిజన్‌లోని పంజా సెంటర్ మహబూబ్ సుభానీ స్ట్రీట్, గుల్లాం అబ్బాస్ స్ట్రీట్, వించిపేటలో నిత్యావసర



సరుకుల కిట్లను మంత్రి పంపిణీ చేశారు. వరద బాధితులకు చంద్రబాబు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. రేషన్ కార్డు లేకున్నా నిత్యావసర సరకులు అందజేస్తామన్నారు. వించిపేటలో ఉర్దూ పాఠశాలను మంత్రి పరిశీలించారు.

అక్కడున్న వైద్య శిబిరాన్ని పరిశీలించి, ఏయే మందులు అందజేస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. తొమ్మిది రోజులుగా అక్కడి వైద్య శిబిరంలో సేవలందిస్తున్న సచివాలయ హెల్త్ సెక్రటరీ వనిత జ్యోతిని మంత్రి అభినందించారు. అనంతరం స్కూల్లో తరగతి గదులను పరిశీలించారు. విద్యార్థులందరూ స్కూల్ కు హాజరైనట్లు ఉపాధ్యాయుడు రఘునాథ్ కృష్ణ వెల్లడించారు.

ఫైరింజన్ సాయంతో పాఠశాలను శుభ్రం చేసినట్లు ఉపాధ్యాయుడు వెల్లడించారు. వైద్య శిబిరంలో ఆరోగ్య పరీక్షలకు వచ్చిన వారు... పిల్లల చదువులకు ఆటంకం కలగకుండా, యుద్ధ ప్రాతిపదికన పాఠశాలను పున:ప్రారంభించడంపై ఆనందం వ్యక్తంచేశారు. సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపారు. అక్కడి నుంచి ఇస్లాం పేట సెంటర్ లో వెళ్లిన మంత్రి పారిశుద్ధ్య పనులు పరిశీలించారు. త్వరితగతిన పారిశుధ్యం మెరుగుపర్చాలని, వీధుల్లో బ్లీచింగ్ చల్లాలని సూచించారు.

### రేషన్ బండ్లు...వైద్య శిబిరాలు

54, 55 డివిజన్లో ప్రజలకు అందుబాటులో ఉండేలా స్కూళ్లు, సచివాలయాల వద్ద వైద్య శిబిరాలు ఏర్పాటు చేశామని మంత్రి సవిత వెల్లడించారు. వీధుల్లో ఒకేసారి మూడు నాలుగు రేషన్ బండ్లతో నిత్యావసర సరకులు పంపిణీ చేస్తున్నామన్నారు. వరద బాధితులపై ఆర్థిక భారం తగ్గించాలనే ఉద్దేశంతో, రైతు బజార్ల ద్వారా తక్కువ ధరకే కూరగాయలు విక్రయించేలా సీఎం చంద్రబాబు చర్యలు తీసుకున్నారన్నారు.

### షాపుల శుభ్రంపై వ్యాపారుల ఆనందం

బురదతో నిండిపోయిన షాపులను, ఇళ్లను ఫైరింజన్ల సాయంతో శుభ్రం చేయడంపై వ్యాపారులు ఆనందం వ్యక్తం చేశారు. తమను కలవడానికి వచ్చి మంత్రి సవితకు వారు ధన్యవాదాలు తెలిపారు. వరద నీటితో నిండామునిగిపోయిన షాపులను ప్రభుత్వమే శుభ్రం చేయడం అభినందనీయమన్నారు. వీధులను వరద నీరు తొలగించడంతో పాటు రోడ్లలన్నీ శుభ్రం చేయడంపై తోపుడు బండ్ల యజమానులు ఆనందం వ్యక్తం చేశారు. వ్యాపారాలు ఇపుడిపుడే గాడిన పడుతున్నాయన్నారు.

### చంద్రబాబు దయతో తిండికి కొదవ లేదు

చంద్రబాబు దయ వల్ల ఇంట్లో ఉండి బయటకు కాకుండా నాలుగు మెతుకులు తినగలుగుతున్నాం.. చంద్రబాబు నీళ్లలో పడవలో వచ్చి... పాలు, ఆహారం పొట్లాలు, బియ్యం, నీరు అన్నీ అందించారు. మాకు పనుల్లేకపోయినా.. తిండికి కొదవలేకుండా చూసుకుంటున్నారు...అని వించిపేటకు చెందిన వృద్ధురాలు...



మంత్రి సవితకు ధన్యవాదాలు తెలిపారు. రేషన్ బండి వద్ద నిత్యావసర సరకులు పంపిణీని మంత్రి పరిశీలన వచ్చారు. అదే సమయంలో అక్కడున్న వారు మంత్రి సవితకు కృతజ్ఞతలు తెలియజేశారు.

### 56 వ డివిజన్‌లో పారిశుధ్య పనుల పర్యవేక్షణ

56వ డివిజన్ పాత రాజరాజశ్వేరి పేటలో మంత్రి సవిత పర్యటించారు. ఆహార పొట్లాలు, నిత్యావసర సరుకులు, ట్యాంకర్లతో తాగునీటి పంపిణీని పర్యవేక్షించారు. పాత రాజరాజేశ్వరి పేట మెయిన్ రోడ్డులో పారిశుధ్యం పనుల పరిశీలించారు. మంగళవారానికి రోడ్లన్నీ శుభ్రం చేస్తామన్నారు. రోడ్లు, కాలువలు శుభ్రం చేస్తున్న పారిశుధ్య కార్మికుల సేవలను మంత్రి కొనియాడారు. అనంతం పాత రాజరాజేశ్వరి పేటలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు సుబ్బారావు, ఫతావుల్లా అహ్మద్, షేక్ ఆషా, తాజుద్దీన్, సయ్యద్ సలీం తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు యూబీఐ ఆపన్న హస్తం

- ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే బొండా ఉమా మహేశ్వరరావు చేతుల మీదుగా 500 కుటుం బాలకు నిత్యవసర సరుకుల కిట్ల పంపిణీ

**విజయవాడ,మహానాడు:** వరద ప్రభావిత ప్రాంత ప్రజలకు ఆపన్న హస్తం అందించేందుకు లీడ్ బ్యాంక్ యూబీఐ ముందుకు కదిలింది. సోమవారం సింగ్ నగర్, శాంతినగర్ కాలనీలో వరద ప్రభావిత ప్రజలకు బట్టలు, నిత్యవసర సరుకులతో కూడిన కిట్లను అందించింది.

యూబీఐ విజయవాడ జోనల్ కార్యాలయం ఆధ్వర్యంలో ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు, జోనల్ హెడ్ సీవీఎన్ భాస్కర్ రావు చేతుల మీదుగా 500 కుటుంబాలకు ప్రత్యేక కిట్లను అందించడం జరిగింది.

12 కిలోల బరువు, రూ. 3 వేలు విలువైన ఒక్కో కిట్ లో చీరలు, పంచెలు, బెడ్ షీట్, టవల్, బియ్యం, పప్పు, చక్కెర, ఉల్లిపాయలు, వంటనూనె, పసుపు, చింతపండు, మిర్చి పౌడర్ తదితర వస్తువులు ఉన్నట్లు జోనల్ హెడ్, ఎస్ఎల్బీసీ కన్వీనర్ సీవీఎన్ భాస్కర్ తెలిపారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు




సహాయ సహకారాలు అందిం చడంలో తమ బ్యాంకు ముందుంటుందని.. ఆహార పంపిణీ, పాఠశాలల నవీకరణ తదితర సహాయ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వివరించారు. కార్యక్రమంలో డిప్యూటీ జోనల్ హెడ్ ఎ.శారదామూర్తి, రీజనల్ హెడ్ ఎం.శ్రీధర్, డిప్యూటీ రీజనల్ హెడ్స్ హరీష్, ఐఎస్ఎస్ మూర్తి, బ్యాంకు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# టీడీపీ ఆఫీసుపై దాడి కేసులో కొనసాగుతున్న అరెస్టులు!

**అమరావతి, మహానాడు:** తెలుగుదేశం పార్టీ(టీడీపీ) కార్యాలయంపై దాడి కేసులో నిందితుల అరెస్టులు కొనసాగుతున్నాయి. ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి అనుచరుడు రబ్బాని పోలీసులు అరెస్టు చేశారు. చంద్రబాబు నివాసంపై దాడి కేసులో వైసీపీ నేత జోగి రమేష్ అనుచరులు కుంచం జయరాం, కొండేపి వెంకట కోటేశ్వరరావును అరెస్టు చేశారు.

# వైద్య సిబ్బంది సైనికుల్లా పనిచేయాలి

- వరద ప్రభావిత ప్రాంతాల్లో వైద్య ఆరోగ్య శాఖ పెద్ద యజ్ఞాన్నే చేపట్టింది
- 190 ఉచిత వైద్య శిబిరాల్ని ఏర్పాటు చేశాం
- వెయ్యికి పైగా సిబ్బంది క్షేత్ర స్థాయిలో పనిచేస్తున్నారు
- లక్ష మందికి పైగా మెడికల్ క్యాంపుల్లో వైద్య సేవల్ని పొందారు
- ఇంటింటికీ అత్యవసర మెడికల్ కిట్లు అందజేశాం
- వరద ప్రభావిత ప్రాంతాల్లో వైద్య సేవలందించడంలో వైద్య ఆరోగ్య శాఖ ముందుంది
- ముఖ్యమంత్రి చంద్రబాబు దిశానిర్దేశంతోనే తాము నిరంతరమూ పనిచేస్తున్నాం
- వైద్య సిబ్బంది శిక్షణా కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్
- వరద ప్రభావిత ప్రాంతాల్లో ఈనెల 11 నుండి దోమల లార్వాల నిర్మూలనా కార్యక్రమం






**విజయవాడ,మహానాడు:** వరద ప్రభావిత ప్రాంతాల్లో సేవలందించేందుకు వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది సైనికుల్లా పనిచేయాలని ఆ శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పిలుపునిచ్చారు. 190 ఉచిత వైద్య శిబిరాల్ని ఏర్పాటు చేశామని, లక్ష మందికి పైగా బాధితులు ఈ శిబిరాల్ని సందర్శించారన్నారు. వెయ్యి మందికి పైగా వైద్య సిబ్బంది క్షేత్ర స్థాయిలో పనిచేస్తున్నారన్నారు.

సోమవారం నాడు తుమ్మలపల్లి కళా క్షేత్రంలో మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్లు, సూపర్‌వైజర్లు, సబ్ యూనిట్ ఆఫీసర్లకు నిర్వహించిన శిక్షణా శిబిరంలో మంత్రి మాట్లాడారు. వారం రోజులకు పైగా నీట మునిగిన ప్రాంతాల్లో దోమల లార్వాలు పెరిగి మలేరియా వంటి వ్యాధులు ప్రబలే అవకాశమున్నందున ఆరోగ్య శాఖ శిబ్బంది లార్వాల నిర్మూలనా కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొనాలన్నారు.

గుంటూరు, కృష్ణా, నెల్లూరు, ఎన్టీఆర్, కాకినాడ, పల్నాడు జిల్లాల నుండి వైద్య సిబ్బంది వరద ప్రభావిత ప్రాంతాల్లో దోమల లార్వాల నిర్మూలనా కార్యక్రమంలో పాల్గొనడం అభినందనీయమన్నారు. వారం రోజుల పాటు అంకిత భావంతో పనిచేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. వరద పీడిత ప్రాంతాల్లో నాలుగు రోజుల పాటు ఇంటింటి సర్వే చేసేందుకు ఇప్పటికే 150 బృందాలు రంగంలోకి దిగాయన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో వైద్య ఆరోగ్య శాఖ పెద్ద యజ్ఞాన్నే చేపట్టిందన్నారు.

వరదలు ప్రారంభమైనాటి నుండి వైద్య ఆరోగ్య శాఖకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దిశానిర్దేశం చేస్తూ వస్తున్నారని, ఆ స్ఫూర్తితోనే మంత్రులుగా తాము కూడా నిరంతరమూ పనిచేస్తున్నామన్నారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన వార్ రూంలో సిఎం చంద్రబాబు రేయింబవళ్లూ అక్కడే ఉంటూ వరద ప్రభావిత ప్రాంతాలపై సమీక్షిస్తున్నారన్నారు. వార్డుకో ఐఎఎస్ ఆఫీసర్‌ను నియమించడంతో పాటు మంత్రులు కూడా నిరంతరమూ పర్యటిస్తూ బాధితులకు అండగా నిలుస్తారన్నారు.

వరద బాధితులకు కూటమి ప్రభుత్వం పూర్తి భరోసా ఇచ్చేలా పనిచేస్తోందన్నారు . వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాల్లో దాదాపు 5003 మంది జ్వరాలకు చికిత్స పొందారన్నారు. నీటి నిల్వలుండం వల్ల దోమల లార్వాలు పెరిగే అవకాశముందని, లార్వాల నిర్మూలనకు స్పెషల్ డ్రైవ్ ను చేపట్టామన్నారు.

వరద బాధిత ప్రాంతాల్లో దోమల లార్వాలు వృద్ధి చెందకుండా ఉండేందుకు ముందస్తు చర్యల్ని చేపట్టమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్టీఆర్ కలెక్టరేట్లో ఉంటూ పరిస్థితిని సమీక్షిస్తున్నారని, ఉద్యోగులుగా మనవంతు బాధ్యతను నిర్వర్తిస్తూ బాధితులకు వైద్య సేవలందించాలన్నారు. దోమల లార్వాల నివారణా కార్యక్రమాన్ని సీరియస్‌గా తీసుకుని అన్ని ప్రాంతాల్నీ కవర్ చేయాలన్నారు.

ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ సి.హరికిరణ్, మునిసిపల్ కమీషనర్ ధ్యానచంద్ర, సెకండరీ హెల్త్ డైరెక్టర్ డాక్టర్ ఎ.సిరి, ప్రజారోగ్య కుటుంబ సంక్షేమ డైరెక్టర్ డాక్టర్ పద్మావతి, డిసీజ్ కంట్రోల్ ప్రోగ్రాం అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ సుబ్రహ్మణ్యేశ్వరి, సెకండరీ హెల్త్ జాయింట్ కమీషనర్ టి.రమేష్ కిషోర్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.




# సొసైటీలలో లేకున్నా ఇళ్ల స్థలాలు

- అర్హులైన జర్నలిస్టులకు తప్పక న్యాయం జరుగుతుంది
- స్పష్టం చేసిన మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి

**హైదరాబాద్,మహానాడు:** ప్రభుత్వ నిబంధన మేరకు సొసైటీలతో సంబంధం లేకుండా అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇళ్లస్థలం అందుతుందని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కే.శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. టీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శిగా నియామకమైన కలుకూరి రాములు పదవి బాధ్యతల స్వీకారోత్సవ కార్యక్రమాన్ని బషీర్‌బాగ్‌లోని యూనియన్ కార్యాలయంలో సోమవారం నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి నూతనంగా బాధ్యతలు చేపట్టిన రాములును అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 ఏళ్ల గోస ముఖ్యమంత్రి చేతుల మీదుగా జవహార్ లాల్ నెహ్రూ సొసైటీకి స్థలం అప్పగింత పత్రాలతో తీరిందన్నారు.

ఇతర జర్నలిస్టులు ఎలాంటి అనుమానాలు అపోహలకు గురికావద్దని ఈ సందర్భంగా ఆయన కోరారు. కొందరు జర్నలిస్టులు తాము ఎలాంటి హౌసింగ్ సొసైటీలలో సభ్యులుగా లేమని తమ పరిస్థితి ఏంటని ఆందోళన చెందుతున్న విషయం తన దృష్టికి వచ్చిందని చెప్పారు. నిబంధనల మేరకు వర్కింగ్ జర్నలిస్టుగా పనిచేస్తున్న ప్రతి ఒక్కరికి అక్రిడికేషన్ లతో సంబంధం లేకుండా, సొసైటీలతో సంబంధం లేకుండా దరఖాస్తులు ప్రభుత్వం స్వీకరిస్తుందని స్పష్టం చేశారు.

జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో యూనియన్ కీలక పాత్ర పోషిస్తుందని ఆయన తెలిపారు. గతంలో జర్నలిస్టులకు జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, గోపనపల్లిలలో ఇళ్ల స్థలాలు వచ్చాయన్న, అక్రిడేషన్ల సౌకర్యం వచ్చిందంటే అది కేవలం యూనియన్ చేసిన పోరాటాలె అని, ఇందుకు దేశోద్ధారక భవన్ వేదిక అని గతంలో చేసిన పోరాటాలను ఆయన గుర్తు చేసు కున్నారు. ప్రతి జర్నలిస్టు వృత్తి ధర్మాన్ని పెంపొందించుకుంటూ సమాజంలో తమకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ మాట్లాడుతూ.. సంఘాన్ని మరింత పటిష్టం చేయాలన్న దృక్ప థంతోనే ఎలక్ట్రానిక్ మీడియా విభాగానికి చెందిన రాములును ఉప ప్రధాన కార్యదర్శిగా నియమించినట్లు తెలిపారు.

రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులను ఏకం చేసి త్వరలోనే ప్రత్యేకంగా ఎలక్ట్రానిక్ మీడియా సదస్సును నిర్వహిస్తామని తెలిపారు. సంఘంలో మహిళా జర్నలిస్టుల ప్రాధాన్యతను పెంపొందించేందుకు మహిళా విభా గాన్ని పటిష్టం చేసేందుకు ప్రత్యేక విభాగం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి నిష్పక్షపాతంగా పోరాటాలు చేసేది తమ యూనియన్ నేనని ఆయన అన్నారు.

హెచ్ యు జె అధ్యక్షులు శివ శంకర్ అధ్యక్షతన



జరిగిన ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి రాంనారా యణ, స్టీరింగ్ కమిటీ సభ్యులు మాజిద్, రాష్ట్ర కోశాధికారి మోతే వెంకట్ రెడ్డి, కార్యదర్శి యాదగిరి, జవహర్ లాల్ నెహ్రూ జర్నలిస్టు హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు కిరణ్ కుమార్, చిన్న పత్రికల సంఘం అధ్యక్షులు యూసుఫ్ బాబు, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి రవి కాంత్ రెడ్డి, హెచ్ యుజె ప్రధాన కార్యదర్శి షౌకత్, యూనియన్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాల రాజు, తెలంగాణ ఫోటో జర్నలిస్టు అసోసియేషన్ జనరల్ సెక్రటరీ కె.ఎన్. హరి, వీడియో జర్నలిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్ష,కార్యదర్శులు నాగరాజు గౌడ్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# బుడమేరు పరివాహక ప్రాంతాల్లో రెడ్ అలెర్ట్!

- ప్రజలు సురక్షిత ప్రదేశాలకు తరలి రావాలి
- విజయవాడ కమిషనర్ ధ్యాన చంద్ర ఆదేశాలు



**విజయవాడ, మహానాడు:**
బుడమేరు పరివాహక ప్రాంతాల్లోని లోతట్టు ప్రదేశాలలో నివసిస్తున్న ప్రజలు వరద ముంపు ఉండటం వలన వెంటనే సురక్షిత ప్రదేశాలకు తరలిరావాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర సోమవారం ఉదయం ఆదేశాలు జారీ చేశారు.

ఈ ప్రాంతాల్లో నిరంతరాయంగా భారీ వర్షాలు కురుస్తుండటంతో, భారీ వర్షపాతం అంచనా వేసినందున, బుడమేరు వాగుకి ఎప్పుడైనా ఆకస్మిక వరదలు వచ్చే అవకాశం ఉందని ఆయన హెచ్చరించారు.

ఇరిగేషన్ శాఖ వారి సూచనల ప్రకారం విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న బుడమేరు పరివాహక ప్రాంతాలైన గుణదల, సింగ్‌నగర్, పరిసర ప్రాంతాలు వరద ముంపునకు గురయ్యే అవకాశం ఉన్నందున అక్కడ నివసి స్తున్న ప్రజలందరూ వెంటనే సురక్షిత మైన ప్రదేశాలకి తరలి రావాలి అని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యాన చంద్ర ఆదేశించారు.



జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 10, సెప్టెంబర్ 2024



### ఎమ్మెల్యేల అనర్హత పిటీషన్‌పై
## హైకోర్టు తీర్పు కాంగ్రెస్‌కు చెంపపెట్టు

- బిఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి

**నల్గొండ,మహానాడు:**
ఎమ్మెల్యేల అనర్హత పిటీషన్‌పై తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతి స్తున్నాం. ఎమ్మెల్యేల అనర్హత అప్లికేషన్లపై హైకోర్టు ఇచ్చిన తీర్పు కాంగ్రెస్ పార్టీ అప్రజాస్వామ్య విధానాలకు చెంప పెట్టు. తెలంగాణ హైకోర్టు తీర్పుతో పార్టీ మారిన ఎమ్మెల్యేలు అనర్హతకు గురికావడం తథ్యం. రేవంత్ రెడ్డి ,ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రశ్నించే మరొక అవకాశం ఉప ఎన్నికల రూపంలో ప్రజలకు వస్తుంది.

### తెలంగాణ ఉద్యమ జర్నలిస్టులకు
## ఇండ్ల స్థలాలివ్వండి!

- తెలంగాణ ఉద్యమ జర్నలిస్టుల వేదిక

**హైదరాబాద్,మహానాడు:**
తెలంగాణ రాష్ట్ర సాధనలో క్రియాశీల పాత్ర పోషించిన తెలంగాణ ఉద్యమ జర్నలిస్టులకు ప్రభుత్వం వెంటనే ఇండ్ల స్థలాలను ఇవ్వాలని "తెలంగాణ ఉద్యమ జర్నలిస్టుల వేదిక రాష్ట్ర కన్వీనర్ భారత సుదర్శన్ సీఎం రేవంత్ రెడ్డిని కోరారు. తెలంగాణ ఉద్యమ జర్నలిస్టుల పోరాటాలు, త్యాగాల వల్లనే స్వరాష్ట్ర ఏర్పాటు సాకారమైందని, స్థబ్ధంగా ఉన్న తెలంగాణ ఉద్యమాన్ని ఉధృతం చేయడంలో "తెలంగాణ జర్నలిస్టులు" పోషించిన పాత్ర అసమాన్యమైనదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు ఇస్తామని ప్రకటించడాన్ని ఆహ్వానిస్తున్నామన్నారు. తెలంగాణ ఉద్యమ జర్నలిస్టులకు అధిక ప్రాధాన్యతనిస్తూ ఇండ్లస్థలాల ప్రక్రియను వెంటనే చేపట్టాలని 'తెలంగాణ ఉద్యమ జర్నలిస్టుల వేదిక' కన్వీనర్ భారత సుదర్శన్ అన్నారు.

## సహాయక చర్యల్లో బాధ్యతారాహిత్యం

- వీఆర్వో విజయలక్ష్మికి షోకాజు నోటీసు

**ఎన్టీఆర్ జిల్లా,మహానాడు:**
వరద ప్రభావిత ప్రాంతాల్లో చేపడుతున్న సహాయక చర్యల్లో నిర్లక్ష్యం, బాధ్యతా రాహిత్యంతో వ్యవహరించినట్లు ఫిర్యాదు నేపథ్యంలో 259వ వార్డు సచివాలయం వీఆర్వో విజయలక్ష్మికి షోకాజు నోటీసు ఇచ్చినట్లు జిల్లా కలెక్టర్ డా. జి.సృజన సోమవారం తెలిపారు. అజిత్ సింగ్ నగర్, షాది ఖానా రోడ్ ప్రాంతంలో ఓ వ్యక్తిపై చేయిచేసుకున్నట్లు ఆరోపణలు నేపథ్యంలో షోకాజ్ నోటీసు ఇచ్చినట్లు తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం వరద ప్రభావిత ప్రాంతాల్లో ఒకవైపు వరదను నియంత్రించే చర్యలతో పాటు మరోవైపు బాధితులకు సహాయ సహకారాలు అందించడంపై ప్రతిష్టాత్మకంగా దృష్టి సారించినందున బాధ్యతగా వ్యవహరించాల్సిన వారు నిర్లక్ష్యం వహించినా, బాధ్యతారాహిత్యంతో వ్యవహరించినా చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. ప్రజలకు ఆపన్నహస్తం అందించడంలో ప్రతి ఒక్కరూ చిత్తశుద్ధితో, నిబద్ధతతో పనిచేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ సృజన సూచించారు.

## యువకుడి మృతి పట్ల లక్ష్మి దిగ్భ్రాంతి

**దర్శి, మహానాడు:**
ముండ్లమూరు మండలం, భీమవరం గ్రామంలో ఈదర వాగులో ఈతకు వెళ్లిన ముగ్గురు యువకుల్లో ఒకరు మృతి చెందడం చాలా బాధ కలిగిస్తోందని దర్శి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ఆవేదన



వ్యక్తం చేశారు. ఇటువంటి సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీస్ యంత్రాంగం, పంచాయతీ సెక్రటరీ లు గ్రామాల్లో చైతన్యం కలిగించాలని ఆమె కోరారు. యువకులు కూడా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. బాధిత కోయ బ్రహ్మం కుటుంబ సభ్యులకు లక్ష్మి సంతాపాన్ని వ్యక్తం చేశారు.

### మంత్రి అనగాని ఓఎస్డీగా
## రిటైర్డ్ ఐఎఎస్ బి.సుబ్బారావు

**అమరావతి,మహానాడు:**
రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ ఓఎస్డీగా రిటైర్డ్ ఐఎఎస్ బి.సుబ్బారావు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇటీవలే బాపట్ల జిల్లా జాయింట్ కలెక్టర్, అడిషనల్ డిస్ట్రిక్ట్ మేజిస్ట్రేట్ హోదాలో ఉద్యోగ విరమణ తీసుకున్నారు. పశ్చిమ గోదావరి జిల్లా వీరవాసరం మండలం నౌడూరు గ్రామానికి చెందిన సుబ్బారావు ఎంకామ్, ఎంఫిల్ చేశారు. డిప్యూటీ తహసీల్దారుగా ఉద్యోగ ప్రయాణం ప్రారంభించిన సుబ్బారావు తహశీల్దార్, ఆర్డీవో, జిల్లా రెవిన్యూ అధికారి, జాయింట్ కలెక్టర్‌గా రెవిన్యూ అంశాల్లో అపార అనుభవాన్ని గడించారు.



గతంలో చిన్న పొదుపు మొత్తాలు డిప్యూటీ డైరెక్టర్ గా, ఈ సేవా ఓఎస్డీగా, జిల్లా పర్యాటక అధికారిగా, ఫారెస్ట్ సెటిల్మెంట్ ఆఫీసర్‌గా, ఏపీ ఐఐసి ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ గా, విశాఖ పట్నం పోర్ట్ ట్రస్ట్ ఎస్టేట్ ఆఫీసర్ గా, గుంటూరు, క్రిష్టా జిల్లాలకు జడ్పీ సీఈవో గా కూడా పని చేశారు. ఉద్యోగ నిర్వహణలో చేసిన సేవలకు గాను అనేక మార్లు గవర్నర్, ముఖ్యమంత్రి నుండి ప్రశంసాపత్రాలను కూడా సుబ్బారావు అందుకున్నారు.

## ఎమ్మెల్యే బోనెలకు బాధితుల కోసం విరాళాలు

**సీతానగరం,మహానాడు:**
కాసాపేట గ్రామానికి చెందిన మాజీ జడ్పిటిసి, టీడీపినేత తెంటు వెంకటప్పల నాయుడు తుఫాన్ బాధితుల కోసం 25 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్రకు అందజేశారు. నియోజకవర్గంలోని టిడిపి బిజెపి



జనసేన నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున విరాళాలు అందజేయాలని ఎమ్మెల్యే విజయ్ చంద్ర విజ్ఞప్తి చేశారు.

### 54, 55,56 డివిజన్‌లో
## పర్యటించిన మంత్రి సవిత

**విజయవాడ,మహానాడు:**
పంజా సెంటర్ మహబూబ్ సుభానీ స్ట్రీట్, గుల్లాం అబ్బాస్ స్ట్రీట్ , వించిపేటలో వరద బాధితులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఇస్లాం





పేట సెంటర్ లో పారిశుద్ధ్య పనులు పరిశీలించి అనంతరం,వించిపేట ఉర్దూ ప్రాథమిక పాఠశాలను పరిశీలించిన మంత్రి సవిత. పాఠశాల శుభ్రం చేసి తరగతులు ప్రారంభించడం పై విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

వరద సాయం, వైద్య శిబిరాల నిర్వహణ,మంచి నీటి సరఫరా , తక్కువ ధరకే కూరగాయలు విక్రయం, ఫైర్ ఇంజిన్లతో ఇళ్లు, వీధులు శుభ్రం చేయడంపై బాధితులు సంతృప్తి చేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఫతావుల్లా అహ్మద్, షేక్ ఆషాతో తదితరులు పాల్గొన్నారు.




పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వర్మ ముంపునకు గురైన గ్రామాల్లో పర్యటించారు. పిఠాపురం మండలం కోలంక, నవఖండ్రవాడ, గోకివాడ, జములపల్లి, మాధాపురం గొల్లప్రోలు మండలం కొడవలి, చిన్న జగ్గంపేట, చెందుర్తి , తాటిపర్తి, ఎ.పి.మల్లవరం, ఎ.కె.మల్లవరం, చేబ్రోలు, యు.కొత్తపల్లి మండలం యండపల్లి, కొండెవరం, కొత్తపల్లి, నాగులాపల్లి, రమణక్కపేట, గొల్లప్రోలు టౌన్ ప్రాంతాలు ముంపుకు గురైనవని తెలిపారు.



## ఎమ్మెల్యే కామినేనికి తృటిలో తప్పిన ప్రమాదం

**కైకలూరు, మహానాడు:** ఎమ్మెల్యే కామినేనికి తృటిలో ప్రమాదం తప్పింది. ఏలూరు జిల్లా కైకలూరు మండలం, పందిరిపల్లి గూడెం వద్ద కామినేని శ్రీనివాస్ వాహనం కొల్లేరులోకి వెళ్ళిపోయింది. అయితే, అధికారులు, నాయకుల అప్రమత్తతో ప్రమాదం తప్పింది.




లలితా జ్యువెలరీ మార్ట్ లిమిటెడ్ అధినేత ఎం.కిరణ్ కుమార్ వరద బాధితుల కోసం రూ.కోటి విరాళం అందించారు. సీఎం చంద్రబాబు నాయుడుని విజయవాడ కలెక్టరేట్‌లో సోమవారం కలిసి ఈ చెక్కు అందించారు.
ఈ సందర్భంగా కిరణ్ కుమార్‌ని సీఎం చంద్రబాబు అభినందించారు.






## బీజేపీ కార్యాలయంలో వారధి

**విజయవాడ, మహానాడు:**
రాష్ట్రంలోని ప్రజా సమస్యలపై భారతీయ జనతా పార్టీ(బీజేపీ) ప్రతిష్మాత్మకంగా చేపట్టిన వారధి కార్యక్రమం సోమవారం విజయవాడ రాష్ట్ర పార్టీ కార్యాలయంలో జరిగింది. పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యుడు సోము వీర్రాజు, రాష్ట్ర కార్యదర్శిలు ముని సుబ్రహ్మణ్యం, బాలకృష్ణ యాదవ్, వారధి రాష్ట్ర కో ఆర్డినేటర్ కిలారు దిలీప్ పాల్గొన్నారు. తదనంతరం వారధి కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ కి, 2014 సంవత్సరంలో సత్యవేడు మండలంలో ఏడు కోట్లతో నిర్మించిన ప్రభుత్వ హాస్పిటల్ అప్ గ్రేడ్ కొరకు, సిబ్బంది నియామక పరిష్కారానికి వారి దృష్టికి తీసుకువెళ్ళారు.



సత్తెనపల్లి పట్టణం అంబేద్కర్ రోడ్డులో గల షాలోమ్ చర్చ్‌లో సమైక్య కాపరుల సహవాసంలో ముఖ్య అతిథిగా సత్తెనపల్లి నియోజకవర్గ శాసన సభ్యుడు కన్నా లక్ష్మి నారాయణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో వివిధ హోదాల్లో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జనం గుండె చప్పుడు
మహానాడు
7
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ మంగళవారం 10, సెప్టెంబర్ 2024

# కర్మ ఎవరినీ వదిలిపెట్టదు

**● బుడమేరు నుండి ఓ చిన్ని పాఠం**

"బుడమేరు" ఇది నది కాదు చిన్న ఏరు. దీనికి బెజవాడ దుఃఖదాయిని అని మరో పేరు కూడా.

మైలవరం కొండల్లో పుట్టి బెజవాడ మీదుగా కొల్లేరు లో కలిసే ఏరు. ఏరు పుట్టిన చోటుకి బెజవాడకి మధ్య దూరం కేవలం నలభై కిలోమీటర్లు కంటే తక్కువే ఉంటుంది.

మరి ఇంత చిన్న ఏరు, ఇంత తక్కువ దూరం మాత్రమే ప్రయాణించే ఏరు బెజవాడని ఎలా బెంబేలు ఎత్తించింది.

ఎలా అంటే పాలకులు మరియు ప్రజలు నిర్లక్ష్యం.

ఏరు ప్రయాణిస్తున్న దారిని వీళ్ళు సంవత్సరాల తరబడి పూడికలు తియ్యకుండా, అవకాశం ఉన్న దగ్గర కబ్జాలు చేసి, తాను కలవవలిసిన కొల్లేరును కొల్లగొట్టేసి తన దారిని మూసేస్తే, సమయం చూసి మూడు లక్షల మందికి దారి లేకుండా మూసేసింది. దీని ద్వారా మనం అర్థం చేసుకోవాల్సింది ఏమిటంటే, చెరువు...ఏరు....నది...ఏదైనా సరే వాటికి ఇవ్వవలసిన గౌరవం ఇస్తే మనం ఈ భూమి మీద మర్యాదగా బ్రతకగలుగుతాం. లేదంటే, వరదలు రూపంలో మనకి నరకం చూపిస్తాయి.

వరదలు వచ్చినప్పుడు వీధి లో ఉండే పేదవాడైనా, విల్లా లో ఉండే ధనవంతుడైనా ఒకటే. ఆహార పొట్లాలు కోసం ఆక్రోశించాలి, మంచి నీళ్ళు కోసం పోటీ పడాలి. ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బ్రతకాలి.



కరెంట్ ఉండదు, ఫోన్‌లు పనిచెయ్యవు, కార్లు ఉన్నా ఉపయోగం ఉండదు, చివరికి బ్రతకలన్నా, చావాలన్నా కూడా భయపడే పరిస్థితి.

అందుకే ఇకనైనా మేలుకోండి. లేదంటే ఈ వరదలు ఈ భూమి మీద మనకి స్థానం లేకుండా చేస్తాయి.

ప్రకృతి ప్రకోపిస్తే పరిస్థితులు ఎంత దారుణంగా ఉంటాయో చూస్తున్నాం.

మనిషి మారాలి. మన కోసం కాకపోయినా మన తరువాత తరాలు కోసమైనా ప్రకృతిని ప్రకృతి లాగే కాపాడుకోవాలి.... ఎందుకంటే కర్మ ఎవరినీ వదిలిపెట్టదు. ఏదో ఒక రూపంలో తిరిగి ఇచ్చేస్తుంది.

# నాలుగువారాల్లో చర్యలు తీసుకోండి

**● లేకపోతే మేమే సుమోటోగా విచారణ చేస్తాం**
**● పార్టీ మారిన ఎమ్మెల్యేలకు హైకోర్టు షాక్**
**● తెలంగాణ స్పీకర్ కార్యాలయానికి హైకోర్టు ఆదేశం**

హైదరాబాద్,మహానాడు:

పార్టీ మారి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలకు తెలంగాణ హైకోర్టు షాక్ ఇచ్చే తీర్పునిచ్చింది. సదరు ఎమ్మెల్యేలపై



నాలుగు వారాల్లోగా నిర్ణయం తీసుకోవాలని స్పీకర్ కార్యాలయ కార్యదర్శిని హైకోర్టు ధర్మాసనం ఆదేశించింది.

తాము చెప్పినట్లుగా నాలుగు వారాల్లోగా నిర్ణయం తీసుకోకపోతే.. సుమోటోగా కేసు స్వీకరించి మళ్లీ విచారణ ప్రారంభిస్తామని హైకోర్టు స్పష్టం చేసింది. దానం నాగేందర్, తెల్లం వెంకట్రావు, కడియం శ్రీహరి పై అనర్హత వేటు వేయాలని కోరుతూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, కేపీ వివేకానందగౌడ్ తో పాటు.. బీజేపీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డిలు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. సుప్రీంకోర్టు



తీర్పుతో పాటు పలు రాష్ట్రాల్లోని న్యాయస్థానాల తీర్పులను, ఫిరాయింపు చట్టం నిబంధనలను కోర్టు దృష్టి తీసుకెళ్లారు.

కాగా టీఆర్ఎస్ నుంచి గెలిచిన.. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, గద్వాల్ ఎమ్మెల్యే, బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, జగిత్యాల ఎమ్మెల్యే ఎం సంజయ్ కుమార్, బాన్సువాడ ఎమ్మెల్యేపోచారం శ్రీనివాస్ రెడ్డి , భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కాంగ్రెస్‌లో చేరిన విషయం తెలిసిందే.

## పతకాలతో దేశం గర్విస్తున్నది..


29 పతకాలతో దేశం గర్వించేలా చేశారు

ప్యారిస్ పారా ఒలింపిక్స్ లో అద్భుత విజయాలు
ఇరవై తొమ్మిది పతకాలు ఒడిసి పట్టిన భారత్
అంగవైకల్యాలని ఛేదించి
త్రివర్ణం విశ్వ వీధిలో రెప రెపలాడించారు..

వైకల్యాలు లెక్కచేయకుండా
బలహీనతలను ప్రక్కకు నెట్టి
అవయవ లోపాన్ని కనపడకుండా
ఆత్మవిశ్వాసముతో విజయాలందిచారు

బంగారు కొండలు మన భారతీయులు
సాధించారు అద్భుత గెలుపు
ఏడు బంగారు పతకాలతో వన్నెతెచ్చి
ప్రపంచంలో మేటి క్రీడాకారులుగా నిలిచారు..

వెండి వీరుల విజయ గాధలు
విన్నంతనే ఒళ్ళు పులకిస్తుంది
తొమ్మిది పతకాలతో పరవశించిపోయారు
పవిత్ర భూమికి క్రీడ సేవలందించారు..

కాంస్య పతకాలను సాధించిన ధీరులు
పదమూడు పతకాలతో గెలుపొంది
కనీ వినీ ఎరుగని విజయం సాధించి
అథ్లెట్లు అద్భుత ప్రదర్శనలు ఇచ్చారు..

గతము కంటే భిన్నంగా జయం సాధించి
ఆశలన్నీ మోసుకెళ్లి పతకాలు తెచ్చారు
దృఢ సంకల్పమే ఆయుధంగా
ప్రతి క్రీడలోను విశ్వవిజేతగా నిలిచారు..

తాము ఎవరికీ తీసిపోమంటూ
విశ్వ క్రీడా వేదిక ఘనంగా ముగించారు
జాతీయ పతాక సాక్షిగా చిద్విలాసం చేస్తూ
విజయ గర్వముతో భారత్ వస్తున్నారు...

ఆటేదైన అదిరిపోయే గెలుపు
జాతీయ గీతానికి ఆనంద పరవశం
మెడలో పతాక అలంకారం అపురూప ఘట్టం
జాతి మొత్తం పులకించిపోయే సమయం....

ఆత్మవిశ్వాసమే ఆయుధంగా కదిలినారు
క్రీడారంగములో కీర్తి ప్రతిష్టలు తెచ్చారు
ఒక్కొక్కరూ ఒక యోధునిలా పోరాడి
పతకాలెన్నో మరుపురాని మెరుపులా పట్టారు..

స్వాగతం పలుకుతుంది యావత్ దేశం
మీరు సాధించిన విజయాలకు సలాం చేస్తూ
జాతి గర్వించేలా సత్కరించాలి
ప్రతి క్రీడాకారుడి స్వర్ణ యుగం రావాలి..

- కొప్పుల ప్రసాద్, నంద్యాల
9885066235


## చంద్రబోస్, కొమురమ్మ, మొగిలయ్యకు
# పొన్నం సత్తయ్య గౌడ్ మెమోరియల్ అవార్డు

**● ఈనెల 13 న రవీంద్ర భారతి వేదికగా సాయంత్రం 6 గంటలకు అట్టహాసంగా అవార్డుల ప్రదానోత్సవం**

హైదరాబాద్,మహానాడు:

రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తండ్రి పొన్నం సత్తయ్య గౌడ్ జ్ఞాపకార్థం వారి సోదరులు కుటుంబ సభ్యులు ప్రతి సంవత్సరం రచయితలకు, కళాకారులకు అందించే పొన్నం సత్తయ్య గౌడ్ మెమోరియల్ అవార్డు – 2024 సంవత్సరానికి గాను, ప్రముఖ రచయిత కళాకారులను ఎంపిక చేయడానికి జ్యూరీ కమిటీ సమావేశం అయింది.

జ్యూరీ కమిటీ కన్వీనర్ పొన్నం రవిచంద్ర అధ్యక్షతన జరిగిన సమావేశంలో కమిటీ సభ్యులు సీనియర్ పాత్రికేయులు, మాజీ కేంద్ర సమాచార శాఖ కమిషనర్ మాడ భూషి శ్రీధర్ ,ప్రముఖ సీనియర్ జర్నలిస్టు దిలీప్ రెడ్డి , తెలంగాణ రాష్ట్ర భాష సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ ,


రచయిత్రి ఐనంపూడి శ్రీ లక్ష్మి సమావేశంలో పాల్గొన్నారు..

ఫైనల్‌గా రచయితల విభాగంలో ప్రముఖ సినీ గేయ రచయిత, ఆస్కార్ అవార్డు గ్రహీత చంద్రబోస్, కళాకారుల విభాగంలో బలగం ఫేం కొమురమ్మ మొగిలయ్య ను అవార్డు గ్రహీతలుగా ఎంపిక చేశారు.

ఎంపిక చేసిన పేర్లతో కూడిన పత్రాన్ని కమిటీ సభ్యులు మంత్రి పొన్నం ప్రభాకర్‌కి అంద జేశారు. అవార్డు గ్రహీతలకు ఒక్కొకరికి 51 వేల రూపాయల నగదు, మెమోంటోతో సత్కరించబడుతుందని కమిటీ కన్వీనర్ పొన్నం రవిచంద్ర తెలిపారు.

## మీ నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ
# సహాయక కార్యక్రమాల్లో ముందుకెళ్తాం..

**● కృష్ణలంకలో పర్యటించిన మంత్రి కొలుసు పార్థసారథి**

విజయవాడ,మహానాడు:

మాకేం కాదు.. ప్రస్తుతం మమ్మల్ని బాగా చూసుకునే ముఖ్యమంత్రి, మంత్రులు ఉన్నారు.. అంటూ మేము ఎక్కడికి వెళ్లినా ప్రజలు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.. ఆ విశ్వాసమే, ఆ నమ్మకమే సహాయక చర్యలను మరింత ముమ్మరంగా చేపట్టేందుకు మమ్మల్ని ముందుకు తీసుకెళ్తోంది అని గృహ నిర్మాణంబీ సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు.

మంత్రి సోమవారం విజయవాడ, కృష్ణలంకలోని 21వార్డు ఆర్చ్ వీధి వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి.. బాధితులను పరామర్శించారు. ప్రభుత్వం నుంచి అందుతున్న సహాయ చర్యలను బాధితులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న సహాయంపై ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారథి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం భారీ వర్షాలు, వరదల వల్ల నష్టపోయిన ప్రతి ఒక్కరికి సహాయం అందించాలనే కృత నిశ్చయంతో ఉందని.. ఈ రోజు నుంచి నష్ట అంచనాలను రూపొందించేందుకు క్షేత్రస్థాయిలో ప్రత్యేక బృందాలు పనిచేస్తున్నాయని తెలిపారు.

ఈ నివేదిక ప్రకారం ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా ప్రభుత్వం చూస్తుందని.. ఎవరూ అధైర్య పడాల్సిన అవసరం లేదని భరోసా కల్పించారు. ఇళ్లకు, వ్యాపార వాణిజ్య కార్యకలాపాలకు వాటిల్లిన నష్టాలను ప్రత్యేక యాప్ లో నమోదు చేసి, సహాయం అందించడం జరుగుతుందని తెలిపారు. మీరు



ప్రభుత్వంపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు అహర్నిశలు కృషిచేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ప్రజలు కూడా ప్రభుత్వ సూచనలను తూచా తప్పకుండా పాటించాలని.. అంటు రోగాలు వ్యాపించకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రభుత్వం అప్రమత్తం చేస్తున్నందున ఆ సూచనలను పాటించాలని కోరారు.

ఓ గొప్ప యజ్ఞంలా సహాయ కార్యక్రమాలు జరుగుతున్నాయని వదంతులను నమ్మవద్దని ఈ సందర్భంగా మంత్రి కోరారు. ప్రతి చిన్న విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం సీరియస్ గా తీసుకుంటోందని.. ఎన్ని విధాలుగా సహాయపడాలో అన్ని విధాలా సహాయ సహకారాలు అందించడం జరుగుతుందని మంత్రి పార్థసారథి స్పష్టం చేశారు.

# ముంపు బాధితులకు ప్రభుత్వం అండ

**● భవిష్యత్తులో వరదనీరు ఇళ్లలోకి చేరకుండా చర్యలు**
**● సంగారెడ్డి రెవెన్యూ కాలనీ ,శ్రీ చక్ర కాలనీలను సందర్శించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ**
**● వరద నీరు కాలనీలోకి రాకుండా చర్యలు చేసి తీసుకోవాలని నీటిపారుదల శాఖ, మున్సిపల్ శాఖ అధికారులకు ఆదేశం**

సంగారెడ్డి,మహానాడు:

వర్షాల కారణంగా వరద నీరు ఇండ్లలోకి చేరిన సంగారెడ్డి పట్టణంలోని రెవెన్యూ కాలనీ, శ్రీ చక్ర కాలనీలను రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డితో కలిసి సోమవారం ముంపు ప్రాంతాలను పరిశీలించారు.

పట్టణానికి అనుకొని ఉన్న ఎర్రకుంట చంద్రయ్య కుంటలలో వరద కాలువలు పూడుకపోవడం , అధిక వర్షాలు పడడం ఎర్రకుంట తూము చిన్నగా ఉండడం కారణంగా వరద నీరు బయటకు వెళ్లలేక రెవెన్యూ కాలనీ శ్రీ చక్ర కాలనీల లోకి వచ్చింది దీంతో రెండు కాలనీలలో సుమారు 130 ఇండ్లలోకి వరద నీరు వచ్చి చేరింది.

ఈ ప్రాంతాలను మంత్రి , మాజీ ఎమ్మెల్యేలు పరిశీలించారు. భవిష్యత్తులో ఇండ్లలోకి ఇలా వరద నీరు రాకుండా ఉండడం కోసం ఎర్రకుంట చంద్రయ్య కుంటల వరద కాలువలు పూడిక తీయడంతో పాటు తూములు వెడల్పు చేసి ఇలాంటి సంఘటనలు మళ్లీ జరగకుండా చర్యలు చేపట్టాలని నీటిపారుదల శాఖ



మున్సిపల్ శాఖ అధికారులను మంత్రి ఆదేశించారు.

ఈ సందర్భంగా కాలనీల ప్రజలతో మంత్రి మాట్లాడారు ప్రజలు అధైర్య పడద్దని ప్రభుత్వం ముంపు బాధితులకు అండగా ఉంటుందని భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా అవసరమైన అన్ని రకాల చర్యలు చేపట్టనున్నట్లు మంత్రి తెలిపారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ నీటి పారుదల శాఖ అధికారులు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## ఏలేరు పరివాహక ప్రాంత
# ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

**● ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ**
**● అధికారులతో పాటు ఇర్రిపాక ఏలేరు నది తీరాన వాటర్ అవుట్ ఫ్లో ప్రతిక్షణం పరిశీలన**

జగ్గంపేట,మహానాడు:

అధిక వర్షాలతో ఏలేరు నది నిండు కుండ మారడంతో ఏలేరు నదిలో నీటిని విడుదల చేయడం జరిగింది. 8వ తేదీ ఆదివారం అర్ధ రాత్రివరకు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అధికారులతో కలిసి, ఎప్పటికప్పుడు నీటి ఉధృతిని పర్యవేక్షించారు ఇర్రిపాక గ్రామంలోకి నీరు రాకుండా జెసిబి లతో గట్లు



వేయించారు.. తొమ్మిదో తేదీ ఉదయం జగ్గంపేట ఎమ్మార్వో, ఎంపీడీవో, సర్కిల్ ఇన్స్పెక్టర్, సబ్ ఇన్స్పెక్టర్ తో కలిసి అక్కడే ఉండి ఎప్పటికప్పుడు దిగువ ప్రాంతాల పరిస్థితి సమీక్షిస్తున్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ.. నిన్నటి నుండి కిందకు ఏలేరు నది నుండి నీటిని వదలడం జరుగుతుందని 1500 క్యూసెక్కులతో ప్రారంభమైన అవుట్ ఫ్లో 20000 క్యూసెక్కులకు చేరుకునే అవకాశం ఉందని రిజర్వాయర్ ప్రమాదంలో పడే అవకాశం ఉన్నదని చెప్పారు.

మధ్యాహ్నంకి 20వేల క్యూసెక్కుల అవుట్ ఫ్లో నీటిని అధికంగా విడుదల చేయడం జరుగుతుందని, దీనివల్ల ఏలేరు పరివాహక ప్రాంతాల్లో ఉన్న సోమవారం, కృష్ణవరం, ఎస్ తిమ్మాపురం, శృంగారాయుని పాలెం, రాజుపాలెం, రామకృష్ణా



పురం, వీరవరం తదితర గ్రామాల ప్రజలు దిగు ప్రాంతంలో ఉన్న వారందరూ ఖాళీ చేసి సురక్షిత ప్రాంతాలకు చేరుకోవాలని కోరారు.

ఏలేరు రిజర్వాయర్ సామర్థ్యాన్ని మించి ప్రవాహం వస్తుంది కాబట్టి ముందు జాగ్రత్తగా చర్యలు చేపట్టాం. పునరావాస కేంద్రాలను కూడా రెడీ చేస్తున్నామని హైస్కూల్ అని సిద్ధం చేశాం అన్నారు.

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జాగ్రత్తలు తీసుకొని ముందుగానే ముంపు ప్రాంతంలో ఉన్న వారిని. సురక్షిత ప్రాంతాలకు తరలించే ప్రయత్నంలో ఉండా లని అధికారుల ఆదేశించాం అని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ | మంగళవారం 10, సెప్టెంబర్ 2024

## అక్షరం..!

శాశ్వత రూపం కల్పిస్తుంది అక్షరమే..



మనిషి జీవితం అశాశ్వతమైన
అక్షరం శాశ్వతమై కీర్తినిస్తుంది
అమృతం త్రాగ కున్న మనిషికి
అమరత్వమై నిలుస్తోంది అక్షరం..!!

రూపం కల్పించి ఆరాధించే మనిషిని
క్షరము లేని అక్షరం ఎప్పుడూ జ్వలిస్తూ
పంచభూతాలకు అతీతమై నిలుస్తూ
యుగాలుగా మారిన సత్యంలా వెలుగుతుంది..!!

ఎల్లలు ఎరుగని ప్రేమ అక్షరంలో నిక్షిప్తం
అనుబంధాలను నిరంతరం పెంచుతూ
నేల మీద శాశ్వతంగా ప్రయాణం కొనసాగిస్తూ
మనిషిని అక్షర రూపంలో చిరస్థాయిగా నిలిపే..!!

కాలానికి సాక్షీ భూతంగా అక్షరమే కర్తగా ఉంటూ
చరిత్ర మైళ్ళ రాళ్ళకు ప్రాణప్రతిష్ట చేసింది
అనాది నుండి నేటి ఆధునిక యుగం వరకు నిలిచి
చరిత్రను మార్చటానికి లేకుండా చేసింది అక్షరమే..

సమస్త సృష్టికి మూలమైన శక్తి అక్షరం దగ్గరే
శ్లోకంతో కరుణ రసము ఒడిసి పట్టింది
ఆనందం దుఃఖాలను అందరికీ పంచుతూ
ధరణి పైన దర్జాగా శాశ్వతంగా జీవిస్తుంది...!!

ఆలోచనల స్వప్నాలను అందంగా మలుస్తూ
ఊహా లోకంలో భావాలను వర్ణిస్తూ
వాస్తవ సత్యాలను ఆహ్వానంగా పంపుతూ
రాసే ప్రతి వ్యక్తికి అమరత్వాన్ని ప్రసాదిస్తుంది..!!

**- కొప్పుల ప్రసాద్, నంద్యాల**

## వరద ప్రాంతాల్లో జోరుగా పారిశుద్ధ్య పనులు

- పరిశీలించిన మంత్రి నారాయణ

**విజయవాడ, మహానాడు:**

విజయవాడలోని వరద ప్రాంతాల్లో జోరుగా పారిశుద్ధ్య పనులు జరుగుతున్నాయి. పాయకపురంలో వరద ముంపు ప్రాంతాల్లో మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ పర్యటించారు. రైతు బజార్ రోడ్డులో వరద నీరు ఉన్న ప్రాంతాల్లో బాధితులను పరామర్శించి, బాగోగులు తెలుసుకున్నారు. పారిశుద్ధ్య పనులు జరుగుతున్న తీరును పరిశీలించారు. శానిటేషన్ లో భాగంగా డ్రైనేజీ పై బ్లీచింగ్ చల్లారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ ఏమన్నారంటే... పాయకాపురంలో కొన్ని ప్రాంతాల్లో నీరు ఇంకా నిల్వ ఉంది. రేపు సాయంత్రానికి మొత్తం నీరు తగ్గిపోతుంది. నీరు తగ్గిన 24 గంటల్లో గా సాధారణ పరిస్థితి తీసుకొస్తాం.. వరద తగ్గిన ప్రాంతాల్లో మంగళవారం కల్లా శానిటేషన్ పూర్తి అవుతుంది. వర్షం రావడం వల్ల కొద్దిగా పనులకు అంతరాయం కలిగింది... డ్రైనేజ్ పనులపై కూడా పూర్తిస్థాయిలో దృష్టి పెట్టాం.. నీరు ఉన్నప్పటికీ చెత్తను





తొలగించకుంటే అంటు వ్యాధులు వస్తాయి. అందుకే నీటిలో ఉన్న చెత్త తొలగిస్తున్నాం.

వైద్య ఆరోగ్య శాఖతో కలిసి హెల్త్ క్యాంప్‌లు నిర్వహిస్తున్నాం.

## హైడ్రామా హైడ్రాప్ అయింది

- పేదలపై బుల్డోజర్ రాజకీయం
- పీసీసీ అధ్యక్షుడుగా రేవంత్ గోడ దూకి బాసర ఐఐటీకి వెళ్లారు
- అధికారంలోకి వస్తే నాలుగు ఐఐటీలు పెడతామన్నారు
- బాసర ఐఐటీకి రెగ్యులర్ వీసీ లేరు
- తెలంగాణ భవన్‌లో బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్




**హైదరాబాద్,మహానాడు:**

హైడ్రా పేరుతో పేదలపై బుల్డోజర్ రాజకీయం చేస్తున్నారు. ప్రజల వ్యతిరేకతతో హైడ్రామా హైడ్రాప్ అయింది. హైడ్రా విధివిధానాలు ఇప్పటివరకు ప్రభుత్వం ప్రకటించలేదు. హైడ్రా పేరుతో ప్రభుత్వ వ్యతిరేకతను రేవంత్ రెడ్డి పక్కదారి పట్టిస్తున్నారు. బ్లాక్ మెయిల్ చేసి వసూలు చేసి ఎన్నికల ఖర్చులకు పంపాలనే అజెండా ఉంది.

మురళీమోహన్,రేవంత్ రెడ్డి సోదరుడికి నోటీసులు ఇస్తారు. పేదల ఇళ్లపై పడి సమయం ఇవ్వకుండా కూలగొడుతున్నారు. పెద్దల ఇళ్ళు కూలగొట్టమని ప్రభుత్వం ఇచ్చిన ప్రెస్ నోట్ లో ఉంది. గ్రీన్ ట్రిబ్యునల్ ఇచ్చిన డైరెక్షన్ మేరకు, హైకోర్టు చీఫ్ జస్టిస్ నేతృత్వంలో చెరువుల ఎఫ్.టి.ఎల్ నిర్ధారించాలని చెప్పింది.

మానవ జీవన విధానం ప్రారంభం అయింది నదుల పక్కన. హెచ్.ఎం.డి.ఏ పరిధిలో 2,568 చెరువులకు ఎఫ్.టి.ఎల్ నిర్ధారించాలని హైకోర్టు ప్రిలిమినరీ నోటిఫికేషన్ ఇచ్చారు. ఇప్పటి వరకు 260 చెరువులకు మాత్రమే ఎఫ్.టి.ఎల్ని ర్ధారణ జరిగింది.

హైడ్రా చేస్తున్న చర్యలు కోర్టు ధిక్కరణ కిందకు వస్తాయి. ఎఫ్.టి.ఎల్ పరిధిలో ఇళ్లను కూల్చాలి అంటే, వారికి పునరావాసం కల్పించాలని హైకోర్టు చెప్పింది. చెరువు పరిధి నిర్ధారణ కాకుండా నోటీసులు ఎట్లా ఇస్తారు? రాజకీయ కక్ష సాధింపులకు హైడ్రాను వాడుకుంటున్నారు.

రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇళ్లు ఎందుకు కూలగొట్టడం లేదు? సీఎం రేవంత్ రెడ్డికి ఫైళ్లు ఎవరికి పంపాలో తెలియడం లేదు. ప్రశ్నిస్తే జైల్లో పెడుతున్నారు. రైతు రుణమాఫీ చేయాలని ధర్నా చేస్తే తుంగతుర్తిలో మాపై దాడులు చేశారు. వరద భాదితుల వద్దకు వెళ్తే, ఖమ్మంలో మాజీ మంత్రులపై దాడులు చేశారు. యూపీలో బుల్డోజర్ రాజకీయాలను రాహుల్గాంధీ వ్యతిరేకిస్తున్నారు. తెలంగాణలో రేవంత్ రెడ్డి బుల్డోజర్ రాజకీయాలు చేస్తున్నారు.

### బాసర ఐఐటీ ఏమైనా పాకిస్థాన్ లో ఉందా?: బిఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు: గెల్లు శ్రీనివాస్ యాదవ్

వారం రోజులుగా బాసర ఐఐటీ విద్యార్థులు ధర్నాలు చేస్తున్నారు. విద్యార్థులకు కనీసం వైఫై సౌకర్యం కల్పించడం లేదు. పీసీసీ అధ్యక్షుడుగా రేవంత్ రెడ్డి గోడ దూకి బాసర ఐఐటీకి వెళ్లారు. అధికారంలోకి వస్తే నాలుగు ఐఐఐటీలు పెడతామని అన్నారు. బాసర ఐఐఐటీకి రెగ్యులర్ వీసీ లేరు. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వమే బాసర ఐఐఐటీ నిర్మించింది.

బాసర ఐఐఐటీకి రాజీవ్ గాంధీ పేరు పెట్టారు. రాజీవ్ గాంధీపై కాంగ్రెస్ పార్టీకి ఏ మాత్రం గౌరవం ఉన్నా ఐఐఐటీ సమస్యలు పరిష్కారం కావాలి. బాసర ఐఐఐటీ ఏమైనా పాకిస్థాన్‌లో ఉందా? బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కేటీఆర్, సబితా ఇంద్రారెడ్డి బాసర ఐఐఐటీని సందర్శించారు.

విద్యార్థులకు మినీ స్టేడియం కోసం మూడు కోట్లు కేటాయించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక బాసర ఐఐఐటీని పట్టించుకోవడం లేదు.

## ఇండియన్ ఆర్మీ ర్యాలీని ప్రారంభించిన డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

**దర్శి, మహానాడు:**

టెరిటోరియల్ ఆర్మీ 75 వసంతాలు పూర్తి చేసుకున్న నేపథ్యంలో సైనిక సిబ్బంది దేశవ్యాప్త సైకిల్ ర్యాలీ చేపట్టారు. కాశ్మీర్ లోని సియాచిన్ బేస్ నుంచి మొదలైన ఆర్మీ సైకిల్ యాత్ర దర్శి కి చేరుకుంది. సోమవారం ఉదయం దర్శి పట్టణం, శివరజనగర్ లో మొదలైన ఆర్మీ ర్యాలీని దర్శి నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ ప్రారంభించారు. ఆర్మీ యాత్రకు చిహ్నంగా దర్శి లో డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ చేతుల





మీదుగా సైనికులతో కలిసి మొక్కలు నాటి దేశభక్తికి చిహ్నంగా వీరు చేస్తున్న యాత్ర యువతకు ఆదర్శప్రాయమని కొనియాడారు. అటవీశాఖ అధికారులు, సిబ్బంది, పాఠశాల విద్యార్థినివిద్యార్థులు ఆర్మీ ర్యాలీకి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యుడు నారపుశెట్టి పాపారావు, దర్శి నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, మహిళలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఇది ఒక అట్టర్.. ఫ్లాప్ స్టోరీ

- గోవిందరాజు చక్రధర్

చదువంటే కొందరికి మంచి డిగ్రీలు సాధించి పెట్టి మంచి ఉపాధికి దారి చూపే మార్గం. డొనేషన్లు గుమ్మరించి మరీ మెడికల్ కాలేజీల్లో సీట్లు సంపాదించేసి డాక్టర్లుగా తెల్లకోట్లు వేసుకుని, భారీగా కట్నంతో పెళ్లి చేసుకుని, కొండొకచో మామగారి అండతో ఆస్పత్రి కట్టేసి రోగుల దోపిడీకి తెర తీస్తారు. ఈ చదువుల దురాశను డాక్టర్?గిరీలకే పరిమితం చేయనక్కర్లేదు.

ఇక్కడ బీటెక్ చేసేసి అమెరికాలో ఎమ్మెస్ కొనసాగించి అక్కడే ఉద్యోగంలో స్థిరపడి, గ్రీన్ కార్డు, ఆపైన సిటిజెన్ షిప్?లు సంపాదించేసి డాలర్ డ్రీమ్స్‌లో మునిగితేలే వారూ ఉన్నారు. ఇప్పుడు ప్రతి నాలుగు తెలుగు కుటుంబాల్లో కనీసం ఒక కుటుంబానికైనా అమెరికా కనక్షన్ ఉంది. మన ఆవకా యలు గోంగూరలు అమెరికాలోని పిల్లలకు చేరవేయటానికి అడుగడుక్కీ కొరియర్ సర్వీసులు గుమ్మంలోకొచ్చి మరీ క్యూకడుతున్నాయి.

చదువంటే ఉద్యోగ సాధనే కనుక ఆ చదువు పూర్తయ్యాక ఇక కాలేజీ పుస్తకాల జోలికెళ్లని వారు కోకొల్లలు. తమ సబ్జెక్టుల్లో అప్?డేషన్ అవసరం పడటం వల్ల అదనపు అర్హతల పేరిట కొన్ని సర్టిఫికెట్ కోర్సులూ చేస్తుంటారు. ఈ చదువు కూడా మరిన్ని డబ్బులు సంపాదించే ఆరాటంలో భాగమే. అసలు మనమిప్పుడు ముచ్చటించుకోవలసింది వీళ్ల గురించి కాదు. కాలేజీ చదువుల క్రమంలో కొందరు 'పెడదారి' పడతారు. ఏదో ఒక విద్యార్థి సంఘంలో చేరతారు.

అక్కడ చురుగ్గా పని చేస్తుంటారు. ఆయా పార్టీల పెద్దల సహచర్యమూ, వారి ఉపన్యాసాలు వెరశి విషయాలను మరింత విశాలంగా అర్థం చేసుకునే జ్ఞానమూ అబ్బుతుంది. పనిలో పనిగా సాహిత్య అభిరుచీ అలవడుతుంది. కొందరైతే సాహిత్యమే సమస్తంగా లోతుగా కూరుకుపోతారు. కాలేజి చదువులకు సమాంతరంగా సాహిత్య పుస్తకాల పురుగులూ అవుతారు. ఈ చదువు ఊరికే వారిని కూచోనివ్వదు. ఏదో ఒకటి రాయాలన్న దురదా పుడుతుంది.


ఈ తరహా యూత్ అప్పుడూ ఉన్నారు, ఇప్పుడూ ఉన్నారు. అలా ఉండబట్టే తెలుగులో నాటి నుంచీ నేటి వరకూ సరికొత్త కవులూ రచయితలూ పుట్టుకొస్తూనే ఉన్నారు. పాత రచయితలు కొందరు అస్త్రసన్యాసం చేసి తెరమరుగైపోగా మరికొందరు మాత్రం పాత రచనలతోనే శాశ్వతంగా ప్రకాశిస్తూ చిరంజీవులుగా మనగలుగుతున్నారు.

అభిరుచి ఏర్పడటం ఒక ఎత్తయితే, ఆ అభిరుచికి నారూనీరూ పోసి కొనసాగించగలగటం మరొక ఎత్తు. కాలక్రమంలో పుస్తకాలను పక్కన పెట్టేస్తారు. ఉద్యోగాల్లో సంసారాల్లో మునిగి తేలడంతో ఆ చదువూ అటకెక్కేస్తుంది.

సాహిత్యమో మరో సిద్ధాంత గ్రంథమో అసలు చదవాలా? చదివితే ఏం వస్తుంది? చదవకపోతే కోల్పోయేదేమిటి? చదివి పొందే దేమిటి? లోకాన్ని ఉద్ధరించేదేమిటి? చాలా ప్రశ్నలు. పుస్తకాలు చదవటం వల్ల వెయ్యినొక్క లాభాలనీ ఏకరువు పెట్టుకోవచ్చు. మనోపరిధి వికసిస్తుందని, లోకాన్ని మరింత బాగా అర్థం చేసుకోవచ్చని, పాఠకుడిగా వేయి జన్మల అనుభవాలని సొంతం చేసుకోవచ్చని ఇలా చాలా చాలా చెప్తూపోవచ్చు.

పుస్తకాలు చదవటం, వాటిపై చర్చోపచర్చల్లో పాల్గొనటం కొందరికి ఇష్టమైన వ్యాపకం.

అయితే ప్రభుత్వాల ఉచిత పథకాలకు అలవాటు పడినట్లే అభిరుచి గల ఈ పాఠకుల్లో కూడా చాలామంది ఉచిత పిడి ఎఫ్ పుస్తకాల కోసం అర్రులు చాస్తున్నారు. పుస్తకమనేది కొని చదవాల్సినదనే స్పృహ కొందరిలో కనిపించడం లేదు. స్మార్ట్ ఫోన్ లో వీడియోలు, సినిమాల




అయితే బతుకు వెంపర్లాటలో క్షణం తీరుబడి లేని కాలం వచ్చేసింది. రోజు మొత్తంలో రిలాక్స్‌డ్?గా కూచుని పుస్తకం చదివే భాగ్యం కొద్దిమందికే ఉంటుంది. సగటు జీవికి దొరికే ఆ కాస్త విరామ సమయమూ స్మార్ట్ ఫోన్ హైజాక్ చేసేస్తోంది. స్మార్ట్ ఫోన్?లో పలురకాల వేదికల ద్వారా వరదఉధృతిలా వచ్చి పడుతున్న వీడియోలు, షార్ట్‌లు, వాట్సాప్?లూ, మేటాలు, బ్లాగులు ఊపిరి సలపనివ్వటం లేదు. ఒకసారి అరణ్యంలో అడుగు పెడితే ఎటు పోతున్నామో ఎక్కడ తేలతామో, మరింకెక్కడ మునుగుతామో పాలుపోని పరిస్థితి.

స్మార్ట్ ఫోన్ దెబ్బకి పుస్తకాలు ఎప్పుడో అటకెక్కేశాయి. ఆ చదువుతున్న కొద్దిమందికి కాలక్షేపానికి మించిన పర్పస్ ఉంది. తాము నమ్మిన సిద్ధాంతం పట్ల ఆపేక్ష,అభిమానం వారిని ఇంకా క్రియాశీలంగానే ఉంచుతోంది. పలురకాల నుంచి అన్నీ ఉచితంగా చూడగలుగుతున్నప్పుడు పుస్తకాలకు మాత్రం డబ్బులు ఖర్చు పెట్టడం ఎందుకనే భావనలో కొందరున్నారు. అలా అని అందరినీ ఒకే గాటన కట్టేయలేం.

అందుబాటులో లేని పుస్తకాలకు పిడియఫ్‌లపై ఆధారపడి, మార్కెట్‌లో దొరికే వాటిని విధిగా కొని చదివే వారు ఉన్నారు. అయితే ఒకసారి చదివేసిన పుస్తకాన్ని ఏంచేయాలి? పుస్తకాలను భద్రపరచుకోవటానికి ఒక గది అందులో షెల్ఫ్‌లు వగైరా ఏర్పాట్లు, చెదలు పట్టకుండా చూసుకోగల ముందు జాగ్రత్తలు - చాలా కథ ఉంది.

### ప్రమోటర్లూ జిందాబాద్:

రానురాను పుస్తకాలు చదివేవారి సంఖ్య తగ్గుతూ వస్తోంది. కారుమబ్బులు కమ్ముకొస్తున్నాయి.

ఈ ప్రతికూల వాతావరణం లోనూ పుస్తకాభిరుచిని, సాహిత్య అభిరుచిని పెంచటానికి వ్యక్తిగత స్థాయిలో చిత్తశుద్ధితో పాటు పడుతున్న వారూ ఉండటం అబ్బురపరుస్తుంది. గుంటూరుకు చెందిన కాపు శ్రీనివాస్ పుస్తకాలను ప్రజలకు పరిచయం చేయడానికి వారి ముందుకు తేవడానికి మన మంచి పుస్తకం పేరిట వాట్సాప్ గ్రూపులను,యూట్యూబ్ ఛానల్‌ను వ్యయప్రయాసలకు ఓర్చి నిర్వహిస్తున్నారు. దీంతో పాటు ఎంపిక చేసిన కొన్ని పుస్తకాలపై చర్చాగోష్ఠులు నిర్వహిస్తున్నారు. అలాగే ఉదయిని వెబ్ జర్నల్ నిర్వహణను భుజానికెత్తుకున్న కూనపరాజు కుమార్ రాజు కూడా ఈ కోవలోకే వస్తారు.

కాపు శ్రీనివాస్ అయినా, కుమార్ అయినా తమ సమయాన్ని, డబ్బుని మరేరకంగానైనా వెచ్చించవచ్చు. కానీ వారలా అనుకోకపోవడమే విశేషం. స్వార్థమే పరమార్థమైన ఈ కాలంలోనూ ఇలాంటి వారు ఉంటారా? అని ఆశ్చర్యపడాల్సి వస్తుంది. పుస్తకాలకు సంబంధించి ఇద్దరు సాహితీవేత్తలు చెప్పిన రెండు విషయాలు స్ఫురణకు వస్తుంటాయి.

ప్రతి ఇంట్లో వంటగది ఉన్నట్లే పుస్తకాలకు కూడా ప్రత్యేకంగా ఒక గది ఉండాలని గుంటూరు శేషేంద్ర శర్మ అభిలషించారు.

అలాగే ఏ పుస్తకం చదవాలి, ఎలా ఎంచుకోవాలన్న సందేహాలు పెట్టుకోకుండా, చేతికి వచ్చిన పుస్తకమల్లా చదివేస్తూ పోవాలి. కొంత ముందుకు సాగాక ఏ పుస్తకాలు చదవాలో, వేటిని పక్కన పెట్టాలో మనకు మనమే నిర్ణయించుకోగలుగుతామని కొడవటిగంటి కుటుంబరావు పేర్కొన్నారు.

ఇక పుస్తకాలు చదివేవారు తగ్గిపోతున్నా పట్టువదలని విక్రమార్కుడిలా రాసేవారు రాస్తూనే ఉన్నారు. ఏటికి ఎదురీదుతున్నారు. ప్రింట్ ఆన్ డిమాండ్?లో యాభై వంద కాపీలు మాత్రమే అచ్చేసుకునే పరిస్థితి వున్నా ఉత్సాహంగా రాయగలగటం వెనుక ఏదో బలమైన మానసిక కారణం ఉండి ఉండాలి.

పఠనంలో ఉన్న ఆనందమే రాయటంలోనూ తప్పని సరిగా ఉంటుంది.

మనసులోని భావాలను కాగితంపై పెట్టి పదు గురితో పంచుకోవటం ద్వారా రాతగాడు ఆనందం పొందుతాడు. నిజానికి రాసేటప్పుడే ఒక మానసిక ఆనందమూ, యోగముద్రదాల్చడమూ ఉంటుంది. చుట్టూ ఉన్న సామాజిక పరిస్థితుల పట్ల బాధ, స్పృహ కూడా రచయితను ఊరకే ఉండనివ్వవు. రాయటం ద్వారా కలిగే మానసిక ఆనందమూ పొందే గుర్తింపుతో పాటు ఏదో ఒక భావసారూప్యత గల రచయితల బృందంలో చేరగలగటమూ చోదకశక్తిగా పనిచేస్తుంది.

ఇంతకీ చదవటమూ రాయటమూ - ఈ రెండూ ఈ కాలంలో నిష్ఫల యోగాలేనా?

09

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ | మంగళవారం 10, సెప్టెంబర్ 2024

# గత ప్రభుత్వం చేసిన తప్పులను సరిదిద్దుకు రావల్సి వస్తోంది

- జగనన్న కాలనీలు పేరుతో లోతట్టు ప్రాంతాల్లో స్థలాలు ఇచ్చి ప్రజలను ముంచేశారు
- కనీస సౌకర్యాల కల్పన లేకుండా ప్రజలను మోసం చేశారు
- ఏలేరు వరద పరిస్థితిపై నిరంతరం సమీక్షిస్తున్నాం
- ఏలేరు, సుద్దగడ్డ ముంపు నుంచి రైతాంగానికి, ప్రజలకు ఊరట ఇచ్చేలా ప్రత్యేక చర్యలు
- బుడమేరు ఆక్రమణదారులపై హైడ్రా వంటి తీరు కంటే చర్యలే ఉత్తమం
- విజయవాడ విపత్తును కూటమి ప్రభుత్వం సమర్ధంగా ఎదుర్కొంది
- ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో ప్రజలను అన్ని విధాలా ఆదుకున్నాం
- పిఠాపురం నియోజకవర్గం, గొల్లప్రోలులోని వైఎస్సార్ కాలనీని స్వయంగా పర్యటించి, ముంపు బాధితులతో మాట్లాడిన అనంతరం విలేకరులతో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్
- 400 పంచాయతీలకు రూ. లక్ష చొప్పున ప్రకటించిన విరాళం జమపై సమీక్షకు మంగళగిరి బయలుదేరిన పవన్ కళ్యాణ్



**పిఠాపురం,మహానాడు:**

'వైఎస్సార్.. జగనన్న కాలనీల పేరుతో గత ప్రభుత్వం చేసిన తప్పులకు ప్రజలు బలైపోయారు. గత ప్రభుత్వంలో చేసిన తప్పులను మేం సరిదిద్దాల్సిన పరిస్థితి వచ్చింది. చినుకు పడితే చాలు మునిగిపోయే భూములను కాలనీల కోసం కొని, కనీస వసతులు కూడా కల్పించకుండా ప్రజలకు ఇచ్చింది. గత ప్రభుత్వం ఆ కాలనీలు పేరుతో కొన్న స్థలాల మార్కెట్ ధరకు, చెల్లించిన పరిహారానికి చాలా వ్యత్యాసం ఉంద'ని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. ఏలేరు వరద పరిస్థితిని స్వయంగా పరిశీలించేందుకు సోమవారం పిఠాపురం నియోజక వర్గంలో పర్యటించిన పవన్ కళ్యాణ్.. గొల్లప్రోలులోని వైఎస్సార్ కాలనీ ముంపు పరిస్థితిని తెలుసుకునేందుకు స్వయంగా రంగంలోకి దిగారు.

సుద్దగడ్డ పూర్తిస్థాయిలో పొంగడంతో కాలనీకి వెళ్లే రోడ్డు పూర్తిగా మునిగిపోయింది. దీంతో కాలనీ వాసులు బయటకు వచ్చే అవకాశం లేకుండా పోయింది. పడవలో వెళ్లి బాధితులతో స్వయంగా మాట్లాడారు. ముంపులో ఉండిపోయిన వారి బాధలను తెలుసుకొని స్వయంగా ఇళ్లను పరిశీలించారు. వరదలో ఉండిపోయిన బాధితులకు తక్షణ సహాయం అందించేలా అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్, ఎస్పీ, రెవెన్యూ, సివిల్ సప్లైస్, పంచాయతీరాజ్ అధికారులకి పలు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మీడియాతో మాట్లాడుతూ "గత ప్రభుత్వంలో ఇచ్చిన జగనన్న కాలనీలో చినుకు పడితే వరద వచ్చే పరిస్థితి ఉంది. నాలుగు అడుగుల లోతట్టు ప్రాంతంలో గొల్లప్రోలులో స్థలాలు ఇచ్చారు. మొత్తం 38 ఎకరాల్లో రెండు వేల మందికి స్థలాలు ఇచ్చారు. ఈ ప్రాంతం ముంపు ప్రాంతం అని తెలిసిన ఇక్కడ ఎకరా ధర రూ. 30 లక్షలు మించి లేకపోయినా, ఎకరాకు రూ. 60 లక్షల ప్రభుత్వ పరిహారం చెల్లించారు. పోనీ పట్టాలు ఇచ్చిన వారైనా ఇక్కడికి వచ్చారా అంటే అది లేదు. 10 శాతం మంది కూడా రాలేదు. ఇంతటి లోతట్టు ప్రాంతం అని తెలిసినా గత ప్రభుత్వం అవేమి పట్టించుకోకుండా ప్రజలను ముంచేసింది.

## ఏలేరు పరిస్థితిపై నిరంతర సమీక్ష

రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలకు ఎప్పటికప్పుడు ఏలేరు రిజర్వాయర్ వరద పరిస్థితిని సమీక్షిస్తున్నాం. ఈ నెల 1, 2 తేదీల్లోనే జిల్లా కలెక్టర్ తో ప్రత్యేకంగా మాట్లాడి పరిస్థితిని సమీక్షించాను. అపాయకరమైన పరిస్థితి ఏమీ లేదని ఆయన చెప్పారు. అయితే అప్పటినుంచి నిరంతరం పడుతున్న వానలతో రిజర్వాయర్ కు అన్ని వైపుల నుంచి వరద వచ్చింది. దీంతో పరిస్థితిని సమీక్షించేందుకు ఆరోగ్యం సహకరించకున్నా స్వయంగా వచ్చాను. ఈ కాలనీలో పరిస్థితిని, ముంపు ప్రాంతాలను చూసిన తర్వాత కనీస సౌకర్యాలు ఇవ్వకుండా గత ప్రభుత్వం ప్రజలను ఎంత మోసం చేసిందో అర్థమైంది.

ఎక్కడా కాలనీల్లో సౌకర్యాలు కల్పించకుండా, కేవలం భూములు కొనడం మీదే ఎక్కువగా దృష్టిపెట్టారు. గత ప్రభుత్వం చేసిన తప్పులపై అప్పటి పాలకులు ప్రజలకు సమాధానం చెప్పాలి. సుద్దగడ్డ వాగు ముంపు సమస్యను పరిష్కరిస్తాము. దీనికి శాశ్వత పరిష్కారం చేయాల్సిన అవసరం ఉంది. కాలనీకు కనీసం ఒక వంతెన నిర్మించి ఉంటే చాలామందికి అనువుగా ఉండేది.

వరదల్లో కనీసం బయట ప్రాంతంతో సంబంధాలు తెగిపోయే పరిస్థితికి తీసుకొచ్చారు. ఈ సమస్యను పరిష్కరించేలా చొరవ తీసుకుంటాను. ఏలేరు, సుద్దగడ్డ ముంపు నుంచి రైతాంగానికి, ప్రజలకు ఉపశమనం కలిగించే ప్రత్యేక చర్యలు తీసుకోవాలని నిర్ణయించాము.

## ముఖ్యమంత్రి నేతృత్వంలో సమష్టిగా పని చేశాం

అనుకోకుండా వచ్చిన బుడమేరు వరద వల్ల విజయవాడ కోలుకోవడానికి కాస్త సమయం పడుతుంది. తుపాన్లు, ప్రకృతి విపత్తులు వచ్చిన సమయంలో అమెరికా వంటి అభివృద్ధి చెందిన దేశాలే మళ్లీ కోలుకోవడానికి కాస్త సమయం తీసుకుంటాయి.

విపత్తు వేళ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాత్రింబవళ్లు పని చేస్తున్నారు. అధికార యంత్రాంగం సమర్థంగా పనిచేసేలా ఆయన పూర్తిస్థాయిలో దృష్టి నిలిపారు. వరద బాధితులకు వెనువెంటనే సాయం అందే ఏర్పాట్లు జరిగాయి. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత వచ్చిన ఈ విపత్తును సమర్థంగా, సమష్టిగా ఎదుర్కోగలిగాం. వరద తర్వాత కూడా బాధితులను ఆదుకునేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుంది. వరద బాధితులు ప్రతి ఒక్కరికి ప్రభుత్వం నుంచి సహాయం అందేలా చర్యలు ఉంటాయి.

ఇప్పుడు వరద కష్టంలో ఉన్న పంచాయతీలకు నా వంతు బాధ్యతగా సొంత నిధులతో విరాళం అందించాను. ఆ నిధులు కచ్చితంగా పంచాయతీల ప్రాథమిక అవసరాలకు సరిపోతాయని భావిస్తాను" అన్నారు. 400 పంచాయతీలకు విరాళం జమపై సమీక్ష కోసం మంగళగిరికి పవన్ కళ్యాణ్ 400 వరద పీడిత పంచాయతీలకి రూ. లక్ష చొప్పున వ్యక్తిగత విరాళం ప్రకటించిన సంగతి విదితమే.

ఆ మొత్తాలను ఈ రోజు నేరుగా సంబంధిత పంచాయతీల ఖాతాలకి జమ చేయాలని నిర్ణయించారు. ఈ ప్రక్రియపై సమీక్ష నిర్వహించేందుకు పవన్ కళ్యాణ్ పిఠాపురం నియోజక వర్గంలో పర్యటన ముగించుకొని మంగళగిరికి బయలుదేరారు.

# సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడి ప్రోత్సహిద్దాం

- దక్షిణ భారత రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల మంత్రుల సదస్సులో మంత్రి కందుల దుర్గేష్

**బెంగళూరు,మహానాడు:**

దక్షిణాది రాష్ట్రాల్లో కేంద్ర ప్రభుత్వం పర్యాటక రంగం అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన, సాంస్కృతిక వారసత్వాన్ని ప్రోత్సహించడం వంటి కీలక ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టిని సారించి సమీక్ష నిర్వహించారని రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమా టోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు.

సోమవారం కేంద్ర పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర షెకావత్ దక్షిణ భారత రాష్ట్రాలు మరియు కేంద్ర పాలిత ప్రాంతాల మంత్రుల సదస్సును బెంగళూరులో పెట్రోలియం మరియు సహజవాయువు,పర్యాటక శాఖ సహాయ మంత్రి సురేష్ గోపీ సమక్షంలో ప్రారంభించారు. ఈ సదస్సుకు పర్యాటక మంత్రిత్వ శాఖ, దక్షిణ భారత రాష్ట్రాల నుండి పర్యాటక మంత్రులు, లెఫ్టినెంట్ గవర్నర్లు పాల్గొన్నారు.

ఈ సమావేశంలో వివిధ పర్యాటక సంబంధిత ప్రాజెక్టులపై దృష్టి సారించారు. దక్షిణాది రాష్ట్రాల్లో కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాల కింద అన్ని కీలక ప్రాజెక్టులపై సమీక్షించారు. ఈ కార్యక్రమాలు పర్యాటక మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడం, సాంస్కృతిక వారసత్వాన్ని ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకున్నాయి. దక్షిణాది రాష్ట్రాల్లో పర్యాటక సంబంధిత మౌలిక సదుపాయాలను మెరుగుపరచడంపై దృష్టి సారించడం జరిగిందన్నారు.



ముఖ్యంగా ఈ సమావేశం యొక్క ఫలితం పర్యాటక పరిశ్రమను గణనీయంగా ప్రభావితం చేస్తుందన్నారు. దేశీయ అంతర్జాతీయ స్థాయిలో పర్యాటక రంగ అభివృద్ధి , సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడటం, స్థిరమైన అభివృద్ధిని ప్రోత్సహించడం జరుగుతుందన్నారు.

# చంద్రబాబు అక్రమ అరెస్టుతోనే వైసీపీ పతనానికి నాంది

- చంద్రబాబుపై అవినీతి ఆరోపణలను రాష్ట్ర ప్రజలు నమ్మలేదు
- ఓటుతో సైకో పాలనను సాగనంపారు
- నంద్యాల నుంచే సైకో అరాచక పాలనకు చరమగీతం
- రాష్ట్ర మైనార్టీ సంక్షేమ, న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్



**అమరావతి,మహానాడు:**

ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో నాలుగు దశాబ్దాలకు పైగా మచ్చలేని ప్రజానాయకుడిగా, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా, కార్య దక్షత కలిగిన నాయకుడిగా అహర్నిశలు ప్రజా సంక్షేమం కోసం కృషి చేస్తున్న టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు పై అక్రమ కేసులు బనాయించి అరెస్టు చేసి టెర్రరిస్ట్ పాలనను తలపింపచేసిన సైకో జగన్ ప్రభుత్వానికి ప్రజలందరూ తిరుగులేని విధంగా ఓటుతో బుద్ధి చెప్పి 11 సీట్లకు పరిమితం చేశారని రాష్ట్ర మైనార్టీ సంక్షేమ న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు.

సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో టెర్రరిస్టు పాలనను తలపించేలా సైకో జగన్ నేతృత్వంలో ఐదేళ్ల వైసీపీ పాలనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కోలుకోలేని విధంగా నష్ట పోయిందని ధ్వజమెత్తారు. చంద్రబాబుపై అవినీతి ఆరోపణలను రాష్ట్ర ప్రజలు నమ్మలేదని అన్నారు.

నంద్యాల నుంచే సైకో అరాచక పాలనకు చరమగీతం పాడి ఓటుతో సైకో పాలనను సాగనంపారని మంత్రి పేర్కొన్నారు. ప్రజా నాయకుడు నారా చంద్రబాబు నాయుడు గారు అక్రమ అరెస్టుకు ఏడాది అయిందన్నారు. 14 సంవత్సరాలు చంద్ర బాబు రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం, సామాజిక న్యాయం ధ్యేయంగా పాలన చేశారని,నీతి, నిజాయితీ, చట్టబద్ధత, పారదర్శకత చంద్రబాబు ప్రత్యేకత అని ప్రజలందరూ విశ్వసించడంతోనే చంద్రబాబును అక్రమ అరెస్టు చేస్తే వర్గాలకు అతీతంగా రాష్ట్ర ప్రజలందరు ఖండించారని పేర్కొన్నారు.

అన్ని రాజకీయ పార్టీలు సంఘీభావం చంద్రబాబు అరెస్టును ఖండించాయని, దేశవ్యాప్తంగా మద్దతు పలికారని,70 దేశాల్లో చంద్రబాబుకు సంఘీభావ ప్రదర్శనలు చేసిన విషయం దేశ రాజకీయాల్లోనే ఒక మచ్చలేని నాయకుడికి ప్రజా మద్దతు ఏ స్థాయిలో ఉంటుందో నిరూపణ జరిగిందని పేర్కొన్నారు.

# అరాచక పాలన.... చంద్రబాబు అక్రమ అరెస్ట్!

- సోమవారం బ్లాక్ డేగా ప్రకటించాం..
- జగన్ రెడ్డి తప్పులను కప్పిపుచ్చుకోవడానికి ఎవర్నీ వదలడు
- నాడు పోలీసు వ్యవస్థను అడ్డం పెట్టుకుని చట్టాన్ని చుట్టంలా వాడుకున్నాడు
- చంద్రబాబును అక్రమంగా 53 రోజులు జైల్లో పెట్టించాడు
- స్కిల్ డెవలప్ మెంట్లో రూ.3000 కోట్ల మోసం అని.. 30 పైసలు కూడా బయట పెట్టలేకపోయారు
- నేడు పచ్చకామెర్లోడికి లోకమంతా పచ్చగా కనిపించినట్టు బెంగళూరులో కూర్చుని పచ్చి అబద్ధాలు
- వరద బాధితులకు సాయం చేయకపోగా.. పిచ్చి ప్రేలాపనలు
- చంద్రబాబు చొరవ వలనే విరాళాలు వరదలా పోటెత్తుతున్నాయి..
- యంత్రాంగం జోరుగా పనిచేస్తోంది
- అబద్ధాలను, అక్రమ మార్గాలను నమ్ముకున్న వైసీపీకి, జగన్ కు భవిష్యత్ లేదు..
- ఆ 11 సీట్లు పోయి జగన్ ఒక్కడే మిగలడం ఖాయం
- చంద్రబాబు పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారు..
- ఇచ్చిన ప్రతి హామీ అమలు చేస్తున్నాం

**మంగళగిరి, మహానాడు:**

జగన్ రెడ్డి తన తప్పులను కప్పిపుచ్చుకోవడానికి ఎవరి మాన, ప్రాణాలనైనా తీస్తారని.. తన వికృతానందం కోసం ఎంతకైనా దిగజారుతారని.. అందులో భాగంగానే తెలుగు దేశం పార్టీ(టీడీపీ) అధినేతపై తప్పుడు కేసులు పెట్టించి అక్రమంగా అరెస్ట్ చేసి 53 రోజులు జైల్లో పెట్టారని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆరోపించారు. దురుద్దేశం, దుర్మార్గమైన ఆలోచనలతోనే కనీసం అక్కడ ఉన్న ఖైదీలకు ఇచ్చే ట్రీట్ మెంట్ ను కూడా చంద్రబాబుకు ఇవ్వలేదని.. నీతిని నిర్బంధించిన ఆ చీకటి రోజుకు సంవత్సరం అయిన సోమవారాన్ని బ్లాక్ డే ప్రకటిస్తున్నామని ప్రకటించారు. ఈ మేరకు ఆయన సోమవారం మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆయన ఏమన్నారంటే..

గత ఐదేళ్లు టెర్రరిస్ట్‌లా జగన్ రెడ్డి రాష్ట్రాన్ని పరిపాలించారు.. జగన్ రెడ్డి పాలనలో ఎవరికి నిద్రలేదు. కార్యదక్షుడు, స్నేహశీలి, నిరాడంబరుడు, నిగర్వి, 40 ఏళ్ళు రాజకీయాల్లో ఉండి ఏపీ ఘనతకు పాటుపడిన ఏకైక వ్యక్తి చంద్రబాబు! అలాంటి వ్యక్తిని ఏవిధమైన తప్పు లేకుండా అక్రమ కేసులో అరెస్ట్ చేసి, రాజమండ్రి సెంట్రల్ జైల్ కు తరలించారు. 53 రోజులు సెంట్రల్ జైల్లో పెట్టి హింసించారు. జగన్ చేసిన తప్పులను కప్పిపుచ్చుకోవడానికే చంద్రబాబును అరెస్ట్ చేశారు. స్కిల్ డెవలప్ మెంట్ ఎందుకుపెట్టారో రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు స్కిల్ డెవలప్ మెంట్ ను ఏర్పాటు చేస్తే.. ఆ స్కిల్ డెవలప్ మెంట్ లో రూ. 3,000 వేల కోట్లు అక్రమం జరిగిందని నెపం వేసి అక్రమంగా అరెస్ట్ చేశారు. 22 నెలల ముందే కేసు నమోదు చేసి, ఎన్నికల ముందు అరెస్ట్ చేశారు. మొదట రూ.3 వేల కోట్లు అవినీతి అని.. తరువాత 300 కోట్లు అని.. మళ్ళీ 30 కోట్లు అని.. చివరకు 30 పైసలు కూడా తేల్చలేకపోయారు. కొండను తవ్వి ఎలుకను పట్టినట్టు వ్యవహరించడం తప్పా.. ఏమీ లేదు.

ఆ కేసులో చంద్రబాబు నాయుడు ప్రమేయం లేదని న్యాయస్థానాలు చెప్పినా.. కక్ష పూరితంగా చంద్రబాబును పేరు చేర్చి అరెస్ట్ చేశారు. పోలీసు వ్యవస్థను అడ్డం పెట్టుకుని చట్టాన్ని చుట్టంలా మార్చుకున్నారు జగన్ రెడ్డి. జగన్ రెడ్డి తన తప్పుల నుండి దొరక్కుండా ఉండేందుకు ఎవరి మాన, ప్రాణాలనైన తీస్తారు. అమరావతిలో ఇన్ సైడ్ ట్రేడింగ్ అని అబద్ధపు ప్రచారం చేయించారు. నాడు విజిలెన్స్ ఎన్ఫోర్స్ మెంట్ డీజీ గా ఉన్న కొల్లి రఘురామిరెడ్డి చట్టాన్ని తన చేతుల్లోకి తీసుకుని ఈ తంతును సాగించారు. రాష్ట్ర ప్రజల కోసం అహర్నిశలు పనిచేసిన వ్యక్తి చంద్రబాబు పట్ల ఇంత క్రూరంగా వ్యవహరించారు. అమరావతిని నిర్మించి, అభివృద్ధిలో దేశం తలెత్తుకునేలా చేయాలని చూసిన వ్యక్తి చంద్రబాబుకు మంచి పేరు వస్తుందనే వైసీపీ నేతలకు కుట్రకు తెరతీసి అరెస్ట్ చేశారు.

రాష్ట్రంలో ఉన్న వనరులు అన్నీ దోచేశారు.. ల్యాండ్, వైన్, మైన్, శ్యాండ్ ఇలా దేన్నీ వదలకుండా దోచుకున్నారు. నాసిరకం మద్యంతో రాష్ట్రంలో ఉన్న ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడారు. నాడు ఇంట్లోనుండి బయటకు వస్తే ప్రజల ప్రాణాలకు రక్షణలేదు. జగన్ రెడ్డి మంత్రివర్గంలో ఉన్న మంత్రులు.. రాష్ట్రంలో ఉన్న ప్రజలు, టీడీపీ కార్యకర్తలపై దాడులు చేశారు. మేమూ... మా నాయకుడికి బిడ్డల్లా ఉంటాం.. ఎవరైతే పార్టీ జెండాను మోసారో వారంతా ప్రజలకు సేవకుల్లా పనిచేస్తారే కాని.. జగన్ రెడ్డి ఆయన అనుచరుల్లా ప్రజలను దోచుకోరు. జగన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉండగా ఎక్కడ చూసినా అరాచకాలు ఆగడాలే... రైతుల మధ్య కూడా గొడవలు పెట్టిన పాలన వైసీపీది. రెవెన్యూను చేతిలో పెట్టుకుని దాష్టీకంగా పనిచేశారు. వైసీపీలో జరిగిన తప్పిదాలను పరిష్కరించి భూ తగాదాలను పరిష్కరించేందుకు గ్రామాల్లో రెవెన్యూ సదస్సులను పెట్టేందుకు నిర్ణయించాం.

నాల్గోవసారి చంద్రబాబు ముఖ్యమంత్రి పదవి చేపట్టాక



ప్రజలు సంతోషంగా ఉన్నారు. మేనిఫెస్టోలో చెప్పిన హామీలన్నీ తూచా తప్పకుండా అమలు చేస్తున్నాం. పింఛన్ పెంచి ఇస్తామని చెప్పాం.. అలాగే ఇచ్చాం. ఏ స్కిల్ డెవలప్ మెంట్ కేసులో అయితే చంద్రబాబును అక్రమంగా అరెస్ట్ చేశారో.. అదే స్కిల్ డెవలప్ మెంట్ తో ప్రతి ఒక్కరికి ఉద్యోగం ఇచ్చేలా స్కిల్ సెన్సెస్ కు కేబినెట్ లో ఆమోదం తెలిపారు. ఎన్నికల్లో చెప్పినట్టే అన్నక్యాంటీన్లు ఓపెన్ చేశాం... ఫ్రీ ఇసుక పాలసీ తెచ్చాం. నాడు బాత్రూం కట్టుకోవాలన్న ఇసుక దొరకని పరిస్థితి. నేడు రాష్ట్రం నుండి ఒక్క స్పూన్ ఇసుక కూడా ఇతర రాష్ట్రాలకు పోవడంలేదు. వందేళ్ళలో ఎప్పుడూ లేనివిధంగా వర్షం పడి ప్రజల అల్లాడుతుంటే నేనున్నానంటూ చంద్రబాబు ప్రజలకు అభయ హస్తం ఇచ్చారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా యంత్రాంగాన్ని పరుగులు పెట్టించి ప్రజలను కాపాడిన ఘనత చంద్రబాబుదే. ప్రజలకు ఇబ్బంది లేకుండా ఆకలిదప్పికలతో ప్రజలు అల్లాడకుండా.. చంద్రబాబు కేబినెట్ మంత్రులందరినీ వరద ప్రాంతాల్లో మోహరించారు.. వార్డుకోక ఎమ్మెల్యేను ఏర్పాటు చేసి సేవలు అందించారు.

ఏ రాష్ట్రంలో ఏ రాజకీయ పార్టీకి ఇవ్వని మ్యాన్ డేట్ ఇచ్చారంటే.. .ప్రజలకు చంద్రబాబుపై ఏవిధమైన విశ్వాసం ఉందో అర్థం చేసుకోవాలి. ప్రజలకు సంక్షేమ పథకాలు నూటికి నూరుశాతం అందేలా మేం పనిచేస్తాం. మా పాలనలో ఎక్కడా కక్షలకు కార్పణ్యాలకు చోటు ఉండదు. జగన్ రెడ్డి టైంలో అపోజిషన్ పార్టీనే లేకుండా చూడాలని పనిచేశారు. ఇప్పుడు మేం స్నేహ హస్తం ఇస్తున్నాం. 1వ తారీఖీ వచ్చిందంటనే నేడు ఫింఛన్ డే అంటున్నారు.. 31 వ తారీఖునే పింఛన్ ఇచ్చిన ఘనత కూడా కూటమిదే. కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి ఏవిధమైన సంక్షేమ ఫలాలు అందాలో వాటన్నింటిని ప్రజలకు అందిస్తాం. గత ఐదేళ్లు ఎన్నో దాడులు చేసినా.. హత్యాయత్నం కేసులు పెట్టినా ఆవగింజంత ధైర్యం కోల్పోకుండా చంద్రబాబు నాయకత్వం కింద పనిచేశాం. ముఖ్యమంత్రి హోదా కోల్పోయి మూడు నెలలు కాకముందే ప్రజలను విడిచి పెట్టి బెంగళూరుకు మకాం మార్చిన వ్యక్తి జగన్ రెడ్డి. వరద బాధితులు కష్టాల్లో ఉంటే నామమాత్రపు పర్యటనలు చేసి జగన్ రెడ్డి.. వాగులు, వంకలు, స్పిల్ వేకు, గేట్లకు కూడా తేడా తెలియకుండా అర్థం పర్థం లేకుండా మాట్లాడుతున్నారు. రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరాన్ని ఏవిధంగా నాశనం చేశారో అందరికీ తెలుసు.

స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఏవిధమైన అవగాహన లేని వ్యక్తి ముఖ్యమంత్రిగా పనిచేసిన అర్హత ఉందంటే అది జగన్ రెడ్డికే దక్కుతుంది. 11 సీట్లు ఇచ్చి ప్రతిపక్ష హోదా కూడా లేకుండా చేసిన జగన్ కు ఇప్పటికైనా సిగ్గూశరం ఉంటే ఎమ్మెల్యేగా గెలిపించిన ప్రజల కోసం పనిచేయాలి. రాబోయే రోజుల్లో 11 సీట్లు 1 సీటు కావచ్చు.. ఇప్పటికైనా జగన్ మనిషిగా మారాలి. ఇలాంటి విపత్తులు గతంలో వచ్చినప్పుడు కేంద్రం నుండి ఒక్క నాయకుడినైనా మీరు తీసుకు వచ్చారా? దేశమంతా నేడు ఏపీ వైపు చూస్తున్నారు.. కేంద్ర మంత్రులు వచ్చి పరిశీలించి వెళ్తున్నారు. ప్రతి ఒక్కరూ సంఘీభావం తెలుపుతూ.. మేము సైతం... అంటూ వందలాది కోట్లు విరాళం ఇస్తున్నారు. పచ్చకామెర్లోడికి లోకమంతా పచ్చగా కనిపించినట్లు అబద్ధపు నిందలు వేయడం తప్ప.. మీకు ఏమి చేతగాదు. ఇకనైనా బుద్ధి తెచ్చుకుని మీకు ఓట్లు వేసిన ప్రజల కోసం పనిచేసి మీ ఉనికి కాపాడుకోండి.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ | మంగళవారం 10, సెప్టెంబర్ 2024

ముంబై సినీనటి జిత్వానికి న్యాయం చేయాలని కోరుతూ ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబునీ కలిసిన మహిళా సంఘం నేతలు త్వరలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని కలిసి బాధిత మహిళను వేధించిన ఐపీఎస్ అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు






విజయవాడ ప్రకాశం బ్యారేజి మరమ్మత్తు పనులు పరిశీలించి నదిలో పడవలు తొలగింపు.. పనుల ప్రగతి గురించి బేకమ్ ప్రతినిధులను అడిగి తెలుసుకున్న బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత



విజయవాడ 41వ డివిజన్ ముంపు ప్రాంతంలో ఇన్ఛార్జ్‌గా పరిస్థితి చక్కదిద్దిన తరువాత తిరిగి పరిశీలిస్తున్న కనిగిరి ఎమ్మెల్యే Dr.ముక్కు ఉగ్రనరసింహారెడ్డి



ముఖ్యమంత్రి సహాయనిధికి రూ.కోటి విరాళం అందజేసిన ఎం SciеGen Group కంపెనీ ప్రతినిధులు. జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి చెక్కును అందజేసిన ప్రతినిధులు.



విశాఖపట్నానికి చెందిన జీఎమ్ఆర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చల్లా ప్రసన్న సీఈఓ మనోమేరాయ్ కలిసి రూ.2.5 కోట్లు



వెల్ జాన్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ అధినేత వెలమాటి జనార్ధన్ రావు రూ.1 కోటి






# జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో ఏపీ తరపున కీలక ప్రతిపాదనలు

**- ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ వెల్లడి**

ఢిల్లీ,మహానాడు: జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో ఏపీ తరపున కొన్ని కీలక ప్రతిపాదనలు చేసినట్టు ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ వెల్లడించారు. మొత్తం ఎనిమిది అంశాలపై జీఎస్టీ కౌన్సిల్ ఎదుట ప్రతిపాదనలు ఉంచామని చెప్పారు. ఇంకా... ఆయన ఏమన్నారంటే.. పేదలకు ఊరటనిచ్చేలా, కొన్ని కీలక రంగాలకు ప్రోత్సహం ఇచ్చేలా వివిధ అంశాల్లో జీఎస్టీ వెసులుబాట్లు కోరుతూ ప్రతిపాదనలు. ఏపీకి లబ్ది చేకూరేలా కొన్ని అంశాలపై జీఎస్టీ మినహాయింపులను కోరాం..

వచ్చే జీఎస్టీ కౌన్సిల్ సమావేశాన్ని ఏపీలో నిర్వహించాలని జీఎస్టీ కౌన్సిల్ నిర్వాహకులకు ఆహ్వానించాం.. ఏపీ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల కార్పొరేషన్ సేవలపై ఉన్న జీఎస్టీని మినహాయించాలి. మద్యం తయారీలో వినియోగించే ఎక్స్ట్రా న్యూట్రల్ ఆల్కహాల్ ను జీఎస్టీ నుంచి మినహాయించి వ్యాట్ పరిధిలోకి తేవాలి. జీవిత, ఆరోగ్య బీమాలపై 15 శాతంగా ఉన్న జీఎస్టీని 5 శాతానికి తగ్గించాలి. వృద్ధులు, మానసిక వికలాంగులకు జీవిత, ఆరోగ్య బీమాలపై ఉన్న జీఎస్టీ పన్నును మినహాయించాలి.

ఆరోగ్య, జీవిత బీమాలపై జీఎస్టీలో వెసులుబాటు కల్పిస్తే సామాన్య ప్రజలకు భారం తగ్గుతుంది. ఎలక్ట్రిక్ వాహనాల విడి భాగాలపై ప్రస్తుతం 18 శాతంగా ఉన్న జీఎస్టీని 5 శాతానికి కుదించాలి. ఈవీ ఛార్జింగ్ స్టేషన్ల పైనా జీఎస్టీని తగ్గించాలి.

ఈవీ రంగానికి జీఎస్టీ నుంచి వెసులుబాట్లు కల్పిస్తే పర్యావరణహిత సమాజం ఏర్పడడానికి మరింత ఊతమిచ్చినట్లు అవుతుంది. జీఎస్టీ చట్టం సెక్షన్ 16(4) ఉన్న ఇబ్బందులను తొలగించి.. ట్యాక్స్ పేయర్స్ ప్రయోజనాలను కాపాడాలి. విద్యా సంస్థలు, యూనివర్శిటీల్లో శాస్త్ర సాంకేతికతను ప్రోత్సహించేందుకు వచ్చే గ్రాంట్లపై జీఎస్టీ నుంచి మినహాయించాలి.

- కులగణన కాంగ్రెస్ తోటే సాధ్యం
- అందుకు రాష్ట్ర ప్రభుత్వం సన్నద్ధం
- కులగణనకు భావి ప్రధాని రాహుల్ గాంధీ దిశానిర్దేశం
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అందుకు సానుకూలం
- కాంగ్రెస్ హయాంలోనే ఓ.బి.సి లకు సముచిత స్థానం
- నిరంజన్‌తో బి.సి కమిషన్‌కు హుందాతనం
- బి.సి కమీషన్ పాలక వర్గం ప్రమాణ స్వీకారంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- హాజరైన వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి
- సీనియర్ కాంగ్రెస్ నేత వి.హనుమంతరావు తదితరులు

# సామాజిక న్యాయానికి కాంగ్రెస్ పెద్ద పీట

హైదరాబాద్, మహానాడు: సామాజిక న్యాయానికి కాంగ్రెస్ పార్టీ పెద్ద పీట వేస్తుందని రాష్ట్ర నీటిపారుదల మరియు పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. కులగణన కాంగ్రెస్ పార్టీతో మాత్రమే సాధ్యపడుతుందని స్పష్టం చేశారు.

అందుకు రాష్ట్ర ప్రభుత్వం సన్నద్ధంగా ఉందన్నారు. ఇప్పటికే కులగణనకు భారత బావి ప్రధాని రాహుల్ గాంధీ దిశానిర్దేశం చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు.సోమవారం సాయంత్రం ఖైరతాబాద్ లో రాష్ట్ర బి.సి కమిషన్ పాలకవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమానికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాలుగు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీ పట్ల అంకిత భావంతో పని చేస్తున్న నిరంజన్ తో బి.సి కమిషన్ చైర్మన్






హోదాకు హుందాతనం వస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. త్యాగం,నిజాయతీ నిబద్ధతలే నిరంజన్‌కు ఇంతటి ఉన్నతి స్థానం దక్కిందన్నారు. అటువంటి కమిషన్‌కు చైర్మన్‌గా నియమితులైన నిరంజన్ ఆధ్వర్యంలో జరగబోయే కులగణనకు నాతో సహా రాష్ట్ర మంత్రివర్గం,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కలు తప్పకుండా సహకరిస్తారన్నారు. జాతీయ స్థాయిలో కులగణనకు కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ,ఏ.ఐ. సి.సి అధ్యక్షుడు ఖర్గేలు ఆమోదించిన విషయాన్ని ఆయన ఉటంకించారు.

ఇప్పటికే కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చట్టసభలతో పాటు ప్రతి వేదిక మీద కులగణన అంశాన్ని ప్రధానంగా ప్రస్తావించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ హయంలోనే ఓ.బి.సి లకు సముచిత స్థానం ఉంటుందన్నారు.

పదవులతో పాటు పథకాలలోనూ ఓ.బి.సి లకు పెద్ద పీట వేసేది కాంగ్రెస్ పార్టీ ఒక్కటేనన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ సామాజిక న్యాయానికి కట్టుబడి ఉంటుందన్నారు.రాష్ట్ర కాంగ్రెస్ పార్టీలో అత్యంత ప్రతిష్టాత్మకమైన పి.సి.సి అధ్యక్ష పదవిని బి.సి లకు కేటాయించిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు.భవిష్యత్ లోనూ బి.సి లకు కాంగ్రెస్ పార్టీ వెన్నుదన్నుగా నిలుస్తోందన్నారు.అందుకు బి.సి లు సంఘటితమై కాంగ్రెస్ పార్టీకి ,భవిష్యత్ ప్రధాని రాహుల్ గాంధీకి అండగా ఉండాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో వ్యవసాయ మరియు రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ యం.కోదండ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నేత మాజీ పి.సి.సి అధ్యక్షుడు వి.హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

# విషం చిమ్మడమే వైసీపీ పనిగా పెట్టుకుంది

(మొదటిపేజీ తరువాయి..)

సింగ్ నగర్ ఫ్లై ఓవర్ వద్ద బాధిత ప్రజలతో మాట్లాడి ప్రభుత్వం నుండి అందుతున్న సహాయక చర్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అక్కడ సీఎం



మాట్లాడుతూ....అర్బన్ యాప్ వినియోగంపై ప్రజల్లో చైతన్యం పెంచుతామన్నారు. సర్వస్వం కోల్పోయిన వారికి జతబట్టలు ఇస్తామని హామీ ఇచ్చారు. ఆప్కో, ఇతర సంస్థల వద్ద వస్త్రాలు తెచ్చి పంపిణీ చేస్తామన్నారు. వరద బాధితులకు అన్ని రకాలుగా అండగా ఉంటామని, అధిక వర్షాలు, గత పాలకుల పాపాలు ఇప్పుడు ప్రజలకు శాపంగా మారిందన్నారు.

బుడమేరు నుంచి కొల్లేరుకు నీళ్లు వెళ్లకుండా కబ్జాలు చేశారన్నారు. సర్వశక్తులు ఒడ్డి ప్రజలను ఆదుకున్నామని, వైసీపీ



నాయకుల అనుచరులకు చెందిన భారీ బోట్లు వరద సమయంలో నదిలోకి ఎలా వచ్చాయని ప్రశ్నించారు. బోట్లకు లంగరు ఎందుకు వేయలేదని ప్రశ్నించారు. ప్రతి రోజు మాపై విషం చిమ్ముతున్నారని, అయినా తనకు 7 లక్షల మంది వరద బాధితుల కష్టాలే కనిపిస్తున్నాయన్నారు.

వరద బాధితులకు మనోధైర్యం ఇవ్వాలనేదే తన లక్ష్యమని, వరద ప్రాంతాల్లోని ఇళ్లలోని వస్తువులన్నీ పాడైపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. వాహనాలను కూడా మరమ్మతు చేసేందుకు కృషి చేస్తున్నామని వివరించారు.

అనంతరం అక్కడి నుండి కలెక్టరేట్ వెళ్లి అధికారులతో సమీక్షించారు.

# భారీ వర్షాలు, వరదలపై మరింత అప్రమత్తత అవసరం

(మొదటిపేజీ తరువాయి..)

పూర్తి అయ్యిందని తెలిపిన అధికారులు

- అంటువ్యాధులు ప్రబలకుండా పూర్తి స్థాయిలో పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలి
- మెడికల్ క్యాంపులు కొనసాగించాలని సూచన
- వరద ప్రభావిత ప్రాంతాల్లో మిగిలిన అయిదు టవర్ల పరిధిలో కూడా సిగ్నల్స్ పునరుద్ధరణ త్వరగా చేపట్టాలి
- ఎర్రకాల్వకు వరద ఎక్కువగా వచ్చే అవకాశం ఉంది. డ్రోన్ ద్వారా బ్రీచ్ పాయింట్స్ కూడా గుర్తించాలి
- ఏలేరు రిజర్వాయర్ లోకి వచ్చే ఇన్ ఫ్లో...అవుట్ ఫ్లో బ్యాలెన్స్ చేసుకోవాలి.
- ముందస్తు చర్యలు తీసుకోవడం వల్ల ప్రాణ, ఆస్తి నష్టాన్ని నివారించవచ్చు.
- ఏలేరు రిజర్వాయర్ కెనాల్స్ పరిధిలో గండ్లు పడే అవకాశం ఉన్న మూడు ప్రదేశాలను గుర్తించామని సీఎం దృష్టికి తీసుకొచ్చిన కలెక్టర్. తక్షణమే మరమ్మతులు చేయాలని ఆదేశించిన సీఎం
- ధవళేశ్వరం వద్ద నిన్న మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేశామని, నీటి ప్రవాహం తగ్గడంతో అది ఉపసంహరించామని సీఎంకు తెలిపిన తూర్పుగోదావరి కలెక్టర్.
- విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో ప్రస్తుత పరిస్థితిని ముఖ్యమంత్రికి వివరించిన కలెక్టర్లు.



11

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ | మంగళవారం 10, సెప్టెంబర్ 2024



జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్. రెండోసారి హైదరాబాద్ సీపీగా బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో సీఎంను కలిసి కృతజ్ఞతలు తెలిపిన సీవీ ఆనంద్.



వదర బాధితుల కోసం సీఎం సహాయ నిధికి మేఘా ఇంజనీరింగ్ ఇన్ఫ్రా స్ట్రక్చర్స్ లిమిటెడ్ రూ.5 కోట్లు విరాళం అందించింది. సీఎం చంద్రబాబు నాయుడుని విజయవాడలోని కలెక్టరేట్‌లో మేఘా సంస్థ ఎండీ కృష్ణారెడ్డి, డైరెక్టర్ సుబ్బయ్య రూ.5 కోట్ల చెక్కును అందించారు. మాలకొండయ్య రూ.5 లక్షలు, శ్రీ ఇషా రెటీనా ఫౌండేషన్ ఐ హాస్పిటల్ అధినేత కొండా రాజేష్ రూ.1 లక్ష, కొండపల్లి చంద్రశేఖర్ రెడ్డి రూ.50 వేలు విరాళం అందించారు. వీరిని సీఎం చంద్రబాబు అభినందించారు.

## బాబు మాజీ పీఎస్ శ్రీనివాస్‌పై

# సస్పెన్షన్ ఎత్తివేత

- సస్పెన్షన్ కాలాన్ని రెగ్యులరైజ్ చేస్తూ ఉత్తర్వులు
- ఏడాది తర్వాత సస్పెన్షన్ ఎత్తివేత
- క్లీన్‌చిట్ ఇచ్చిన ఐఏఎస్‌ల కమిటీ
- పెండ్యాలను వేధించిన జగన్ సర్కార్
- మనీ లాండరింగ్ తప్పుడు ఆరోపణతో సస్పెండ్
- ఆధారాలు చూపలేక చేతులెత్తేసిన జగన్ సర్కారు
- సర్కారుకు దరఖాస్తు చేసుకున్న శ్రీనివాస్
- మూడునెలలు పరిశీంచిలన ఐఏఎస్‌ల కమిటీ
- సస్పెన్షన్ ఎత్తేస్తూ సర్కారుకు సిఫార్సు

(సుబ్బు)

చంద్రబాబునాయుడు వద్ద ముఖ్యమంత్రి, ప్రధాన ప్రతిపక్ష నేత హోదాలో సుదీర్ఘకాలం వ్యక్తిగత కార్య దర్శిగా పనిచేసిన పెండ్యాల శ్రీనివాస్‌పై జగన్ సర్కారు అక్రమంగా విధించిన సస్పెన్షన్‌ను ప్రభుత్వం తాజాగా ఎత్తేసింది. అందుకోసం 3 నెలల క్రితం వేసిన ఐఏఎస్ కమిటీ, శ్రీనివాస్‌పై విధించిన సస్పెన్షన్‌ను రద్దు చేయాలని ప్రభుత్వానికి సూచించింది. దానితో ఆయన ఏడాది సస్పెన్షన్ కాలాన్ని, రెగ్యులరైజ్ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వు జారీ చేసింది. శ్రీనివాస్ ప్లానింగ్ డిపార్టు మెంట్‌లో జాయింట్ కలెక్టర్ హోదాలో పని చేస్తున్నారు.

చంద్రబాబుకు అత్యంత నమ్మకస్తుడైన కారణంగా శ్రీనివాస్‌ను, గత జగన్ ప్రభుత్వం మనీలాండరింగ్ కేసు పేరుతో సస్పెండ్ చేసింది. అయితే ఆ ఆరోపణలను ఇప్పటిదాకా నిరూపించలేకపోయింది. కానీ ఏడాదిపాటు ఆయన కుటుంబాన్ని మానసికంగా వేధింపులకు గురిచేసింది. వివిధ కంపెనీల నుంచి చంద్రబాబునాయుడుకు వచ్చిన నిధులను, ఆయన ద్వారా తీసుకున్నారన్నది జగన్ ప్రభుత్వ ఆరోపణ.

కాగా అధికారం మారిన నేపథ్యంలో.. తనపై విధించిన సస్పెన్షన్ తొలగించాలని, గత ప్రభుత్వం కక్షసాధింపుల కోసమే తనపై సస్పెన్షన్ విధించిందంటూ శ్రీనివాస్ ప్రభుత్వానికి మూడు నెలల క్రితమే దరఖాస్తు చేసుకున్నారు. సహజంగా సీఎం చంద్రబాబునాయుడు వద్ద సుదీర్ఘకాలం పీఎస్‌గా పనిచేసిన అధికారి దరఖాస్తు, పంచకల్యాణి గుర్రం కంటే వే గంగా కదలాలి. వెంట వెంటనే అన్ని స్థాయుల్లోనూ సంతకాలు అయిపోవాలి. కానీ బాబు సర్కారు, శ్రీనివాస్ విషయంలో నిబంధనల ప్రకారమే వ్యవహరించింది.

నలుగురు జాయింట్ సెక్రటరీలు, జీఏడీ క్యాబినెట్ సెక్రటరీతో కూడిన ఒక కమిటీకి శ్రీనివాస్ వ్యవహారాన్ని అప్పగించింది. వారు 3 నెలల పాటు శ్రీనివాస్‌ను విచారించి, ఆయన వద్ద ఉన్న ఆధారాలు పరిశీలించారు. అన్నీ



విచారించిన కమిటీ.. గత ప్రభుత్వం చేసిన ఆరోపణలు రుజువు కాకపూవడంతో, శ్రీనివాస్ సస్పెన్షన్ ఎత్తేయని ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. దానికి ఇంత కాలం పట్టింది.

అదే జగన్ సర్కారులో అయితే.. నిబంధనలు పక్కనపెట్టి, అనుకున్న వారికోసం కేవలం రోజుల్లోనే ఫైళ్లు పంచకల్యాణి గుర్రంలా పరుగులు తీసేవి. అదే జగన్-చంద్రబాబుకూ తేడా. ఐఏఎస్ అధికారులతో కమిటీ వేయడం ద్వారా, ప్రభుత్వం నిబంధనల ప్రకారమే వ్యవహరించిందన్న సంకేతాలు పంపినట్లయింది.

కాగా ఇప్పటివరకూ ఉమ్మడి రాష్ట్రంలో ఏ సీఎం వద్ద పనిచేసిన పీఎస్ స్థాయి అధికారులపై, తర్వాత వచ్చిన ఏ ప్రభుత్వం చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. వైఎస్ నుంచి అంతకుముందు పనిచేసిన ముఖ్యమంత్రులెవరూ, ఆ స్థాయికి దిగజారలేదు. చివరికి సీఎంఓలో పనిచేసిన ఐఏఎస్‌లపైనా చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. కాకపోతే వారికి అప్రాధాన్య పోస్టింగులు ఇవ్వడమో, అసలు పోస్టింగు లేకుండా చేయడం వరకే పరితమయ్యేవారు. కానీ జగన్ తొలిసారిగా ఒక పీఎస్ స్థాయి అధికారిపై కక్షసాధించిన వైనం.. ఆయన స్థాయి తక్కువ తనం, కక్షసాధింపు మనస్తత్వానికి అద్దం పట్టింది.

# గండ్లు పూడ్చివేతతో తగ్గిన బుడమేరు లీకేజీ!

- అధికారులతో మంత్రి లోకేష్ సమీక్ష

విజయవాడ, మహానాడు:

బుడమేరుకు పూర్తిస్థాయిలో గండ్లు పూడ్చివేత ఫలితంగా లీకేజీ తగ్గింది. బుడమేరుకు వస్తున్న వరద ఉద్ధృతిపై ఎప్పటి కప్పుడు అధికారులతో మంత్రి నారా లోకేష్ సమీక్షిస్తున్నారు. ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తో సమన్వయం చేసుకుంటూ పనులు మరింత వేగవంతం అయ్యేలా లోకేష్ చర్యలు చేపట్టారు. దీంతో గండ్లు పడిన చోట 500 క్యూసెక్కుల నుండి 200 క్యూసెక్కుల కు సీపేజ్ లీకేజీ తగ్గింది.

### జియో మెంబ్రేన్ షీట్ వినియోగం

సంపూర్ణంగా లీకేజ్ అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు. దీంతో అధికారులు జియో మెంబ్రేన్ షీట్ వినియోగిస్తున్నారు. సాయంత్రానికి పూర్తి స్థాయిలో లీకేజీని అరికట్టేందుకు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టారు. బుడమేరకు వస్తున్న వరదను అంచనా వేస్తూ గండ్లు పూడ్చిన చోట కట్టఎత్తు పెంచే పనులు వేగవంతం చేస్తున్నారు. ఇప్పటికే గండ్లు పడిన చోట 5.7 మీటర్ల ఎత్తు పెంచారు. మరో 0.3 మీటర్ల ఎత్తు పెంచితే ప్రస్తుత కట్ట స్థాయికి పనులు పూర్తవు తాయి. ఎప్పటికప్పుడు బుడమేరు వద్ద జరుగుతున్న పనులను



డ్రోన్ ద్వారా పర్యవేక్షిస్తూ పనులు వేగవంతం చేయడానికి వివిధ శాఖల అధికారులతో లోకేష్ సంప్రదిస్తున్నారు. మరోపక్క వరద బాధితులకు అందుతున్న సహాయం, నష్ట పరిహార అంచనా పై ప్రత్యేక దృష్టి పెట్టారు. ఇతర శాఖల మంత్రులతో సమన్వయం చేసుకుంటూ నష్టపరిహార అంచనా పక్కాగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. మొత్తం 36 మంది ప్రజాప్రతినిధు లను నష్ట అంచనా పర్యవేక్షణకు నియమించారు.

# రూ.13,35,450 విలువ గల పశుదాణా పంపిణీ

- సంగం డెయిరీ ఛైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్

కొల్లూరు, మహానాడు:

కృష్ణానది వరద నీరు బాగా పెరిగి కృష్ణా బ్యారేజి దిగువున ఉన్న లోతట్టు ప్రాంతాలైన కొల్లూరు, భట్టిప్రోలు, రేపల్లె ప్రాంతాల్లోని గాజుల్లంక, పెసర్లంక, పెదలంక, చింతల్లంక, ఈపూర్లంక, సుగ్గుంలంక, చిలుముర్లంక, కనిగి ర్లంక, అన్నవరపులంక, కొత్తూర్లంక పంట పొలాలు వరద ముంపునకు గురయ్యాయి. దీంతొ పశువులమేతకు బాగా ఇబ్బంది ఏర్పడింది. పశుగ్రాస కొరతను దృష్టిలో ఉంచుకొని సంగం డెయిరీ చైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ పాడిరైతులకు సంగం డెయిరీ నుండి రూ. 13,35,450 ల విలువ గల పశు దాణాను రైతులకు పంపిణీ చేశారు.

ఓలేరు బీఎంసీ పరిధిలో భట్టిప్రోలు మండలంలోని 11 గ్రామాల్లోని 436 మంది పాడి రైతులకు, రేపల్లె మండలంలో 2 గ్రామాల్లోని 150 మంది పాడి రైతులకు, కొల్లూరు మండలంలోని 4 గ్రామాల్లోని 213 మంది పాడి రైతులకు, చల్లపల్లి మండలంలోని ఆముదార్లంక గ్రామంలోని 39 మంది పాడి రైతులకు, జంపని బీఎంసీ పరిధిలో కొల్లూరు మండలంలోని 10 గ్రామాల్లోని 371 మంది పాడి రైతులకు, కొల్లిపర మండలంలో పాతబొమ్మువారిపాలెం గ్రామంలో 29 మంది పాడి రైతులకు, ఉంగుటూరు బీఎంసీ పరిధిలో తుళ్ళూరు మండలం హరిశ్చంద్రాపురం గ్రామంలోని 42 మంది పాడి



రైతులకు, అలాగే అమరావతి మండలంలోని వైకుంఠపురం, పెదమద్దూరు, చావపాడు గ్రామాల్లోని 225 మంది పాడి రైతులకు మొత్తం 58 టన్నుల పశుదాణాను పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమాల్లో సంబంధిత పాలకవర్గ సభ్యులు నర్రా వెంకట కృష్ణ ప్రసాద్, జ్ఞానానంద భగవాన్, వలివేటి ధర్మారావు, కంచర్ల శివరామయ్య, సంగం డెయిరి పి అండ్ ఐ. జి.ఎం . కొల్లి వేంకటేశ్వర ప్రసాద్, మేనేజర్లు పాతూరి ఆదినారాయణ, గోపి పాల్గొన్నారు. రైతు సేవలో ఎప్పుడూ సంగం డెయిరీ ముందు ఉంటుందని ఛైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ తెలిపారు.









# బాధితుల బాధలు తీరుస్తున్న బాబు 'టెక్నాలజీ'

- వరద విపత్తు సహాయక చర్యల్లో డ్రోన్ల వినియోగం దేశానికే ఆదర్శం
- ఆహారం, నీరు, మందులను సుదూర గృహాలకు చేర్చడంలో డ్రోన్ల సేవలు భేష్
- బుడమేరు గండ్లను పూచే పనుల్లోనూ కీలక పాత్ర పోషించిన డ్రోన్ సాంకేతికత
- పారిశుద్ధ్య కార్యక్రమాల్లోనూ భాగస్వామ్యం అయిన డ్రోన్లు
- డ్రోన్లు, రోబో జాకెట్లు, ఏఐ, డేటా ఆనలిటిక్స్.. సాంకేతికత సహకారంతో సహాయక కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లడంలో కార్యదక్షత చూపిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు
- భవిష్యత్తుకు గొప్ప పాఠాలుగా నిలిచిన వరద విపత్తు నిర్వహణ, సహాయక చర్యలు

విజయవాడ,మహానాడు:

బుడమేరు వరద విపత్తు నిర్వహణలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ ఆలోచనలకు అనుగుణంగా అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయో గించి దాదాపు ఏడు లక్షల మంది వరద బాధితులను రక్షించుకునే ప్రయత్నం చేయడం అత్యద్భుతం.

ప్రతి వార్డు ముంపులో ఉన్న సమయంలో సుదూరంగా ఉన్న ఇళ్లకు కూడా ఆహారం, నీళ్లు, మందులు సరఫరా చేసేందుకు వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశాల మేరకు వ్యవసాయంలో ఉపయోగించే పిచికారి డ్రోన్లను ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ పరిశోధన సంచాలకులు డా. పీవీ సత్యనారాయణ ఆధ్వర్యంలో డ్రోన్ నిపుణుడు, సీనియర్ శాస్త్రవేత్త, డా. ఎ.సాంబయ్య టీంతో అప్పటికప్పుడు 115 వ్యవసాయ డ్రోన్లను ఏపీ డ్రోన్ కార్పొరేషన్ ఎండీ దినేష్ సహకారం, సమన్వయంతో మార్పు చేయించి విపత్తుల నిర్వహణకు వాడటం ప్రపంచంలోనే మొట్టమొదటి ప్రయత్నంగా చెప్పుకోవచ్చు.

10 కిలోల బరువును మోయగల డ్రోన్లను ఉపయోగించి ఇప్పటివరకు దాదాపు లక్ష 30 వేల మందికి ఆహారపు పొట్లాలు, నీళ్లు, మందులు అందించడం జరిగింది. అదే విధంగా దాదాపు మూడు కెమెరా డ్రోన్లతో కొండపల్లి దగ్గర బుడమేరు గట్టు గండ్లను మంత్రి నారా లోకేష్ అనునిత్యం పర్యవేక్షించారు. ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామా నాయుడు సమన్వయంతో ఇరిగేషన్ అధికారులకు సూచన లిస్తూ త్వరితగతిన బుడమేరు గండ్లను పూడ్చి, వరద నీటిని నియంత్రించడంలోనూ డ్రోన్లు కీలక పాత్ర పోషించాయి.



ఇవే కాకుండా మరో 17 కెమెరా డ్రోన్లను వివిధ వరద ముంపు ప్రాంతాల్లో తిప్పుతూ ఎప్పటికప్పుడు ఎంత మేరకు నీరు తగ్గుతుంది? ఎక్కడెక్కడ నీరు పెరుగుతుంది? ఎక్కడ ఎక్కడ ఎలాంటి చర్యలు తీసుకోవాలి? అనే ప్రశ్నలకు సమాధానాలు తెలుసుకొని తగిన చర్యలు తీసుకోవడంలోని డ్రోన్లపాత్ర కీలకం. పారిశుద్ధ్య కార్యక్రమా ల్లోనూ డ్రోన్లు ఉపయోగపడ్డాయి. అంటువ్యాధుల వ్యాపించ కుండా స్ప్రేయింగ్ చేసేందుకు ఇది దోహదం చేశాయి. వరద విపత్తు సమయంలో వివిధ సహాయ కార్యక్రమాలకు డ్రోన్ టెక్నాలజీని వాడటం దేశానికే గర్వకారణం.

### ప్రజా ప్రతినిధుల సమష్టి భాగస్వామ్యం

వైద్య ఆరోగ్య శాఖామంత్రి సత్య కుమార్ యాదవ్ సమన్వయంతో వైద్య వ్యవస్థను క్రియాశీలం చేసి ముంపునకు గురైన ప్రాంత ప్రజల ఆరోగ్య రక్షణకు చర్యలు తీసుకోవడం జరిగింది. పురపాలక, పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ సమన్వయంతో డ్రోన్లను ఉపయోగించి వివిధ క్రిమిసంహారక మందులను వీధుల్లో చల్లిస్తూ 31 వార్డుల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలను వేగవంతం చేయించడం, మరోవైపు క్రస్ట్ గేట్ల నిపుణులు కన్నయ్య నాయుడు సాంకేతిక సలహాలు, సంప్రదింపులతో ప్రకాశం బ్యారేజ్ కి కౌంటర్ వెయిట్ కు త్వరితగతిన మరమ్మత్తులు చేపట్టటం, బుడమేరు వరదకు సంబంధించిన విపత్తు నుండి ప్రజలను రక్షించుకుంటూ ఎప్పటికప్పుడు డేటా సెంటర్లకు డేటాను తెప్పించుకొని డేటా అనలటిక్స్ తో నిర్ణయాలు తీసుకుంటూ సమర్థమైన, సమగ్రమైన విపత్తు నిర్వహణ చేపట్టటం భావితరాలకు మార్గదర్శకంగా నిలుస్తోంది.

హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత సమన్వయంతో విపత్తు ప్రాంతంలో నిరంతర ఆహారం తదితరాల సరఫరా కోసం పోలీస్ యంత్రాంగాన్ని సమర్థవంతంగా ఉపయోగిం చడం జరిగింది. రెవెన్యూ శాఖా మంత్రి అనగాని సత్య ప్రసాద్ సమన్వయంతో రెవిన్యూ శాఖ అధికారులు వివిధ రకాల నష్టాల అంచనాలను వేస్తూ ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయడం జరుగుతుంది.

ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ సమన్వయంతో విపత్తు నిర్వహణకు కావలసిన ఆర్థిక వనరులను సమకూర్చుకోవడం జరిగింది. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర, టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ యాదవ్, రాష్ట్ర గృహ నిర్మాణంబీ సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి.. ఇలా గౌరవ ప్రజాప్రతినిధులు, అధికారులు వరద ప్రభావిత ప్రాంతాల్లో రాత్రింబవళ్లు పనిచేస్తూ సమష్టి కృషితో ప్రజలకు అండగా నిలుస్తున్నారు. ఇలాంటి సమర్థమైన విపత్తు నిర్వహణ మన రాష్ట్రానికే కాకుండా.. ఇతర రాష్ట్రాలకు కూడా ఆదర్శనీయం. డ్రోన్లు, రోబో జాకెట్లు, డేటా అనలిటిక్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఇలా రకరకాల డిజిటల్ అప్లికేషన్స్ ను ఒకవైపు వరద నియంత్రణ చర్యల్లోనూ మరోవైపు ప్రజలను ఆపద నుంచి గట్టెక్కించే సహాయక చర్యల్లోనూ ఉపయోగిం చడం అనేది గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుభవానికి, కార్యదక్షతకు నిదర్శనం.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ | మంగళవారం 10, సెప్టెంబర్ 2024

# మేము సైతం...
# వరద బాధితులకు సాయం కోసం

- **సీఎం చంద్రబాబును కలిసి పెద్ద ఎత్తున విరాళాలు అందించిన పలువురు దాతలు**
- **వరద బాధితుల కోసం తోచిన సాయంతో ముందుకు రావాలన్న సీఎం పిలుపునకు భారీ స్పందన**

**అమరావతి,మహానాడు:**

వరద బాధితులను ఆదుకునేందుకు ప్రజల నుంచి అనూహ్య స్పందన లభిస్తోంది. ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళాలు వెల్లువలా వస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా వివిధ రంగాల్లో స్థిరపడిన తెలుగువారు బాధితులను ఆదుకునేం దుకు తమ వంతు చేయూతనిస్తున్నారు.

వరద బాధితులను అందే సహాయ చర్యలను నిత్యం పర్యవేక్షిస్తూ 9 రోజులుగా విజయవాడ కలెక్టరేట్ లోనే ఉంటున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కలిసి పలువురు విరాళాల చెక్కులను అందజేశారు. దాతలకు సీఎం అభినందనలు తెలిపారు. చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో వచ్చిన వరదలతో తీవ్రంగా నష్టపోయిన బాధితులను తిరిగి సాధారణ స్థితికి చేర్చేందుకు తమ వంతు సహకారం అందిస్తున్న వారికి సీఎం కృతజ్ఞతలు తెలిపారు.


## జీఎంఆర్, ఏఐజీ హాస్పిటల్స్ విరాళాలు

సీఎంను కలిసి విరాళాలు అందించిన వారిలో... విశాఖపట్నానికి చెందిన జీఎమ్ఆర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చల్లా ప్రసన్న, సీఈఓ మనోమేరాయ్ రూ.2.5 కోట్లు, %ూ×+% హాస్పిటల్స్ ఛైర్మన్ డాక్టర్ డి.నాగేశ్వరరెడ్డి రూ.1 కోటి(ఆన్ లైన్ ట్రాన్సాక్షన్), వెల్ జాన్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ అధినేత వెలమాటి జనార్ధన్ రావు రూ.1 కోటి చెక్కులను సీఎంకు అందించారు.

మెప్మా తరపున ఐఏఎస్ తేజ్ భరత్ రూ.1 కోటి, ప్రసాద్ సీడ్స్ అధినేత ప్రసాద్ రూ.50 లక్షలు, తణుకు ఎమ్మెల్యే అరిమిల్లి రాధాకృష్ణ ఆధ్వర్యంలో సింగపూర్ ప్రవాస తెలుగువారు రూ.17 లక్షల 50 వేలు, సిద్ధార్థ మెడికల్ కాలేజీ పూర్వవిద్యార్థి డాక్టర్ అమ్మన్న రూ.15 లక్షలు, పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు రూ.10 లక్షలు, ఎన్ఆర్ఐలు సురేష్ మానుకొండ, ఉప్పు వినోద్ బాబు, వరదా అమర్ రూ.10 లక్షలు అందించారు.

ఏపీ ప్రభుత్వ డాక్టర్స్ అసోసియేషన్ నుండి డాక్టర్ ఐ.బాబ్జి శ్యామ్ కుమార్ రూ.6 లక్షలు, బెస్ట్ ఆగ్రో లైఫ్ లిమిటెడ్ యాజమాన్యం సూర్యదేవరబాబు-వెంకట రమా ప్రసాద్ రూ.5 లక్షలు, వల్లూరి రవీంద్రనాథ్, తేజ్, రూ.5 లక్షలు, మండపేట నియోజవకర్గం నుండి రైస్ మిల్లర్స్ తరపున రూ.5 లక్షలు, ఛాంబరాఫ్ కామర్స్ తరపున రూ.1.5 లక్షలు, రోటరీ క్లబ్ తరపున రూ.75 వేలకు సంబంధించిన చెక్కులను ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు అందించారు. మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ రూ.5 లక్షలు, బెస్ట్ ఆగ్రోలైఫ్ లిమిటెడ్ సంస్థ రూ.5 లక్షలు, ది అలమూరు తాలూకా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ తరపున రూ.5 లక్షలు సీఎంకు అందజేశారు.

తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం రూ.4 లక్షలు, టి.సతీష్ రూ.3 లక్షలు, పాలడుగు పార్వతిదేవి రూ.3 లక్షలు, ప్రసాద్ నాయుడు రూ.2 లక్షల 116, గాంధీ-వసుమతి రూ.2 లక్షల 16లు, కొత్తపల్లి గాంధీ రూ.1 లక్ష, కెవిఎస్వీ ప్రసాద్ రూ.1 లక్ష, యలమంచిలి విమలాబాయ్ రూ.1 లక్ష, తోటకూర రాజారత్నం బాబు రూ.1 లక్ష, టి.కిషోర్ కుమార్ రూ.1,11,116లు అందించారు. గారపాటి శ్రీలక్ష్మీ రూ.1 లక్ష, పులి వెంకటేశ్వర్లు రూ.1 లక్ష, కె. ప్రభాకర్ రావు రూ.75 వేలు, కరణం పద్మజ బంగారపు ఉంగరం, దివ్యాంగుడు వి.బాబూరావు కెఆర్ జడ్పీహైస్కూల్ ఓల్డ్ స్టూడెంట్ రూ.50 వేలు, కరుసల శైలజా రూ.50 వేలు, ఏ.బాలాజీ ప్రసాద్ రూ.50 వేలు, జీఎన్.బీ.వీ.ప్రసాద్ రావు రూ.50 వేలు, చలసాని సుబ్బారావు రూ.40 వేలు, చలసాని భార్గవి రూ.32 వేలు, జి.సాంబశివరావు రూ.10 వేలు, ఆర్.రాధాకృష్ణ రూ.10 వేలు అందించారు.
































# విరాళాల వెల్లువ

**అమరావతి, మహానాడు:**

వరద బాధితులను ఆదుకునే నిమిత్తం విరాళాలు వెల్లువెత్తుతున్నాయి. మంత్రి లోకేష్‌కు సోమవారం పలువురు ప్రముఖులు విరాళాలు అందజేశారు. గూడురు ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్, నియోజకవర్గ టీడీపీ నేతలు కలిసి రూ.34,47,442 లు, హైదరాబాద్ కు చెందిన ప్రకాశ్ ఆర్ట్స్ ఛైర్మన్ సీడీవీ సుబ్బారావు రూ.25 లక్షలు, చంద్రగిరి నియోజకవర్గానికి చెందిన డాలర్స్ దివాకర్ రెడ్డి రూ.10 లక్షలు, విజయవాడకు చెందిన పీవీఎస్ లేబరేటరీస్ అధినేత పీవీ శేషయ్య రూ.10 లక్షలు, పెనమలూరుకు చెందిన ఎంవీఆర్ చౌదరి రూ.5 లక్షలు అందజేశారు. దాతలకు మంత్రి లోకేష్ కృతజ్ఞతలు తెలిపారు.

## విరాళాలు


**అమరావతి, మహానాడు:**

వరద బాధితులను ఆదుకునేందుకు మంత్రి నారా లోకేష్ ను కలిసి చెక్కులు పలువురు ప్రముఖులు చెక్కులు అందజేశారు. మచిలీపట్నంకు చెందిన ఎస్ఆర్ వై రామనాథ్ దేవీ ప్రసాద్ రూ.లక్ష, మచిలీపట్నంకు చెందిన ఎస్ఆర్ వై శిల్పా దేవి రూ.లక్ష, కాకినాడ చెందిన యునైటెడ్ ప్రైవేట్ ఎడ్యుకేషన్ సంస్థ అధినేత ఎమ్.శ్రీ విజయ్ రూ. 2 లక్షలు అందజేశారు. వీరికి మంత్రి కృతజ్ఞతలు తెలిపారు.










పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు రూ.10 లక్షలు

**వరద బాధితుల కోసం సీఎం రిలీఫ్ ఫండ్ కు కోటి రూపాయల విరాళాన్ని మెప్మా(పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ) అందించింది. మంత్రి నారాయణ సమక్షంలో సీఎం చంద్రబాబు కు చెక్కును మెప్మా డైరెక్టర్ తేజ్ భరత్, ఇతర అధికారులు ఇచ్చారు. మెప్మా తరఫున ఎండీ తేజ్ భరత్ ను సీఎం అభినందించారు. వరద బాధితులకు అండగా నిలిచినందుకు హృదయపూర్వకంగా అభినందిస్తున్నట్టు సీఎం లేఖ పంపారు.**



జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ | మంగళవారం 10, సెప్టెంబర్ 2024



## ‘కన్నప్ప’ నుంచి అక్షయ్ కుమార్ ప్రీ లుక్ పోస్టర్

బాలీవుడ్ స్టార్ హీరో అక్షయ్ కుమార్ పుట్టిన రోజు (సెప్టెంబర్ 9) సందర్భంగా కన్నప్ప టీం స్పెషల్‌గా సర్ ప్రైజ్ చేసింది. విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్‌గా రాబోతోన్న కన్నప్ప చిత్రంలో అక్షయ్ కుమార్ శివుడి పాత్రలో కనిపించనున్న సంగతి తెలిసిందే.అక్షయ్ కుమార్ పుట్టినరోజును పురస్కరించుకుని.. అక్షయ్ కుమార్ పోషించిన శివుని పాత్రకి సంబంధించిన ప్రీ లుక్‌ను రిలీజ్ చేశారు. రుద్రాక్ష మాలతో అలంకరించబడిన చేతిని చూపించారు. ముల్లోకాలను ఏలే పరమేశ్వరుడు.. భక్తికి మాత్రం దాసుడు అంటూ శివుని తత్త్వం గురించి చెప్పే డైలాగ్ పోస్టర్ మీద పెట్టారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిన ఈ చిత్రంలో మోహన్ బాబు, ప్రభాస్, మోహన్ లాల్, శరత్ కుమార్, కాజల్ అగర్వాల్ వంటి భారీ తారాగణం ఉంది.

## పొల్లాచ్చి షెడ్యూల్ పూర్తి



విక్టరీ వెంకటేష్, బ్లాక్ బస్టర్ మెషిన్ అనిల్ రావిపూడి ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్‌పై నిర్మిస్తున్న ఈ మూవీ పొల్లాచ్చి షెడ్యూల్ పూర్తయింది. 30ం రోజుల లెన్తీ షెడ్యూల్‌లో, మేకర్స్ లీడ్ యాక్టర్స్ పై, పాటలు, యాక్షన్ పార్ట్‌తో కూడిన కీలక సన్నివేశాలను చిత్రీకరించారు. ఈ సందర్భంగా, సెట్‌లోని ఛీర్ ఫుల్ ఎట్మాస్ఫియర్ చూపించే గ్లింప్స్ ద్వారా అందరికీ వినాయక చతుర్థి శుభాకాంక్షలు తెలియజేసారు. “%ఋ ఋఎ ఒఓష్ట్రశీఓ శ్రీఋబస్త్రప్తీవతీ ఱం ఖ ఋఎ ఋర్‌వస%."" అనే చార్లీ చాప్లిన్ కోట్ సూచిస్తూ చుట్టూ చిరునవ్వులతో, నటీనటుల మధ్య ఆనందాన్ని, స్నేహాన్ని వీడియో ప్రజెంట్ చేసింది. మేకింగ్ వీడియోలో, వెంకటేష్ సంప్రదాయ దుస్తులలో కళ్లద్దాలతో కనిపిస్తుండగా, ఐశ్వర్య రాజేష్, అతని భార్య భాగ్య పాత్రలో, క్లాసిక్ చీరను ధరించింది. మీనాక్షి చౌదరి,ఎక్స్ లవ్ మీనాక్షి పాత్రలో మోడరన్ అవాతర్ లో కనిపించింది.

## ‘సారంగపాణి జాతకం’ షూటింగ్ పూర్తి

‘జెంటిల్‌మన్’, ‘సమ్మోహనం’ వంటి విజయవంతమైన సినిమాల తర్వాత మోహనకృష్ణ ఇంద్రగంటి, శివలెంక కృష్ణప్రసాద్ కలయికలో రూపొందుతున్న చిత్రం ‘సారంగపాణి జాతకం’.



ప్రియదర్శి , రూప కొడువాయూర్ జంటగా నటించారు. ఈ రోజుతో సినిమా చిత్రీకరణ పూర్తి అయ్యింది. చిత్రనిర్మాత శివలెంక కృష్ణప్రసాద్ మాట్లాడుతూ... ''ఇటీవల ప్రియదర్శి బర్త్ డే సందర్భంగా విడుదల చేసిన ఫస్ట్ లుక్, టైటిల్ పోస్టర్ కు అద్భుతమైన స్పందన లభించింది. మనిషి భవిష్యత్తు అతని చేతి రేఖల్లో ఉంటుందా? లేదా అతను చేసే చేతల్లో ఉంటుందా? అనే ప్రశ్నకు జవాబు ఇచ్చే ఓ పరిపూర్ణ హాస్యరస చిత్రం ‘సారంగపాణి జాతకం’. నేటితో చిత్రీకరణ పూర్తయింది. హైదరాబాద్, రామోజీ ఫిల్మ్ సిటీ, విశాఖ పరిసర ప్రాంతాల్లో 5 షెడ్యూల్లలో సినిమా పూర్తి చేశాం. ఈ నెల 12 నుంచి డబ్బింగ్ కార్యక్రమాలు ప్రారంభిస్తాం. నాకు ఎప్పటి నుంచో పూర్తి స్థాయి వినోదాత్మక సినిమా తీయాలని ఉండేది. మా సంస్థలో జంధ్యాల గారి డైరెక్షన్ లో ఓ సినిమా చేయాలని అనుకున్నాను. కానీ, కుదరలేదు. ఆయన మా సంస్థలో రెండు విజయవంతమైన చిత్రాలు ‘చిన్నోడు – పెద్దోడు’, ‘ఆదిత్య 369’ సినిమాలకు డైలాగ్స్ రాశారు కానీ, సినిమా చేయించుకోలేకపోయా. ఆ లోటు ఇన్నేళ్లకు భర్తీ అయ్యింది అని చెప్పారు.ఋ

## ‘మత్తువదలరా2’ కథ ఫన్, థ్రిల్ డబుల్ వుంటుంది: శ్రీ సింహ



బ్లాక్ బస్టర్ మత్తు వదలరాకు సీక్వెల్ ‘మత్తువదలరా2’ ప్రేక్షకులని అలరించడానికి సిద్ధమౌతోంది. శ్రీ సింహ కోడూరి లీడ్ రోల్ లో తన సైడ్ కిక్ గా సత్య నటిస్తున్న ఈ చిత్రానికి రితేష్ రానా దర్శకత్వం వహిస్తున్నారు. ఫరియా అబ్దుల్లా హీరోయిన్ గా నటిస్తోంది. ప్రతిష్టాత్మక బ్యానర్ మైత్రీ మూవీ మేకర్స్ సమర్పణలో క్లాప్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై చిరంజీవి (చెర్రీ), హేమలత పెదమల్లు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా టీజర్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. సెప్టెంబర్ 13న విడుదల కానుంది. ఈ నేపథ్యంలో హీరో శ్రీ సింహ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలని పంచుకున్నారు. ‘మత్తువదలరా2’ కు చాలా బాగా ప్రిపరేషన్ జరిగింది. గెటప్పు, క్యారెక్టర్స్ స్టయిలింగ్ మారింది. ‘హీ’ టీం ఏజెంట్స్ గా చూపించాం. ఫస్ట్ పార్ట్ కన్నా యాక్షన్ సీన్స్ ఎక్కువగా వుంటాయి. మత్తువదలరా హిట్ అయిన తర్వాత సీక్వెల్ చేద్దామని నాకు, చెర్రీ గారికి వుండేది. డైరెక్టర్ రితిష్ లాస్ట్ ఇయర్స్ స్క్రిప్ట్ రాయడం స్టార్ట్ చేశారు. ఫస్ట్ పార్ట్ లో వున్న క్యారెక్టర్స్ ట్రావెల్ అవుతాయి. డెలివరీ బాయ్స్ నుంచి ఏజెంట్స్ ఎలా అయ్యారనే లింక్ చూపిస్తాం. సినిమా హిట్ అయ్యిందని పార్ట్ 2 తీస్తే ఖచ్చితంగా ఒత్తిడి వుంటుంది. కానీ డైరెక్టర్ రితిష్ కి ఈ కథ ఫస్ట్ పార్ట్ కి మ్యాచ్ అయ్యేలా ఆర్గానిక్ గా వచ్చింది. అందుకే నేచురల్‌గా అంతా సెట్ అయ్యింది. ఈ క్రెడిట్ అంతా డైరెక్టర్ దే. ప్రభాస్ ట్రైలర్ చాలా ఎంజాయ్ చేశారు. టీజర్ ట్రైలర్ సాంగ్ చూసి చాలా ఎక్సయిట్ అయ్యారు. ఆయనకు జెన్యూన్ గా నచ్చితేనే అంత టైం స్పెండ్ చేస్తారు. ఫస్ట్ పార్ట్ లో ఎంతవరకూ వున్నాయో అంత వరకు లేటెస్ట్ ట్రెండ్ ప్రకారం వుంటాయి. సోషల్ మీడియాతో పరిచయం లేని ఆడియన్స్ కూడా ఎంజాయ్ చేసే కథ, క్యారెక్టర్స్ వుంటాయి. ఫన్, థ్రిల్ డబుల్ వుంటుంది.

## ‘నాన్న సూపర్ హీరో’ ఫస్ట్ లుక్

నవ దళపతి సుధీర్ బాబు ఎమోషనల్ రోలర్‌కోస్టర్ రైడ్ ‘మా నాన్న సూపర్‌హీరో’తో అలరించడానికి సిద్ధమౌతున్నారు. లూజర్ సిరీస్ ఫేమ్ అభిలాష్ రెడ్డి కంకర దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని వి సెల్యులాయిడ్స్ బ్యానర్‌పై, కామ్ ఎంటర్‌టైన్‌మెంట్‌తో కలిసి సునీల్ బలుసు నిర్మిస్తున్నారు. ఈ చిత్రం దసరాకి ప్రేక్షకుల ముందుకు రానుంది. సినిమా ఫస్ట్‌లుక్ పోస్టర్‌ని విడుదల చేసి ప్రమోషన్స్‌ను ప్రారంభించారు.మెస్మరైజింగ్ ఫస్ట్–లుక్ పోస్టర్‌లో సుధీర్ బాబు మధ్యతరగతి కుర్రాడి అవతార్‌లో స్కూటర్‌ను నడుపుతూ, స్కూల్ పిల్లలను పలకరిస్తూ కనిపించడం డిలైట్ ఫుల్ గా వుంది. తన చిరునవ్వు పోస్టర్‌కి పర్ఫెక్ట్ టచ్ యాడ్ చేసింది.ఈ సినిమా టీజర్‌ను సెప్టెంబర్ 12న విడుదల చేయనున్నట్లు మేకర్స్ అనౌన్స్ చేశారు. ‘మా నాన్న సూపర్‌హీరో’ మూవీ ప్రేమ, అనుబంధంకు నిజమైన అర్థాన్ని తెలుసుకుంటూ సోల్ ని కదిలించే జర్నీని ప్రారంభించిన ఫాదర్ అండ్ సన్ డ్రామా. ధీర్ బాబు సరసన ఆర్ణ హీరోయిన్ గా నటిస్తున్న ఈ మూవీలో సాయి చంద్, సాయాజీ షిండే, రాజు సుందరం, శశాంక్, ఆమని, అన్నీ కీలక పాత్రలు పోషిస్తున్నారు.



## “క” మలయాళం రైట్స్ సొంతం చేసుకున్న దుల్కర్



యంగ్ టాలెంటెడ్ హీరో కిరణ్ అబ్బవరం నటిస్తున్న భారీ పీరియాడిక్ థ్రిల్లర్ “క” సినిమా అనౌన్స్ మెంట్ నుంచే ప్రేక్షకులతో పాటు ఇండస్ట్రీలో పాజిటివ్ బజ్ ఏర్పడింది. ఈ సినిమా నుంచి రిలీజ్ చేసిన ఫస్ట్ లుక్, టీజర్ తో పాటు వరల్డ్ ఆఫ్ వాసుదేవ్ సాంగ్ కు హ్యూజ్ రెస్పాన్స్ వచ్చింది. “క” సినిమా గురించి వస్తున్న పాజిటివ్ టాక్ ఇతర చిత్ర పరిశ్రమల దృష్టినీ ఆకర్షిస్తోంది. తాజాగా “క” సినిమా సినిమా మలయాళ థియేట్రికల్ రైట్స్ ను స్టార్ హీరో దుల్కర్ సల్మాన్ ప్రొడక్షన్ కంపెనీ వేఫరర్ ఫిలింస్ సొంతం చేసుకుంది. మలయాళంలో “క” సినిమాను వరల్డ్ వైడ్ గా ఈ సంస్థ థియేట్రికల్ రిలీజ్ చేయనుంది. “క” సినిమా ఫస్ట్ లుక్, టీజర్ చూసిన దుల్కర్ సల్మాన్ ఇంప్రెస్ అయి మలయాళ వెర్షన్ తమ వేఫరర్ ఫిలింస్ సంస్థలో విడుదల చేసేందుకు ముందుకొచ్చారు. స్ట్రాంగ్ కంటెంట్ తో “క” సినిమా ఈ క్రేజ్ ను క్రియేట్ చేస్తోంది. ఇప్పటికే ఈ సినిమా తెలుగు రైట్స్ ను నిర్మాత వంశీ నందిపాటి తీసుకున్నారు. ఇదే క్రమంలో త్వరలోనే తమిళ, కన్నడతో పాటు ఇతర భాషల బిజినెస్ క్లోజ్ కానుంది.

## ‘కాంత’- షూటింగ్ ప్రారంభం

రానా దగ్గుబాటి స్పిరిట్ మీడియా, దుల్కర్ సల్మాన్ వేఫేరర్ ఫిల్మ్స్ కొలాబరేషన్లో మోస్ట్ ఎవైటెడ్ మల్టీ లింగ్వల్ ప్రాజెక్ట్




“కాంత” హైదరాబాద్‌లోని రామా నాయుడు స్టూడియోస్‌లో పూజా కార్యక్రమాలతో గ్రాండ్ గా ప్రారంభమైంది. విక్టరీ వెంకటేష్ ముహూర్తపు సన్నివేశానికి క్లాప్ ఇచ్చారు. ఈ కొలాబరేషన్ గ్రేట్ సినిమాటిక్ ఎక్స్ పీరిరియన్స్ ని అందించదానికి రెండు క్రియేటివ్ పవర్‌హౌస్‌లను ఒకచోట చేర్చింది. సెల్వమణి సెల్వరాజ్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో దుల్కర్ సల్మాన్ కు జోడిగా భాగ్యశ్రీ నటిస్తున్నారు. సముద్రఖని కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ సినిమా చిత్రీకరణ కూడా ప్రారంభమౌతోంది. 1950 మద్రాస్ బ్యాక్ డ్రాప్ లో హ్యూమన్ రిలేషన్స్, సోషల్ ఛైంజెస్ ని ఎక్స్ ఫ్లోర్ చేసే గ్రేట్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ గా ఈ సినిమా వుండబోతోంది. రానా దగ్గుబాటి మాట్లాడుతూ..కాంత కోసం వేఫేరర్ ఫిల్మ్స్‌తో భాగస్వామ్యం కావడం ఈ ప్రాజెక్ట్‌కి కొత్త డైమెన్షన్ ని యాడ్ చేసింది. క్యాలిటీ సినిమా పట్ల మా విజన్ ఒకేలా వుంటుంది. సురేశ్ ప్రొడక్షన్స్ 60వ యానివర్సరీని పురస్కరించుకుని, స్పిరిట్ మీడియాతో కొత్త శకానికి నాంది పలికేందుకు పర్ఫెక్ట్ మూవీ ‘కాంత” అన్నారు.

Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 10, సెప్టెంబర్ 2024

